ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

4-2-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 3 పేజీలు: 10+4 వెల: 6.50

మన నేవిగేషన్ ఉపగ్రహం ఎన్ విఎస్-2 క్షేమం 5

టాలీవుడ్ నిర్మాత కెపి చౌదరి గోవాలో ఆత్మహత్య 6

## 27న ఎమ్మెల్సీ సీట్లకు పోలింగ్

### వచ్చే 3న ఓట్ల లెక్కింపు

### నోటిఫికేషన్ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 3:** హైదరాబాద్: రాష్ట్రంలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు కేంద్ర ఎన్నికల కమిషన్ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. వెంటనే నామినేషన్ల స్వీకరణ కూడా ప్రారంభమైంది. ఈ నెల 10 వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామపత్రాలను దాఖలు చేయవచ్చు. 11న నామినేష్ల పరిశీలన, 13న సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహారణకు గడువు ఉన్నది. ఆ తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను ప్రకటిస్తారు. 27న పోలింగ్ జరుగుతుంది. వచ్చేనెల 3న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఇప్పటికే ఆయా నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీల స్థానాలు ఖాళీ అవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎన్నికల అధికారులుగా నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి వ్యవహరిస్తారు. ఖమ్మం, వరంగల్, నల్లగొండ ఉపాధ్యాయ

>>2



వసంత పంచమి సందర్భంగా సోమవారం మహాకుంభ్‌కు పోటెత్తిన భక్తులు

## 'మహాకుంభ్'కు భక్తుల వరద

### వారిపై పూలజల్లు కురిపించిన హెలికాప్టర్లు

### భారీగా వసంతపంచమి రద్దీ

**మహాకుంభ్‌నగర్, (యూపి), ఫిబ్రవరి 3:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మికమేళా మహాకుంభమేళాలో వసంతపంచమి సందర్భంగా సోమవారం అమృత స్నానాలకు భక్తులు

>>2

# కూతపెట్టని రైలు!



### కాజీపేటలో రైల్వే ఉత్పత్తి యూనిట్ ఏర్పాటు

### 1326 కి.మీ కవచ్ ప్రాజెక్టు, నమో భారత్, వందే భారత్ రైళ్లు

### మొత్తం బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి

### ఎపి కంటె తెలంగాణకు తక్కువ కేటాయింపులు

### రాష్ట్రానికి రూ.5,337 కోట్లు, ఎపికి రూ. 9,417 కోట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి3:** కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపుల్లో తెలంగాణకు మొండి చెయ్యి చూపగా, రైల్వే బడ్జెట్‌లో మాత్రం కొంత ఊరట లభించింది. మొత్తంగా ఏపీ కంటే తెలంగాణ తక్కువగా కేటాయింపులు జరిగాయి. రైల్వే బడ్జెట్‌లో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు భారీగా కేటాయింపులు జరిపినట్లు మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో రైల్వే బడ్జెట్ కేటాయింపులపై ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ కు రూ.9,417 కోట్ల విలువైన ప్రాజెక్టులను కేటాయించినట్లు అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. అలాగే తెలంగాణకు 5,337 కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించామని చెప్పారు. తెలంగాణలోని కాజీపేటలో రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఏర్పాటు చేస్తామన్న ఆయన.. ఇప్పటి వరకు తెలంగాణకు రూ.41,677 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కాజీపేట ప్రొడక్షన్ యూనిట్‌తో పాటు.. కొత్తరైల్వే ప్రాజెక్టులు ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో 1,326 కిలోమీటర్ల మేర కవచ్ ప్రాజెక్ట్ రానుందని.. ఇది 6 నుంచి7 నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే నమో భారత్ రైళ్లు (సమీప నగరాల మధ్య), అమృత్ భారత్ రైళ్లు (తక్కువ ఖర్చుతో మెరుగైన సౌకర్యాలతో కూడిన రైళ్లు) అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రూ.84,559 కోట్ల విలువైన పనులు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. 74 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేశమని.. 1560 కిలోమీటర్ల మేర కొత్త రైలు మార్గాన్ని ఏర్పాటు చేశామన్నారు. 16 జిల్లాలను కలుపుతూ 8 వందేభారత్ రైళ్లు ఏపీకి సేవలు అందిస్తున్నాయన్నారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని వందేభారత్ రైళ్లు వస్తాయని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ పనులన్నీ పూర్తయితే ప్రయాణికులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

ఇదిలా ఉండగా, కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రైల్వేకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోకాపేట కోచ్ ఫ్యాక్టరీపై ఎలాంటి స్పందన లేకపోవడాన్ని రాష్ట్ర నాయకత్వం విమర్శిస్తోంది. రైల్వేస్టేషన్ ఆధునీకరణ, డబ్లింగ్ పనులకు కూడా బడ్జెట్లో పెద్దగా కేటాయింపులు జరపలేదని అంటున్నారు. బడ్జెట్లో రైల్వేలకు భారీ నిధుల ప్రకటన ఉంటుందని మొదటి నుంచి

>>2

### నేడు తెలంగాణ అసెంబ్లీ

## ప్రత్యేక సమావేశం



### ఉదయం 10 గంటలకు కేబినెట్ భేటీ

### కులగణన నివేదిక, ఎస్సీ వర్గీకరణ అమలుపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి3:** తెలంగాణ రాష్ట్ర కేబినెట్ నేడు ఉదయం 10 గంటలకు సమావేశం కానుంది. కులగణన సర్వే నివేదిక, ఎస్సీ వర్గీకరణ అమలు అంశాలపై కేబినెట్ చర్చించి నిర్ణయం తీసుకోనుంది. కేబినెట్ భేటీ తర్వాత 11 గంటలకు అసెంబ్లీలో వాటిపై చర్చించి ఆమోదించనున్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం పంపించనుంది. శాసనమండలి, శాసనసభలో ఈ రెండు నివేదికలను ప్రవేశపెట్టి చర్చించనున్నారు. కేంద్ర ప్రభుత్వానికి బిఆర్ఎస్ ప్రభుత్వం 2018లో పంచాయతీరాజ్ చట్టంలో పలు సవరణలు చేసింది. అందులో బిసి రిజర్వేషన్లను 34 శాతం నుంచి 23 శాతానికి తగ్గించింది. ఆ విధానంలోనే 2019లో స్థానిక ఎన్నికలను నిర్వహించింది. అయితే బిసిలకు రిజర్వేషన్లను తగ్గించడంపై రాష్ట్ర హైకోర్టులో పిటీషన్లు దాఖలయ్యాయి. వాటిని విచారించిన హైకోర్టు రిజర్వేషన్‌లను తగ్గించి ఎన్నికలు జరపాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇది గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను పూర్తిగా ఉల్లంఘించడమేనని అభిప్రాయపడింది. అంతేకాకుండా రిజర్వేషన్లను పాటించని ఎన్నికలను ఎందుకు రద్దు చేయకూడదని ప్రశ్నించింది. అయితే సుప్రీం మార్గదర్శకాల ప్రకారం చేయాలంటే అందుకు రాష్ట్రంలోని బిసిల జనాభాను తేల్చాలి. బిసి గణన జరిపి జనాభాలో వారి శాతాన్ని ఖరారు చేయాలి. ఈ నేపథ్యంలోనే డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా బిసిల రిజర్వేషన్‌లను ప్రభుత్వం ఖరారు చేయనుంది. కులగణన నివేదికపై చర్చ అనంతరం సభ ఆమోదం తెలపనుంది. మార్చి 5 నుంచి ఇంటర్, మార్చి 17 నుంచి పదోపరీక్షల షెడ్యూల్ ఉంది. పంచాయతీ ఎన్నికలు ఫిబ్రవరిలో నిర్వహిస్తే పరీక్షల నిర్వహణకు ఏమైనా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందా? అనే కోణంలో ప్రభుత్వం అంచనా వేస్తోంది. అయితే స్థానిక ఎన్నికలతో ఇంటర్ పరీక్షలకు పెద్దగా ఇబ్బంది ఉండదని,

>>2

ఎస్సీ వర్గీకరణ నివేదిక సమర్పించిన కమిషన్ 2



### తెలంగాణ మోడల్

## కులగణన జరగాలి

### 90శాతం జనాభా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలే..

### దేశవ్యాప్తంగా సర్వే జరిగితేనే వాస్తవాలు వెల్లడి

### 50 శాతం ఉన్న ఒబిసిలకు చట్టసభల్లో ఏదీ చోటు?

### లోక్‌సభలో ఘాటుగా విమర్శించిన రాహుల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** దేశంలోని మొత్తం సంపద అంతా కొన్ని సామాజిక వర్గాల్లోనే ఇమిడి ఉందని, తెలంగాణలో ఇటీవల తాము నిర్వహించిన కుల సర్వేలో సంచలన విషయాలు తేలాయన్నారు. తెలంగాణసర్వేలో 90శాతం కులాలు అన్నీ వెనుకబడిన కులాలు దళితవర్గాలు, ఎస్టీలే ఉన్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా ఈతరహా సర్వే జరగాల్సిన అవసరాన్ని తెలంగాణ కులగణనస్పష్టం చేసిందన్నారు. తెలంగాణలో 90శాతం కులాలు దళిత, ఆదివాసీ, వెనుకబడిన కులాలే ఉన్నాయని, ఇదే సర్వే ఇపుడు దేశవ్యాప్తంగా నిర్వహించాల్సిన అవసరం ఎంతో ఉందని, అలాగే దేశంలోని ఒబిసి కులాలు 50శాతానికి తగ్గకుండా ఉన్నాయని బహు 16 దళితులు, 9శాతంఆదివాసిలు, 15శాతం మైనార్టీలు ఉన్నారన్నారు. ఇపుడు ఈ సభలో కూడా బిజెపి దళిత ఎంపిలున్నారని, ఒబిసి ఎంపిలున్నారని అయితే వారు నోరు విప్పి మాట్లాడలేని దయనీయ స్థితిలోఉన్నారన్నారు. దేశంలోని పెద్ద సంస్థలన్నింటిలోనూ ఈ కులాలు స్థాపించినవి లేవని, అలాగే మీడియాను పరిగణనలోనికి తీసుకున్నా ఒబిసిలు కానీ, దళితులుకానీ, మైనార్టీలుకానీ స్థాపించిన సంస్థలు లేవని కేవలం సంపన్నకులాలకు చెందిన మీడియా సంస్థలే ప్రధానిమోడీ చిరునవ్వుముఖంతో రోజు ప్రచురించేసంస్థలు న్నాయన్నారు. ఈదేశంలో 90శాతం సంస్థలు ఏ వర్గాలుచేతిలో ఉన్నాయో అందరికీ తెలుసునన్నారు. చట్టసభలో ఒబిసి, దళిత, ఆదివాసీ, మైనార్టీ ఎంపిలున్నప్పటికీ వారివాణి వినిపించదని, దేశంలో 50శాతం జనాభా ఉన్న ఒబిసిలకు చట్టసభల్లో వాణి వినిపించే స్వేచ్ఛలేదన్నారు. తన ప్రసంగంలో రాహుల్ తెలంగాణలో విడుదలచేసిన కులగణన సర్వే నివేదికను కూడా ప్రస్తావించారు. తెలంగాణ జనాభాలో 56.33 శాతం బిసి జనాభాయే ఉందని, ఎస్సీలు 17.43 వాతం, ఎస్టీలు 10.45శాతం, 15.79శాతం ఇతర కులాలు అంటే ఓసీ కులాలు ఉన్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ సర్వేను ప్రాతిపదికగాచూస్తే దేశవ్యాప్తంగా ఇదేపరిస్థితి ఉన్నట్లు అవగతం అవుతుందని, అందువల్ల దేశవ్యాప్తంగా కులగణన సర్వేజరగాలన్నదే తమ డిమాండ్ అని అన్నారు. గత ఏడాది బడ్జెట్ రూపకల్పన సందర్భంగా జరిగిన హల్వా మీట్‌లో నిర్మలా సీతారామన్‌తోపాటు ఉన్న ఫోటోలో ఒక్క దళిత, ఒబిసి అధికారి కూడా లేరని ఆయన అన్నారు. ఈసారి ఆఫోటో పూర్తిగా తొలగించారని అన్నారు. దీన్నిబట్టిచూస్తే దేశంలో 50శాతంగా ఉన్న ఒబిసిజనాభాకు నిజమైన అధికారాలు లేవన్నారు. కార్పొరేట్లలోచూసినా ఒబిసిలు లేరని, దళితులు, గిరిజనులు కనిపించరన్నారు. దీన్నిబట్టిచూస్తే కేవలం కులసర్వేద్వారానే దేశంలో 90శాతం ఉన్న ఈజనాభాకెంత ఎంత సంపద ఉన్నదీ తెలుస్తుందన్నారు. అంతేకాకుండా

>>2



### పనామా కాలువను

## స్వాధీనం చేసుకుంటాం

### హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

### బెదరింపులకు భయపడబోమన్న పనామా అధ్యక్షుడు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 3:** అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టకముందే పొరుగుదేశాలపై హెచ్చరికలతో కయ్యానికి కాలు దువ్విన అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇప్పుడు అన్నంత పనీ చేసేలాగే కన్పిస్తున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనాలపై సుంకాలతో విరుచుకుపడిన ఆయన.. తాజాగా 'పనామా కాలువ'పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కాలువను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఎప్పటి నుంచో హెచ్చరిస్తున్న ట్రంప్.. త్వరలోనే ఇందుకు సంబంధించి కీలక పరిణాలు ఉంటాయన్నారు. బలవంతపు చర్యలు ఉండొచ్చనే సంకేతాలివ్వడం గమనార్హం. 'పనామా కాలువను చైనా పరోక్షంగా నిర్వహిస్తోంది. మేం దాన్ని చైనాకు ఇవ్వలేదు. కానీ, ఒప్పందాన్ని పనామా ఉల్లంఘిస్తోంది. అందుకే కాలువను తిరిగి తీసుకోవాలనుకుంటున్నాం. లేదా త్వరలోనే దీనిని సంబంధించి శక్తిమంతమైన

>>2

### ఉప ఎన్నికలకు

## సిద్ధం కండి

### -మాజీ మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి3:** తెలంగాణలో మరికొన్ని రోజుల్లో ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉందని బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఉపఎన్నికల కోసం బీఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఎక్స్ (ట్విట్టర్)లో కెటిఆర్ ఒక కీలక ట్వీట్ చేశారు. సుప్రీంకోర్టు గత తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపైన వేటు పడుతుందని, ఫిరాయింపుదారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం అసాధ్యమని కెటిఆర్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. కాగా తెలంగాణ ఫిరాయింపుల ఎమ్మెల్యే వ్యవహారంలో సుప్రీంకోర్టులో కెటిఆర్ పిటీషన్ విచారణ ఫిబ్రవరి 10కు వాయిదా పడింది. గతంలో ఇదే వ్యవహారంపై దాఖలైన పిటీషన్‌తో కలిపి విచారణ జరుపుతామని జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ వినోద్‌చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఈ సందర్భంగా కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఈ క్రమంలో రాజ్యాంగం నిర్దేశించిన చట్టం ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపుదారులను రక్షించడం అసాధ్యమని కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. దీంతో తెలంగాణలో ప్రస్తుతం ఎమ్మెల్యేల ఫిరాయింపుల అంశం పెద్ద చర్చకు దారితీస్తుంది. రాజ్యాంగం ప్రకారం, ఫిరాయింపు ఎమ్మెల్యేలు పార్టీ మారడం లేదా శాసనసభ నుంచి అనర్హత పొందడం అనేది కీలక



>>2



మస్తాన్ సాయిని తరలిస్తున్న పోలీసులు

### నగ్న వీడియోల కేసు:

## మస్తాన్ సాయి అరెస్టు

### 300 వీడియోల హార్డ్‌డిస్క్‌ను పోలీసులకిచ్చిన లావణ్య

### మస్తాన్ వల్లే హీరో రాజ్ తరుణ్ తన నుంచి విడిపోయాడని ఆరోపణ

6



### గ్రూప్-1 ఫలితాల వెల్లడికి

## 'సుప్రీం' గ్రీన్‌సిగ్నల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి3:** గ్రూప్-1 అభ్యర్థులకు గుడ్ న్యూస్. గ్రూప్-1 ఫలితాల విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్-1పై దాఖలైన రెండు పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. వివిధ రకాల అభ్యంతరాలతో అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సోమవారం) విచారణ చేపట్టిన ధర్మాసనం వాటిని కొట్టివేసింది. దీంతో ఫలితాల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు అయ్యింది. గతంలో గ్రూప్-1 నియామకాలకు సంబంధించి పలువురు అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే వారి పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ అభ్యర్థులు దేశఅత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కాగా, తెలంగాణ ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన సుప్రీంకోర్టు.. పిటిషన్లను కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది. కేసుల అడ్డంకులు తొలగిపోవడంతో టీజీపీఎస్సీ త్వరలో గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయనుంది. కాగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 11 సంవత్సరాల తర్వాత మొట్టమొదటి గ్రూప్1 నియామకాలు ఇవే కావడం విశేషం. కాగా, తెలంగాణలో గ్రూపు-1 మెయిన్ పరీక్షలు అక్టోబర్ 21 నుంచి 27 వరకూ జరిగిన సంగతి

>>2

## సమన్వయంతో పరిష్కరించుకోండి

### మొండిపట్టుపడితే ఉభయులకూ నష్టమే

### ఎపి, తెలంగాణకు సూచించిన కేంద్ర హోంశాఖ

### రెండు తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, ఉన్నతాధికారులు హాజరు




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి3:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అంశాలపై కేంద్ర హోంశాఖ కీలక సమావేశం జరిగింది. హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీలో జరిగిన ఈ భేటీకి రెండు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, ఇతర అధికారులు హాజరయ్యారు. ఏపీ విభజన చట్టంపై కేంద్ర హోంశాఖ కార్యదర్శి సమీక్షించారు. 2014లో రాష్ట్ర విభజన జరిగినా కొన్ని ముఖ్యమైన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. విభజన చట్టంలోని 9, 10 షెడ్యూల్‌లోని సంస్థల ఆస్తులు, అప్పుల పంపకాలపై ప్రధానంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. దాదాపు రెండు సంవత్సరాల తర్వాత విభజన చట్టం అమలుపై లోతుగా హోంశాఖ సమీక్షించింది. సమన్వయంతో రెండు రాష్ట్రాలు సమస్యలు పరిష్కరించుకోవాలని కేంద్ర హోంశాఖ సూచించింది. ఇరు రాష్ట్రాల్లో మౌలిక వసతుల ప్రాజెక్టులకు మద్దతు ఉంటుందని తెలిపింది.

>>2

### మరో ఏడుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలకు

## సుప్రీంకోర్టు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి3:** తెలంగాణ రాష్ట్రంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసు ఇచ్చింది. ఏడుగురు ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్ ద్విసభ్య ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. ఎమ్మెల్యేల దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్ల వెంకట్రావు అనర్హత పిటిషన్లతో పాటు కలిపి విచారిస్తామని కోర్టు వెల్లడించింది. ఏడుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్లను ప్రతివాదులైన తెలంగాణ స్పీకర్ తరపు న్యాయవాది ముకుల్ రోహిత్గికి అందజేయాలని ధర్మాసనం ఆదేశించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు కూడా

>>2



సోమవారం ప్రయాగ్‌రాజ్‌లో వసంతపంచమి సందర్భంగా భక్తులపై పూల వర్షం కురిపిస్తున్న హెలికాప్టర్లు

# 'మహాకుంభ్'కు భక్తుల వరద

>> పోటెత్తారు. సోమవారం తెల్లవారుఝామునే త్రివేణి సంగమంలో పెద్దఎత్తున భక్తులు పుణ్యస్నానాలుచేస్తున్నారు. వసంతపంచమిని పురస్కరించుకుని సోమవారం ఆరుకోట్లమందికిపైగా పవిత్రస్నానాలు ఆచరించినట్లు అధికారులు అంచనావేసారు. మౌని అమావాస్యరోజున చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన నేపథ్యంలోకుంభమేళా ప్రాంతంలో భద్రతను మరింత పటిష్టంచేసారు. మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటుచేసారు. అటుయూపి సీఎం యోగి ఆదిత్యనాథ్ తెల్లవారుజామున 3.30 గంటలనుంచేపరిస్థితిని ఎప్పటికప్పుడుసమీక్షిస్తున్నారు. ఉదయం ఆరుగంటల్లోపే కొంతమంది అఖాడాలు అమృతస్నానం చేసారు. నాగసాధువులుకూడా మరింతగా వచ్చారు. త్రివేణి సంగమం వద్దభక్తులపై హెలికాప్టర్లతో పూలవర్షం కురిపించారు. తెల్లవారుఝామున నాలుగు గంటలవరకూ 16.58 లక్షలమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా ఇప్పటివరకూ 34.97 కోట్లమంది పుణ్యస్నానాలుచేసినట్లు అధికారులు తెలిపారు. 144 ఏళ్లకోసారివచ్చే ఈ మహాకుంభ్‌మేళా ఫిబ్రవరి 26వరకూ కొనసాగుతుంది. ఇతర రాష్ట్రాలనుంచి వచ్చే భక్తులకోసం 84 పార్కింగ్‌కేంద్రాలను ఏర్పాటుచేసారు. 54 అతిజనసాంద్రత నియంత్రణ కేంద్రాలు కూడా ప్రారంభించారు.

# కూతపెట్టని రైలు!

>> ఆశ పెట్టుకున్నారు. కానీ అనుకున్న అంచనాలకు దరిదాపుల్లోనూ కేటాయింపులు రాలేదు. రైల్వే శాఖకు మొత్తంగా రూ.2,65,200 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టగా.. అందులో అత్యధికంగా భద్రత,ఎలక్ట్రిఫికేషన్‌కి కేటాయించారు. రైల్వే బడ్జెట్‌లో పెన్షన్ ఫండ్ కింద రూ.66వేల కోట్లు కేటాయించినట్లు తెలిపిన కేంద్రం.. కొత్త లైన్లు వేయటానికి రూ.3,235 కోట్లు వెచ్చించనుంది. రైల్వే సేఫ్టీ ఫండ్ కు రూ.45,000 కోట్లు కేటాయిస్తూ నిర్మలా సీతారామన్ ప్రతిపాదనలు చేశారు. కాగా.. ఈ మొత్తం బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపించారంటూ తెలంగాణ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మిగతా బడ్జెట్ తో పాటు రైల్వే బడ్జెట్‌లోను రాష్ట్రానికి నిరాశ మిగిల్చారని అంటున్నారు. రాష్ట్రంలో విపక్ష పార్టీ అధికారంలో ఉండటంతోనే ఈ వివక్ష చూపించారని రాష్ట్ర నాయకులు అంటున్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సంబంధించిన రైల్వే ప్రాజెక్టులకు భారీగా కేటాయింపులు చేస్తారని తెలంగాణ ప్రభుత్వం ఆశించింది. ఇందుకోసం ఇప్పటికే ప్రతిపాదనలో ఉన్న కొత్త రైల్వే మార్గాలు, రైళ్లు,అదనపు లైను నిర్మాణానికి ఏకంగా రూ.83 వేల కోట్ల అవసరమవుతాయని రాష్ట్ర అధికారులు అంచనాలు వేశారు.

ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి అనేకమార్లు విన్నపాలు పంపించారు. తెలంగాణలోని ఇంకా తొమ్మిది జిల్లాలకు అసలు రైలు మార్గమే లేకపోవడంతో ఆయా జిల్లాలకు రైల్వే సౌకర్యం కల్పించాలని తెలంగాణ వాసులు ఎప్పటినుంచో కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైల్వే ప్రాజెక్టులో నిధులు దక్కుతాయని ఆశించిన వాటిలో వేటికీ నిధులు దక్కలేదు. హైదరాబాద్ నగరంలో మెట్రో రైల్ రెండో దశ విస్తరణను పెద్ద స్థాయిలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయం ఆశించగా నిరాశే ఎదురైంది. కొత్తగా నిర్మిస్తున్న రీజనల్ రింగ్ రోడ్డుకు అనుబంధంగా రీజనల్ రింగ్ రైల్వే లైన్ నిర్మిస్తామని కేంద్రంలో గతంలో తెలపగా.. దానికి రూ.12,500 కోట్లు కావాలని ప్రాథమిక అంచనా వేశారు.

ఈ విషయమై కేంద్రం నోరు మెదపలేదు.శంషాబాద్ విమానాశ్రయం నుంచి విజయవాడకు 220 కిలోమీటర్ల వేగంతో వెళ్లే సెమీ హై స్పీడ్ రైల్వే ప్రాజెక్టుకు గతేడాది రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. దీని సర్వే ఏడాదిగా జరుగుతుండగా.. ఈ ప్రాజెక్టుకు ఎటువంటి నిధులు కేటాయింపులు చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. వీటితో పాటే కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ కానీ, రాష్ట్రంలో మూడు రైల్వే లైన్ నిర్మాణం గురించి కానీ కేంద్రం పట్టించుకోలేదు.

# కెసిఆర్‌కు లీగల్ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 3:** బీఆర్ఎస్ బాస్, మాజీ సీఎం కేసీఆర్‌కు లీగల్ నోటీసులు అందాయి. ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్.. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడంపై ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ లీగల్ నోటీసులు పంపింది.

శాసనసభలో అపోజిషన్ లీడర్‌గా తన కర్తవ్యాన్ని నిర్వర్తించని కేసీఆర్‌కు సభ్యునిగా కొనసాగే అర్హత లేదని నోటీసులో పేర్కొంది. ఈ మేరకు ఫెడరేషన్ ఆఫ్ ఫార్మ ర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ తరపు న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా నోటీసులు పంపించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కేసీఆర్ పోరాటం చేయాలని లేదంటే అపోజిషన్ లీడర్‌గా తొలగించాలని డిమాండ్ చేశారు.

# సీట్లకు పోలింగ్

>> స్థానానికి సంబంధించిన నామినేషన్లను నల్లగొండ కలెక్టరేట్‌లో స్వీకరి స్తున్నారు. మూడు ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 12 కొత్త జిల్లాలున్నాయి. 24,905 మంది ఓటర్లుండగా.. 191 మండలాల్లో 200 పోలింగ్‌స్టేషనను ఏర్పాటు చేశారు. ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో 3,41,313 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో ముగ్గురు థర్డ్ జెండర్లు కూడా ఉన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ ఓటర్లు 25,921 మంది ఉన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో పట్టభద్రుల కోసం499, ఉపాధ్యాయ ఓటర్లకు 274 చొప్పున పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.

- నామినేషన్ ప్రక్రియ: ఫిబ్రవరి 3 నుంచి 10 వరకు
- నామినేషన్ల పరిశీలన: ఫిబ్రవరి 11
- నామినేషన్ల ఉపసంహరణకు గడువు: ఫిబ్రవరి 13
- పోలింగ్: ఫిబ్రవరి 27 (ఉ.8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు)
- ఫలితాలు: మార్చి 3

# పరిష్కరించుకోండి

>> నిధుల పంపకాల్లో సమస్యలపై సానుకూల దృక్పథంతో ఉండాలని హోంశాఖ సూచించినట్లు సమాచారం. తమకే ఎక్కువ కావాలని పట్టుబడితే రెండు రాష్ట్రాలకు నష్టం వస్తుందని చెప్పినట్టు తెలుస్తోంది. ఏపీ విభజనచట్టం 9,10 షెడ్యూల్‌లోని సంస్థల ఆస్తులు,అప్పుల పంపకాలవిషయంలో న్యాయ సలహాలు తీసుకొనిముందుకెళ్లాలని అధికారులు నిర్ణయించారు.

తదుపరి భేటీలో ఒక నిర్ణ యం తీసుకుందామని హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ చెప్పినట్టు సమాచారం.

# కులగణన జరగాలి

>> కులగణనలో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)ను వినియోగించాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగిస్తే సామాజిక విప్లవం వస్తుందని దీనితో సంపద మొత్తం ఎవరి వద్దకేంద్రీకృతం అయి ఉన్నదో కూడా తెలుస్తుందని రాహుల్‌గాంధీ అన్నారు.

**మేకిన్ ఇండియా విఫలం**

దేశంలోమేకిన్ ఇండియా కార్యాచరణ విఫలం కావ డానికి ప్రధాని నరేంద్రమోడీయే ప్రధాన కారకులని, అలాగే భారత గడ్డపై చైనా దళాలు ప్రవేశించడానికి కూడా ప్రధాని పూర్తి బాధ్యులని రాహుల్‌గాంధీ ఆరోపించారు. బడ్జెట్ పార్లమెంటు సమా వేశాల్లో ఇండియా కూటమి నాయకుడుగా రాహుల్‌గాంధీ ప్రసంగిస్తూ ప్రధాని మోడీ, బిజెపిపై ధ్వజమెత్తారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్య వాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడిన రాహుల్ కాంగ్రెస్‌యుపిఎ, లేదా బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎలు రెండూ కూడా నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేకపోయాయయని 2004నుంచి కూడా ఈ సమస్య అలాగే ఉందని అన్నారు. మేకిన్ ఇండియాతో ఉపాధికల్పన పెరుగుతుందన్న మంచి ఉద్దేశ్యంతోనే ప్రారంభించారని, ఇది మంచి దేనని అయితే ఇపుడు 2014లో దేశంలో 15.3శాతంగా ఉన్న ఉత్ప త్తి వాటా ప్రస్తుతం 12.6శాతానికి పడిపోయిందని గడచిన 60 ఏళ్ల లో అత్యంత తక్కువగా ఉందని రాహుల్ గుర్తుచేసారు. తానుప్రధా నమంత్రిని విమర్శించడంలేదని అయితే ఆధిశగా ఆయన కృషిచేయాలేదని, మేకిన్ ఇండియా మంచి ఆలోచనే కానీ ప్రధానిమోడీ విఫలం అయ్యారని రాహుల్ పేర్కొన్నారు. ఇపుడు ప్రపంచాన్ని వేధిస్తున్న నిరుద్యోగిత కూడా మనం మనదేశంలో పరిష్కరించు కోలేకపోయామని అటు యుపిఎలోను, ఇటు ఎన్డీయేలో కూడా నిరుద్యోగ సమస్యకు సంపూర్ణ పరిష్కారం లభించలేదన్నారు. భారీ కంపెనీలు ఉత్పత్తిని పెంచాలనిచూసి విఫలం అయ్యాయని అందువల్లనే ఇపుడు నిరుద్యోగిత మరింతపెరిగిందన్నారు.ఇపుడు అదికాస్తా మనం ఉత్పత్తిరంగాన్ని చైనాకు అప్పగించినట్లయిందని విమర్శించారు. ఉత్పత్తిరంగాన్ని సమన్వయం చేయడంలో విఫలం అయ్యామని, మనం చైనాకు అప్పగించామని, ఈఫోన్ భారత్‌లో ఉత్పత్తిచేసింది కాదని, కేవలం భారత్‌లో అసెంబ్లింగ్‌చేసింది మాత్రమేనని అన్ని విడిభాగాలు చైనాలోనే తయారయ్యాయని అన్నారు. ప్రతిసారి కూడా మనం విదేశీ ఫోన్లు, బంగ్లాదేశీ షర్ట్‌ను వాడుతూ వారికి పన్నులు కడుతున్నామన్నారు. అలాగే భారత్‌చైనా సరిహద్దు సమస్యను ప్రస్తావిస్తూ చైనా మన దేశ సరిహద్దులోని 4వేల చదరపు కిలోమీటర్ల భూమిని ఆక్రమించిందని, ఆర్మీ ప్రభుత్వానికి తప్పుడు లెక్కలుచెపుతోందని ఆరోపించారు. ప్రధాని తిరస్కరించినా ఆర్మీ మాత్రం వివాదాస్పదంగానే అంగీకరించిందన్నారు. చైనా మన ప్రాదేశిక ప్రాంతంలో నాలుగువేల చదరపు కిలోమీటర్ల భూభాగంలోకి ప్రవేశించిందని కానీ మనం ఏమీచేయలేకపోయామని అన్నారు. మన ఆర్మీచీఫ్, చైనీయులు కూడా మన దేశంలోనే ఉన్నారని ఎందువల్లనంటే మేకిన్‌ఇండియా విఫలం కావడంవల్లనే ఎందుకంటే భారత్ ఉత్పత్తిరంగంలో విఫలం కావడంవల్లనే చైనాకు మనం మనభూభాగంతో సహా అన్నీ అప్పగిస్తున్నామని విమర్శించారు. ఎప్పుడైనా చైనాతో పోటీపడాల్సి వస్తే చైనా మోటార్లు, బ్యాటరీలు, ఆప్టికల్ కేబుళ్లు వంటి వాటితోమాత్రమేనని, చైనా మోటీర్లు, చైనా ఆప్టిక్స్, బ్యాటరీలను మనం ఇప్పటికీ కొనుగోలుచేస్తున్నామన్నారు. అదేవిధంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారంలో మన ప్రధానిని ఆహ్వానించేందుకుగాను విదేశాంగమంత్రినిపంపించామని భారత్ అలా వ్యవహరించి ఉండకూడదని అన్నారు. కేవలం అమెరికా అధ్యక్షుడి బాధ్యతస్వీకార వేడుకల్లో పాల్గొనేందుకు మమ్మల్ని ఆహ్వానించాలని కోరడం ఎంతవరకూ గౌరవప్రదమని ఆయన ప్రశ్నించారు. ప్రధానినుద్దేశించి మాట్లాడుతూ ఇప్పటికైనా నిజాలు మాట్లాడాలని ఎలాంటి విద్వేషాలు, ఉద్రిక్తతలు రాకూడదని ఇవే దేశాన్ని విచ్ఛిన్నంచేస్తున్నాయన్నారు.

# నేడు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

>> పదో తరగతి పరీక్షలు మార్చి 17 నుంచి జరగనున్నందున ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు పెడితే సమస్య లేదని అధికారులు సీఎంకు రేవంత్‌కు సూచించినట్లు సమాచారం. ఇదే సమయంలో ఎస్సీ వర్గీకరణ అమలు కూడా ప్రభుత్వం సిద్ధమైంది. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 2024 సెప్టెంబర్ 12న నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చైర్మన్‌గా.. వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నర్సింహ కో చైర్మన్‌గా, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపీ మల్లు రవిలను సభ్యులుగా క్యాబినెట్ సబ్ కమిటీ నియమించింది. సుప్రీంకోర్టు తీర్పు మేరకు వర్గీకరణ ప్రక్రియను ముందుకు తీసుకుపోవడానికి కేబినెట్ సబ్ కమిటీ సిఫారసుల మేరకు ప్రభుత్వం హైకోర్టు మాజీ న్యాయమూర్తి శమీమ్ అక్తర్‌ను ఏక సభ్య జ్యూడిషియల్ కమిషన్‌గా నియమించింది.కమిషన్ అన్ని విషయాలను కూలంకషంగా పరిశీలించి సోమవారం నివేదికను కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించింది.



న్యూఢిల్లీలో సోమవారం రష్యన్ పార్లమెంటరీ ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

# ఎస్సీ వర్గీకరణ నివేదిక సమర్పించిన కమిషన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. హైదరాబాద్‌లోని సచివాలయంలో సోమవారం చైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణ కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ వైస్ చైర్మన్ దామోదర రాజానర్సింహ, సభ్యులు పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. సుప్రీంకోర్టు తీర్పును పరిగణనలోకి తీసుకుంటూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి షమీం అక్తం ఏకసభ్య కమిటీ తన నివేదికను ఈ సందర్భంగా సబ్ కమిటీకి అందజేసింది. కాగా ఆగస్టు1, 2024న సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీంతో ఎస్సీ వర్గీకరణ అమలు అధ్యయనం కోసం తెలంగాణ సర్కార్ కేబినెట్ సబ్ కమిటీని నియమించింది. సబ్ కమిటీ సూచన మేరకు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి షమీం అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ నియామకమైంది. దీంతో జస్టిస్ షమీం అక్తర్ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ఎస్సీ వర్గీకరణపై నివేదికను సిద్ధం చేసింది. దీంతో ఫైనల్ రిపోర్టును కమిషన్ సబ్ కమిటీకి అందచేసింది. ఈ ఎస్సీ వర్గీకరణ నివేదికను ఈ నెల 4వ తేదీ నాటి కేబినెట్, అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ప్రభుత్వం ఆమోదించనుంది.

# గ్రూప్-1 ఫలితాల వెల్లడికి 'సుప్రీం' గ్రీన్‌సిగ్నల్

>> తెలిసిందే. మొత్తం 563 పోస్టులకు గానూ 31,403 (క్రీడల కోటా కలిసి) మంది అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించారు. అయితే జీవో 29ను రద్దు చేయాలని, గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలని పలువురు అభ్యర్థులు చేపట్టిన ఆందోళనలు తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీశాయి. రాజకీయ పార్టీలు సైతం వారికి మద్దతు తెలపడంతో ఆందోళనలు తీవ్రతరం అయ్యాయి. హైదరాబాద్ నగరంలో లాఠీ ఛార్జ్ సైతం జరిగింది. పెద్దఎత్తున నిరసన తెలిపిన అభ్యర్థులు ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ వారికి ఎదురుదెబ్బ తగలడంతో సుప్రీంకోర్టుకు వెళ్లారు. పరీక్షలు మొదలైన రోజే కేసు విచారణకు రావడంతో పరీక్షలు నిలిపివేసేందుకు కోర్టు అనుమతి ఇవ్వలేదు. దీంతో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. అయితే నేడు విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ధర్మాసనం అభ్యర్థుల పిటిషన్లు కొట్టివేసింది.

# సుప్రీంకోర్టు నోటీసులు

>> సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జతచేసింది. పాత పిటిషన్‌తో కలిపి కేటీఆర్ పిటిషన్‌పై విచారణ చేస్తామని చెబుతూ తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 10కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంలో విచారణ జరుగగా.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడాన్ని తప్పుపట్టింది. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో గట్టిగా ప్రశ్నించింది.

## కేజ్రీవాల్ జీ, యమునా నది
# నీళ్లు తాగి చూడండి..
## ఆసుపత్రికి వచ్చి పరామర్శిస్తా: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** అవినీతిని అంతం చేస్తానని, కొత్త రాజకీయ వ్యవస్థను ఏర్పాటు చేస్తానని రాజకీయాల్లోకి అడుగుపెట్టిన అరవింద్ కేజ్రీవాల్ చివరకు నరేంద్రమోడీకి డూప్‌లాగా మారిపోయాడని రాహుల్‌గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాహుల్‌గాంధీ ఆమ్ ఆద్మీ నేతపై మండిపడ్డారు. అయిదేళ్లలో యమునా నదిని శుద్ధి చేస్తానని కేజ్రీవాల్ హామీ ఇచ్చి పదేళ్లు గడిచాయని చెప్పారు. యమున నది శుద్ధి అయినట్లేగా అని ప్రశ్నించారు. దమ్ముంటే యమునా నది నీటిని తాగాలని కేజ్రీవాల్‌కు సవాల్ విసిరారు. ఆయన నిజంగానే తాగితే తర్వాత ఆసుపత్రికి వెళ్లి పరామర్శిస్తానని రాహుల్‌గాంధీ ఎద్దేవా చేశారు. ఆ నీరు తాగితే ఆసుపత్రిలో చేరాల్సిందేననే చెబుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఢిల్లీ మాజీ సిఎం కేజ్రీవాల్‌కు, ప్రధాని నరేంద్రమోడీకి తేడా లేదని, ఇద్దరూ ఒకటేనని రాహుల్ ఆరోపించారు. ఇటు ఆప్‌లో, అటు బిజెపిలో రెండు పార్టీలు కూడా దళితులను దూరం పెడతాయని, పార్టీ అగ్రనాయకత్వంలో ఒక్క దళితుడికీ చోటు లేదని రాహుల్ ఆరోపించారు. ఆప్‌లో కేజ్రీవాల్ సహా తొమ్మిది పేర్లు మాత్రమే వినిపిస్తాయని అందులో ఒక్కరు కూడా దళిత వర్గానికి చెందిన వారు లేరని విమర్శించారు.

మోడీకి, కేజ్రీవాల్‌కు మధ్య ఉన్న తేడా కేవలం ఒక్కటేనని, మోడీ ఓపెన్‌గా మాట్లాడతారు కేజ్రీవాల్ మౌనంగా ఉంటారు. అవసరమైన సందర్భాలలో కూడా కేజ్రీవాల్ బయకు వచ్చి మాట్లాడరని రాహుల్ మండిపడ్డారు. ఢిల్లీ ఎన్నికలు ఐకమత్యానికి, ద్వేషానికి మధ్య జరుగుతున్న పోరాటమని రాహుల్‌గాంధీ చెప్పారు. రెండు పార్టీలు రెండు సిద్ధాంతాల మధ్య జరుగుతున్న పోరాటమని వివరించారు. ఆర్ఎస్ఎస్‌భావజాలంతో ద్వేషాన్ని వెదజల్లే బిజెపికి, ఐకమత్యంతో ప్రేమను పంచే కాంగ్రెస్ పార్టీకి మధ్య పోరు అని చెప్పారు.

## కుంభమేళా తొక్కిసలాట పిటిషన్‌ను
# తిరస్కరించిన సుప్రీంకోర్టు
## అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సూచన!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** కుంభమేళా తొక్కిసలాటఘటన దురదృష్టకరమని, ఆందోళన కలిగించే విషయమని సోమవారం సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈ ఘటనకు సంబంధించి ఉత్తర ప్రదేశ్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ, దేశవ్యాప్తంగా వచ్చే భక్తుల భద్రత విషయంలో ఆదేశాలు ఇవ్వాలంటూ దాఖలైన పిల్‌ను తిరస్కరించింది. దీనిపై అలహాబాద్ హైకోర్టుకువెళ్లాలని సూచించింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. సంగం ఘాట్ వద్ద చోటుచేసుకున్న ఈ దుర్ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు.

ఇందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ విశాల్ తివారీ అనే న్యాయవాది ఇటీవల సుప్రీంలో పిల్ వేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు చోటుచేసుకోకుండా రాష్ట్రాలకు స్పష్టమైన, విధానపరమైన మార్గదర్శకాలు ఇవ్వాలని అందులో కోరారు. భక్తుల భద్రత ప్రమాదంలో పడకుండా నివారించేలా విఐపిల కదలికలను ఆపాలని పిటిషన్‌లో ప్రస్తావించారు. దీనిపై యుపి ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈ ఘటనపై జ్యుడీషియల్ దర్యాప్తు జరుగుతోందని, ఇదే తరహాలో ఓ పిల్ హైకోర్టులో దాఖలైందని సుప్రీంకు తెలియచేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న అత్యున్నత న్యాయస్థానం తాజా ఆదేశాలు ఇచ్చింది.

## మణిపుర్ హింసను సిఎం బీరన్‌సింగ్
# ప్రేరేపించారంటూ ఆరోపణలు
## ఫోరెన్సిక్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించిన సుప్రీంకోర్టు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** జాతుల మధ్య వైరంతో ఈశాన్య రాష్ట్రం మణిపుర్ రగిలిపోతోంది. హింసను ప్రేరేపించడం వెనుక ముఖ్యమంత్రి ఎన్.బీరేన్‌సింగ్ హస్తం ఉందంటూ ఆరోపణలు వచ్చాయి. ఇందుకు సంబంధించి ఆడియోలు కూడా లీక్ అయ్యాయి. ఈ ఆడియో క్లిప్‌కు సంబంధించి ప్రభుత్వ ఫోరెన్సిక్ రిపోర్ట్‌ను అందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌కు సంబంధించి కొన్ని ఆడియోలు లీక్ అయ్యాయి. దీంతో రాష్ట్రంలో హింసను ప్రేరేపించారని ఆరోపిస్తూ కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

దీనిపై న్యాయస్థానం తాజాగా విచారణ చేపట్టింది. ఆడియో క్లిప్‌లను దేశంలోని స్వతంత్ర ఫోరెన్సిక్ ల్యాబ్ అయిన ట్రూత్ ల్యాబ్స్ పరిశీలించిందని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలిపారు. అందులోని వాయిస్ సిఎం గొంతుతో 93 శాతం మ్యాచ్ అయినట్లు తేల్చిందన్నారు. వాదనలు విన్న అనంతరం ఈ ఆడియోలకు సంబంధించి ఫోరెన్సిక్ రిపోర్ట్‌ను అందించాలంటూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రభుత్వ ఫోరెన్సిక్ లాబొరేటరీ సిఎఫ్ఎస్ఎల్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణను మార్చి 24కు వాయిదా వేసింది. కాగా జాతుల మధ్య వైరంతో ఏడాదిన్నరకాలంగా మణిపుర్ అట్టుడుకుతోంది.

హింస కారణంగా ఇప్పటివరకు 250 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ హింసను నిలువరించేందుకు ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే హింసను ప్రేరేపించారంటూ సిఎం బీరేన్‌సింగ్‌పై ఆరోపణలు చేస్తోంది. ఈ క్రమంలోనే హింసను ప్రేరేపించారంటూ సిఎం బీరేన్‌సింగ్‌పై ఆరోపణలు గుప్పుమన్నాయి.

# వారం - వర్జ్యం

తేది : 04-02-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
సప్తమి రా.2.31
అశ్వని రా.9.49
వర్జ్యం : సా.6.54-8.25
దు.ము.9.04-9.50, 2) రా.10.46-11.32
శుభసమయం : ఉ.8.00-8.30,
సా.7.50-8.30
రాహుకాలం - మ.3.00-4.30

# వార్తాఫలం

**మేషం :** గృహ నిర్మాణ ఆలోచనలు నిలకడగా ఉండవు. ధనవ్యయం పెరుగుతుంది. ప్రయాణాలు.

**వృషభం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వస్తులాభం. వాహనయోగం.

**మిథునం:** ప్రయాణాలు లాభసాటిగా ఉంటాయి. శుభవార్తలు వింటారు. సోదరులను కలుస్తారు.

**కర్కాటకం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

**సింహం:** గృహనిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి. నూతన వస్తు, వస్త్రాలాభాలు పొందుతారు.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**తుల :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. దైవ దర్శనాలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**వృశ్చికం:** ఖర్చులు అధికమవుతాయి. మిత్రులను కలిసి కష్టసుఖాలు పంచుకొంటారు. ప్రయాణాలు.

**ధనుస్సు:** కుటుంబసభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకొంటారు. శుభవార్తలు అందుకొంటారు.

**మకరం:** అనారోగ్యం. ఆర్థిక ఇబ్బందులు ఎదురై చిక్కులు పెడతాయి. బంధువుల నుండి సాయం అందుతుంది.

**కుంభం:** రుణాలు చేస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. సోదరుల కలిక.

**మీనం :** మిత్రుల నుండి వత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. శ్రమ ఎక్కువ. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# స్వాధీనం చేసుకుంటాం

>> చర్య ఉండబోతోంది' అని ట్రంప్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అయితే, దీనికి బలగాల అవసరం ఉండకపోవచ్చని అన్నారు. ఇదిలా ఉండగా.. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఆదివారం పనామా అధ్యక్షుడు జోస్‌రౌల్ ములినోతో భేటీ అయిన సంగతి తెలిసిందే. 'పనామా కాలువ విషయంలో చైనా జోక్యాన్ని, నియంత్రణను అడ్డుకోవాలి. లేదంటే తగిన చర్యలు తీసుకుంటుంది' అని ములినోతో అగ్రరాజ్య విదేశాంగ మంత్రి గట్టిగా చెప్పారు. ఈ భేటీ అనంతరం పనామా అధ్యక్షుడు మాట్లాడుతూ.. 'అమెరికా దురాక్రమణకు మేం భయపడబోం' అని తెలిపారు. చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

**చైనా డీల్ నుంచి వెనక్కి..**

మరోవైపు చైనా బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్టు నుంచి తాము వెదొలుగుతున్నట్లు పనామా అధ్యక్షుడు ప్రకటించారు. ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో ములినో నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ చేరేందుకు 2017లో చైనాతో చేసుకున్న ఒప్పందాన్ని తాము పునరుద్ధరించబోమని ఆయన వెల్లడించారు.

పనామా కాలువను1914లో అమెరికా నిర్మించింది. ఆ తర్వాత ఇరుదేశాల మధ్య జరిగిన ఒప్పందం మేరకు 1999 డిసెంబరులో దీన్ని పనామాకు ఇచ్చేసింది. అయితే, అమెరికా వాణిజ్య, నావికాదళ నౌకల నుంచి పనామా దేశం భారీగా ఫీజులు వసూలు చేస్తోందని.. వీటిని తగ్గించాలని ట్రంప్ డిమాండ్ చేశారు. లేదంటే ఆ కాలువను తిరిగి వెనక్కి తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో ఇరుదేశాల మధ్య వివాదం రాజుకుంది.

# సిద్ధం కండి

>> అంశంగా మారింది. ఈనెల 10న సుప్రీం కోర్టులో కేసు విచారణ సందర్భంగా వచ్చే ఆదేశాలను బట్టి జవాబుదారీగా ఎటువంటి నిర్ణయం తీసుకోబడినా, పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, తదుపరి ప్రయత్నాల కోసం చొరవ తీసుకోవాలని కెటిఆర్ సూచించారు. ఈ విచారణలో ముఖ్యంగా పార్టీ మారిన పలువురు ఎమ్మెల్యేలు ప్రత్యర్థుల నుంచి ఎదురు దాడి ఎదుర్కొంటున్నారు. ఈ అంశం తెలంగాణలో ప్రస్తుతం రాజకీయ భవిష్యత్తుపై అనేక ప్రశ్నలను రేపుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వచ్చే పరిణామాలు, కొత్త వ్యూహాలను మరింత జాగ్రత్తగా అంచనా వేస్తుందని తెలుస్తోంది. గతంలో కూడా అనేక ఇతర రాజకీయ పార్టీల నేతలు.. ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల్లో గెల్చిన తర్వాత పలు పార్టీలకు మారిన సంఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మారిన ప్రతి సారీ కూడా ఈ పార్టీ ఫిరాయింపుల అంశం తెరపైకి వస్తుంది. ఈ క్రమంలో ఈసారి సుప్రీంకోర్టు దీనిపై ఎలాంటి తీర్పు వెలువరిస్తుందనే ఆసక్తికరంగా మారింది.

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఉపరాష్ట్రపతి జగ్‌దీప్‌ధన్‌ఖడ్ ప్రశంసలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ప్రశంసల వర్షం కురిపించారు. మైనింగ్ రంగంలో కిషన్ రెడ్డి విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని అభినందించారు. పారదర్శకతతో తన సమర్థత నిరూపించుకుంటున్నారని అన్నారు. బొగ్గు గనుల వేలంలో సింగిల్ విండో విధానం తెచ్చారని, సంస్కరణలతో విలువైన ఖనిజాలను కాపాడుతున్నారని కొనియాడారు. ఒకే వేదిక నుంచి అవసరమైన అన్ని అనుమతులను పొందేందుకు వీలు కల్పించడం, తద్వారా ఆమోద ప్రక్రియను సులభతరం చేసే సింగిల్ విండో సిస్టమ్‌ను ప్రారంభించడాన్ని ప్రశంసించారు. అంతకుముందు కిషన్ రెడ్డి మాట్లాడారు. డాక్టర్ దినేష్ శర్మ లేవనెత్తిన ప్రశ్నకు కిషన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. బొగ్గు రంగం దాని ఎండ్‌టుఎండ్ మైనింగ్ ప్రక్రియలను విస్తృతంగా డిజిటలైజేషన్ చేస్తోందని, దీని వలన పారదర్శకత, జవాబుదారీతనం గణనీయంగా పెరుగుతుందని ఆయన చెప్పారు. వ్యవస్థలోని వివిధ మాడ్యూల్స్ విజయవంతంగా ప్రారంభించబడ్డాయని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ వ్యవస్థ పర్యావరణం, అటవీ - వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ పరివేష్ 1.0 పోర్టల్‌తో విజయవంతంగా అనుసంధానించినట్లు తెలిపారు. ఇంకా, ఇది రాబోయే ఎన్విరాన్‌మెంట్ 2.0 పోర్టల్‌తో అనుసంధానించబడుతుందన్నారు. తగిన సమయంలో పూర్తిగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ వ్యవస్థను మెరుగుపరచడానికి, కేటాయింపు పొందినవారికి సజావుగా పనిచేయడానికి బలమైన మద్దతును అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన సభకు హామీ ఇచ్చారు. ప్రధాని మోడీ నాయకత్వంలో బొగ్గు రంగాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు, సంస్కరణలను అమలు చేసిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయంలో

# మళ్లీ పట్టుపడిన డ్రగ్స్

### పొట్టలో దాచిన 1.65 కిలోల కొకైన్ క్యాప్సుల్స్ పట్టివేత.. బ్రెజిల్ దేశస్తుడి అరెస్టు



ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయంలో బ్రెజిల్ దేశస్తుడి వద్ద పట్టుబడిన కొకైన్ క్యాప్సుల్స్

**హైదరాబాద్, ఫిబ్రవరి, 3, ప్రభాతవార్త:** ముంబయి లోని ఛత్రపతి శివాజి అంతర్జాతీయ విమానాశ్రయంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. పారిస్ నుంచి ము ంబాయి వచ్చిన బ్రెజిల్ దేశస్తుడు ఫెర్నాందో జెరోనిమో సాంటోస డసిల్వా అనే వ్యక్తి ఆదివారం రాత్రి విమానాశ్ర యంలో దిగగానే ప్రయాణీకులు వెళ్లే మార్గంలో కాకు ండా వేగంగా గ్రీన్ ఛానల్ మార్గం గుండా బయటకు వెళ్లేందుకు యత్నించాడు. అయితే అంతకు ముందే ఇతనిపై అనుమానం వచ్చిన ఎయిర్ ఇంటెలిజెన్స్ విభాగం అ ధికారులు కస్టమ్స్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో కస్టమ్స్ అధికారులు డసిల్వాను అదుపులోకి తీసుకుని విచారించగా పొంతనలేని సమాధానాలు చెప్పాడు. అతని లగేజీలో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు కనిపించలేదు. తాను ముంబాయికి ఎందుకు వచ్చాడనేది అతను స్పష్టంగా చెప్పక పోవడంతో కస్టమ్స్ అధికారుల కు మరింత అనుమానం వచ్చి డసిల్వాను స్కానింగ్ చేయడంతో అతని పొట్టలో కొకైన్ ప్యాకెట్లు వున్నట్లు తేలింది. దీంతో అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించి ఇనిమా ఇచ్చి మల మార్గం ద్వారా కొకైన్ ప్యాకెట్లను వెలికి తీశారు. నిందితుడి పొట్టలో మొత్తం 1.65 కిలోల బరువు గల 170 కొకైన్ క్యాప్సుల్స్ లభించాయి. వీటిని నాలు గు చిన్న ప్యాకెట్లలో దాచి వుంచారు. డ్రగ్స్‌ను జప్తు చేశాక నిందితుడిని అరెస్టు చేశారు. కాగా ఈ ప్యాకెట్లను ఇతను పారిస్‌లో నోటి ద్వారా మింగినట్లు తేలింది. పొట్ట లో కొకైన్ ప్యాకెట్లు వుంచి స్మగ్లింగ్‌కు పాల్పడడం ప్రమాదకరమని కస్టమ్స్ అధికారులు చెబుతున్నారు. నిర్ణీత గడువులోగా ఇనిమా ఇచ్చి మల మార్గం ద్వారా దీనిని వెలికితీయకుంటే పొట్టలోనే ఇవి పగిలి పోయి స్మగ్లింగ్ చేసే వ్యక్తులు చనిపోయే ప్రమాదం వుందని వారు తెలిపారు. గతంలో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయ ంలో ఇదే తరహాలో పలువురు ఆఫ్రికన్లు కొకైన్ తరలిస్తూ దొరికిపోయి చంచల్‌గూడ జైల్లో ఖైదీలుగా వున్నారు.

## మార్చి 17 నుంచి పిజి ఇసెట్-2025 దరఖాస్తుల స్వీకరణ

### మార్చి 12న నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో.. ఇంజినీరింగ్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పిజి ఇసెట్- 2025కి సంబంధించిన దరఖాస్తులను మార్చి 17 నుంచి స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను మార్చి 12న జారీ చేయనున్నారు. జూన్ 16 నుంచి 19 వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. పీజీ ఈసెట్-2025 మొదటి సెట్ కమిటీ సమావేశం సోమ వారం కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూ క్యాంపస్‌లో జరిగింది. అనంతరం ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, కన్వీనర్ ప్రొఫెసర్ వి అరుణకుమారి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ ఈ పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్‌కే మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, పీజీఈసెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ ఎ అరుణకుమారి, కో కన్వీనర్ బి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మార్చి 12న నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. మార్చి 17 నుంచి మే 19 వరకు ఆన్‌లైన్‌లో దరఖా స్తులను స్వీకరిస్తారు. పరీక్షలను జూన్16 నుంచి 19 వరకు నిర్వహిస్తారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD
AT: HYDERABAD
O. A. No. 359 of 2024
Between:
Canara Bank ....Applicants
Versus
M/s. Plastmet Industry & Others ...Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. M/s. Plastmet Industry, Registered office at Shed No.41, Survey No. 79, Ida Jeedimetla Phase 4, Extension Village, Gajularamaram, Quthbullapuram, Medchal, Hyderabad -500055. Rep by Proprietor Begari Vijaya Lakshmi.
...Defendant No.1
Please take the summons in the above O.A.No. 359/2024 filed by the Applicant for Recovery of money of Rs.40,19,236.29/-against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha " Telugu Daily News Paper and posted the matter to 04.03.2025.
In accordance with sub section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the Applicant under serial number 3A of the original application.
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course or the business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
(v) You shall be available to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposits such sale proceeds in the account maintained with the bank or financial institution holding security over such assets.
You are hereby required to show cause on 04.03.2025 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, Ist Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and the seal of this tribunal on this day 27th January 2025
(By Order of the Tribunal)
Asst Registrar
DEBTS RECOVERY TRIBUNAL - II, HYDERABAD

BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
O. A. No. 455 of 2024
BETWEEN
HDFC Bank Limited ...Applicant
And
M/s. Sree ECO Lighting Solutions And Others ...Defendant(s)
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. Mr. Mattaparthy Srinivas, S/o. Mattaparthy Venkata Satyanarayan Murthy, Age: Major, Occ: Business, H. No. 1-10-397, 397/1 to 7, Flat No. 304A, Brahamanwadi, Lakeview Mirra Residency, Begumpet Railway Station Road, Hyderabad - 500016, Telangana State.
...Defendant No. 2
2. Mr. Mattaparthy Sripurna, W/o. Mattaparthy Srinivas, Age: Major, Occ: Business, H. No. 1-10-397, 397/1 to 7, Flat No. 304A, Brahamanwadi, Lakeview Mirra Residency, Begumpet Railway Station Road, Hyderabad - 500016, Telangana State.
...Defendant No. 3
Please take the summons in the above O.A. No. 455 of 2024 filed by the Applicant for recovery of money of Rs. 29,91810.24 Ps against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha Telugu Daily", Hyderabad Edition Newspaper and posted the matter to 06.03.2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 06-03-2025 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 23rd day of January 2024.
(By order of the Court)
Asst Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad.

## మార్చి 10 నుంచి ఐసెట్-2025 దరఖాస్తుల స్వీకరణ

### ఆ నెల 6న నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాత వార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలే జీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2025కి సంబంధించిన దర ఖాస్తులను మార్చి 10 నుంచి ఆన్‌లైన్‌లో స్వీక రించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను మార్చి 6న జారీ చేయనున్నారు. ఐసెట్-2025 కమిటీ మొదటి సమావేశం సోమవారం మధ్యాహ్నం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరిగింది. అంతరం ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, ఐసెట్-2025 షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో ఐ సెట్-2025ను నిర్వహిస్తున్న వీసీ ప్రొఫెసర్ ఖాజా ఆల్తాఫ్ హుస్సేన్, తెలం గాణ ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్లు ప్రొఫెసర్ ఈ పురుషోత్తం, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, టీఎస్ఐసెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ ఆలువాల రవి పాల్గొన్నారు. మార్చి 10 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీక రించనున్నారు. మే 3 వరకు అపరాధ రుసుం లేకుండా దర ఖాస్తులను స్వీకరించను న్నారు. పరీక్షలను జూన్ 8, 9 తేదిల్లో రెండు సెషన్‌లలో నిర్వహిం చనున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు ఫీజు రూ. 550 కాగా.. జనరల్ విద్యార్థు లకు రూ. 750గా నిర్ణ యించారు.

## 25 నుంచి ఇఎపి సెట్-2025 దరఖాస్తుల స్వీకరణ

### 20న నోటిఫికేషన్ జారీ.. ఏప్రిల్ 4 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

### షెడ్యూల్ విడుదల చేసిన ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఇంజినీరింగ్ కోర్సులతోపాటు, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించేస్తున్న ఇంజనీరింగ్ అగ్రికల్చర్, ఫార్మసీ కామన్‌ఎంట్రన్స్ టెస్ట్(ఈఏపీ సెట్)-2025 దరఖాస్తు లను ఈ నెల 25 నుంచి స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఈ నెల 20 జారీ చేయనున్నట్టు ఇఎపి సెట్-2025 కన్వీ నర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ తెలిపారు. ఇఎపి సెట్ మొదటి సమా వేశం జేఎన్‌టీయూ క్యాంపస్‌లో సోమవారం జరుగగా అనంతరం ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను జేఎన్‌టీయూ ఇన్‌ఛార్జ్ వీసీ, ఉన్నతవిద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి ఈఏపీ సెట్ కమిటీ సభ్యులతో కలిసి షెడ్యూల్‌ను విడుదల చేశారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి వెస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ ఈ పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్‌కే మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంక టేష్, ఈఏపీ సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ బి డీన్ కుమార్, కో కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.
ఈ నెల 20న ఈఏపీ సెట్-2025 నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. దరఖాస్తులను ఈ నెల 25 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించడం ప్రారంభిస్తారు. ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఈ ఏడాది ఈఏపీ సెట్ పరీక్షకు ఇంటర్మీడియట్‌లోని 100 శాతం సిలబస్ నుంచి పరీక్షను నిర్వహించనున్నట్టు స్పష్టం చేశారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను పరీక్షలను ఏప్రిల్ 29, 30 తేదిల్లో.. ఇంజినీరింగ్ పరీక్షలను మే 2 నుంచి 5 వరకు రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం 3 గంటల నుంచి 6 గంటల వరకు మరో సెషన్‌ను కొనసాగిస్తారు.

## బలవంతపు మతమార్పిడి చేస్తే పదేళ్ల జైలు

### రాజస్థాన్ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు

**జైపూర్, ఫిబ్రవరి 3:** రాజస్థాన్‌లో బలవంతపు మత మార్పిడులను నిరోధించేందుకు భజన్‌లాల్‌శర్మ ప్రభుత్వం చర్యలుచేపట్టింది. అందుకోసం బడ్జెట్ సమావేశాలు వేదికగా రాజస్థాన్ చట్టవిరుద్ధ మతమార్పిడి నిషేధ బిల్లు 2024ను అసెంబ్లీలోప్రవేశపెట్టింది. ఈ బిల్లుపై అసెంబ్లీలో చర్చించి ఆమోద ముద్రవేసేందుకు ప్రభుత్వం విస్తృత కసరత్తులు చేస్తోంది. గత ఏడాదికంటే 2024 నవంబరులో ఈ బిల్లు ముసాయిదాను భజన్‌లాల్‌శర్మ నేతృత్వంలోని కేబినెట్ ఆమోదించింది. మత మార్పిడి చేసుకోవాలని నిర్ణయించుకున్నవారు సుమారు రెండునెలల ముందు జిల్లాక లెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందిజ ఆ క్రమంలో తాము మత మార్పిడి చేసుకోవాలని సొంతంగా నిర్ణయం తీసుకున్నామని జిల్లా ఉన్నతాధికారి ముందు ఒప్పుకోవాల్సి ఉంటుంది. ఇందులో ఎవరి బలవంతంకానీ, ఎవరి ప్రోద్బలం కానీ లేదని తెలపాలి. ఆ తర్వాతనే మత మార్పిడికి అనుమతి వస్తుంది. రాజస్థాన్‌లో బలవంతపు మత మార్పిడులు చోటు చేసుకుంటున్నాయంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో వాటిని నిరోధించేందుకు రాజస్థాన్ లోని బిజెపి ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొచ్చింది.

## ప్రచారం చివరిరోజు విద్యార్థులతో ప్రధాని మోడీ ముచ్చట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** దేశరాజధాని ఢిల్లీ కేంద్రపాలితప్రాంత అసెంబ్లీకి మరో రెండురోజుల్లో ఎనికలు జరగనుండటంతోప్రచారానికి చివరిరోజు ఢిల్లీ నగరవీధుల్లోరాజకీయపార్టీలనేతలు తమ ప్రచారాన్ని హోరెత్తించారు. ప్రధాని నరేంద్రమోడీ చివరిరోజుప్రచారంలో కొంతమంది విద్యార్థులతో ముచ్చటించారు. ఆమ్ ఆద్మీపార్టీ ప్రభుత్వం తమ విజయంగాచెప్పే విదానయవిధానంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసారు. ఢిల్లీ పాఠశాలల్లో 9వ తరగతి దాటి చదివేందుకు అందరు విద్యార్థులనువారుఅనుమతించడంలేదని విన్నాను. కేవలం పాస్ అవుతారన్న గ్యారంటీ ఉన్న వారిని మాత్రమే పైతరగతులకు పంపిస్తున్నారట ఎందుకంటే ఫలితాలు రాకుంటే ప్రభుత్వం పరువుపోతుందని వారుభావిస్తున్నారు. ఇలా విద్యావ్యవస్థలో వారు అవినీతికి అవకతవకలకు పాల్పడుతున్నారని విద్యార్థులతోప్రధాని అన్నారు. ఆప్‌ప్రతిష్టను పెంచుకునేందుకు విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తోందనిమోడీ దుయ్యబట్టారు. ఢిల్లీప్రభుత్వ పాఠశాలల్లో 9,11వ తరగతుల్లో ఫెయిలవుతున్నవారి సంఖ్య అధికంగా ఉంటున్నదన్న ఆరోపణలున్నాయి. ఏటా లక్షమందికిపైగా తొమ్మిదవ తరగతిలో ఫెయిల్ అవుతున్నారని గతంలో కొన్ని కథనాలు వెలువడ్డాయి.



## 19 జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించిన బిజెపి

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణలో సంస్థాగత నిర్మాణంపై బిజెపి దృష్టి సారించింది. పార్టీ తాజాగా జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. మొత్తం 19 జిల్లాలకు నూతన అధ్యక్షులను, ఆ జిల్లాలకు సంబంధించి 52 అసెంబ్లీ నియోజకవర్గాలకు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులను స్టేట్ బిజెపి ఎలక్షన్ ఆఫీసర్ ఎండల లక్ష్మీనారాయణ అధికారికంగా నియమించారు. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని సోమవారం పార్టీ ఒక ప్రకటనలో వెల్లడించింది. 19 మంది జిల్లా అధ్యక్షులలో మహిళలకు అవకాశం ఇవ్వలేదు. కొన్ని చోట్ల అధ్యక్షుడి పోస్టు విషయంలో నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరక పోవడంతో ఆ జిల్లాల్లో అధ్యక్షుడి నియామకాలు వాయిదా పడినట్లు తెలుస్తోంది. సంస్థాగత నియామకాల విషయంలో ముందడుగు వేసిన బిజెపి ఇక రాష్ట్ర అధ్యక్షుడి విషయంలోనూ ఈ నెలలో కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు సమాచారం. ఆదిలాబాద్ పతంగి బ్రహ్మానంద్, మంచిర్యాల వెంకటేశ్వర్ గౌడ్, కొమరం భీం ఆసిఫాబాద్ శ్రీశైలం ముదిరాజ్, నిజామాబాద్ దినేశ్ కులాచారి, కామారెడ్డి నీలం చిన్న రాజులు, జగిత్యాల రాచకొండ యాదగిరి బాబు, పెద్దపల్లి కర్రె సంజీవ్ రెడ్డి, మెదక్ వల్దాస్ రాధామల్లేశ్ గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి రూరల్ బుద్ది శ్రీనివాస్, నల్గొండ నాగం వర్షిత్‌రెడ్డి, మహబూబ్‌నగర్ పి.శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి దుప్పల్లి నారాయణ, హన్మకొండ కొలను సంతోశ్ రెడ్డి, వరంగల్ గంట రవికుమార్, జయశంకర్ భూపాలపల్లి నిశిధర్ రెడ్డి, జనగామ సౌడ రమేశ్, ములుగు సిరికొండ బలరాం, మహంకాళి సికింద్రాబాద్ గుండగోని భరత్ గౌడ్, హైదరా బాద్ సెంట్రల్ లంకాల దీపక్‌రెడ్డిలను నియమించారు.

BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
O. A. No. 503 of 2024
BETWEEN
HDFC Bank Limited ...Applicant
And
M/s. Hotcrete Infrastructure Pvt. Ltd. Represented by its Directors and Others ...Defendant(s)
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. M/s Hotcrete Infrastructure Pvt. Ltd., Represented by its Directors Sy. No. 148, Ramalingampally Village, Bommalaramaram Mandal, Nalgonda District, Telangana. Also at: 1. M/s Hotcrete Infrastructure Pvt. Ltd., Represented by its Directors Plot No. 12, Sy. No. 152/7, Flat No. 101, Deccan Towers, Raghava Colony, Trasport Karkhana, Secunderabad, Hyderabad, Telangana - 500009. Also at: 1. M/s Hotcrete Infrastructure Pvt. Ltd., Represented by its Directors D. No. 6-3-879/B, 2nd Floor, G Pulla Reddy Building, Greenlands Road, Somajiguda, Hyderabad - 500016, Telangana. Also at: 1. M/s Hotcrete Infrastructure Pvt. Ltd., Represented by its Directors, H. No. 310/A/A, MLA's Colony, Road No. 12, Banjara Hills, Hyderabad - 500034, Telangana. ...Borrower
2. Mr. Paduri Ravikanth Reddy, S/o. Paduri Ramsunder Reddy, Age: 46 Years, Occ: Business, Plot No. 9, Sitharam Nagar, Near Diamond Point, Sokh Village, Hyderabad, Telangana - 500029. ...Director/Guarantor
3. Mr. Paduru Karuna, D/o. Venkata Narsimha Reddy, Age: 68 Years, Occ: Business, Plot No. 9, Sitharam Nagar, Near Diamond Point, Sikh Village, Hyderabad, Telangana - 500029. ...Director/Guarantor
4. Mr. Sashikanth Paduri, S/o. Mr. Paduri, Age: Major, Occ: Business, H. No. 8-2-293/L/310/A/A, MLA Colony, Raod No. 12, Banjarahills, Telangana - 500034.
5. Mr. Ram Sunder Reddy Paduru, S/o. Mr. Paduru, Age: Major, Occ: Business, H. No. 8-2-293/L/310/A/A, MLA Colony, Raod No. 12, Banjarahills, Telangana - 500034.
6. Mrs. Shwetha Reddy Perati, W/o. Mr. Sashikanth Paduri, Age: Major, Occ: Business, H. No. 8-2-293/82/L/310/A/A, MLA Colony, Raod No. 12, Banjarahills, Telangana - 500034. Also at: Mrs. Shwetha Reddy Perati, W/o. Mr. Sashikanth Paduri, Age: Major, Occ: Business, 5-8-32 to 5-8-35, Flat 204, Sharada Fountain, Nampally, Hyderabad. Guarantor, ....Defendants
Please take the summons in the above O.A. No. 503 of 2024 filed by the Applicant for recovery of money of Rs. 7,62,10,543.09 Ps against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha Telugu Daily", Hyderabad and Nalgonda Editions Newspaper and posted the matter to 22-01-2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 22.01.2025 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 16th day of December 2024.
(By order of the Court)
Asst Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad.

BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
O. A. No. 457 of 2024
BETWEEN
HDFC Bank Limited ...Applicant
And
M/s. Zain A/c Solutions and Others ...Defendant(s)
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. M/s Zain AC Solutions, Rep by its Proprietor, Abdul Baji Baba Shaik, H. No. 16-11-16/N/1/6, Prashanth Nagar, Hyderabad - 500036, Telangana State. Also at: M/s Zain AC Solutions, Rep by its Proprietor, Abdul Baji Baba Shaik, H. No. 16-11-17/9/4, Saleem Nagar Colony, Malakpet, Malakpet Colony, Hyderabad - 500036. ...Defendant No. 1
2. Mr. Abdul Baji Baba Shaik, S/o. Shaik Hafeez, Age: 45 Years, Occ: Business, H. No. 1-151/1, Muslim Bazar, Near X Road, Kodad, Nalgonda District - 508206, Telangana State. ...Defendant No. 2.
3. Mrs. Mohammed Asia, W/o. Mr. Abdul Baji Shaik, Age: 33 years, Occ: Business, H. No. 1-151/1, Muslim Bazar, Near X Road, Kodaa, Nalgonda District - 508206, Telangana State. Also at: Mrs. Mohammed Asia, W/o. Mr. Abdul Baji Shaik, Age: 33 years, Occ: Business, H. No. 1-151/1, Muslim Bazar, Near X Road, Kodad, Nalgonda District - 508206, Telangana State.
...Defendant No. 3.
Please take the summons in the above O.A. No. 457 of 2024 filed by the Applicant for recovery of money of Rs. 71,76,284.31 Ps against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha Telugu Daily", Hyderabad and Nalgonda Editions Newspaper and posted the matter to 06.03.2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 06-03-2025 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 23rd day of January 2024.
(By order of the Court)
Asst Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad.

## మారిన ఎస్ఎస్‌సి ప్రిఫైనల్ పరీక్షల టైమ్‌టేబుల్

### మధ్యాహ్నం 12.15 నుంచి 3.15 వరకు పరీక్షలు

### మార్చి 6 నుంచి 15 వరకు కొనసాగింపు


### మారిన షెడ్యూల్‌ను ప్రకటించిన పాఠశాల విద్యాడైరెక్టర్ నరసింహారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చి 21 నుంచి జరగనున్న 10వ తరగతి పరీ క్షల కంటే ముందుగా వారికి ప్రి ఫైనల్ పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రి ఫైనల్ పరీ క్షలను మార్చి 6 నుంచి ప్రారంభించనున్నారు. అయితే ప్రి ఫైనల్ పరీక్షల టైం టేబుల్‌ను మారుస్తూ పాఠశాల విద్యశాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. గత నెల జనవరి 22న మార్చి 6 నుంచి 15 వరకు పరీక్షలను నిర్వహించడానికి పాఠశాల విద్య డైరెక్టర్ ఇవి నరసింహారెడ్డి షెడ్యూల్‌ను జారీ చేశారు. పరీక్షలను మధ్యాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు నిర్వహిం చనున్నట్టు షెడ్యూల్‌ను ప్రకటించారు. అయితే ముస్లిమ్స్ పవిత్ర మాసమైన రంజాన్ నేపథ్యంలో పరీక్షల టైం టేబుల్‌ను కాస్త 1.15 నుంచి కాకుండా 12.15 గంటల నుంచి 3.15 గంటల వరకు నిర్వహించాలని టైంటేబుల్‌లో మార్పులు చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఫిజిక్స్, బయాలజీ పరీక్షలను మధ్యాహ్నం 12.15గంటల నుంచి మధ్యాహ్నం 1.45 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రంలో ఇప్పటికే 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠ శాలల్లో స్పెషల్ క్లాసులను నిర్వహిస్తున్నారు. ఉత్తీర్ణత శాతం పెంచడం కోసం పాఠశాల విద్య శాఖ చర్యలు తీసుకుంటోంది. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే వార్షిక పరీక్షల కంటే ముందుగా.. మార్చి 6 నుంచి 15 వరకు ప్రి ఫైనల్ పరీక్షలను నిర్వహిస్తే.. విద్యా ర్థులు ఏ సబ్జెక్టులో ఎంత మేరకు అభ్య సనలో ఉన్నారో తెలుస్తుందని.. తద్వారా వారు ఆయా సబ్జెక్టుల్లో మెరుగుపడటానికి అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మార్చి 6 నుంచి 15 వరకు ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించనున్నారు. రాష్ట్రంలో సుమారు 5.08 లక్షల మంది ఎస్ఎస్‌సీ వార్షిక పరీక్షల ఫీజును చెల్లించినట్టు అధికారులు తెలిపారు.

BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
O. A. No. 504 of 2024
BETWEEN
HDFC Bank Limited ...Applicant
And
M/s. Yeluri Polymers And Others ...Defendant(s)
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. M/s. Yeluri Polymers, Rep. By Its Partners Yeluri Surya Prakasa Rao and Mr. Yeluri Pasupathi Nadh, Plot No. B 29, Phase -2 Technocarts, Industrial Estates, Balanagar, Hyderabad, Telangana State - 500037.
...Defendant No. 1
2. Mr. Yeluri Surya Prakasa Rao, S/o. Yeluri Narasimhaiah, Villa No. 139, Orchids Indu Fortune Fields, Near Malaysian Township, Kukatpally, Hyderabad, Telangana - 500072.
...Defendant No. 2
Please take the summons in the above O.A. No. 504 of 2024 filed by the Applicant for recovery of money of Rs. 97,96,238.01 Ps against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha Telugu Daily", Hyderabad Edition Newspaper and posted the matter to 06.03.2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 06-03-2025 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 23rd day of January 2024.
(By order of the Court)
Asst Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad.

## సమ్మిళిత అభివృద్ధి దృశ్యాన్ని ఆవిష్కరించనున్న కేంద్ర బడ్జెట్

### ప్రముఖ ట్యాక్స్ నిపుణులు పివిఎస్ఎస్ ప్రసాద్




చర్చ కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రముఖ ట్యాక్స్ నిపుణులు పివిఎస్ఎస్ ప్రసాద్

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** 'వికసిత్ భారత్' సాధించే లక్ష్యంతో దేశాభివృద్ధిని వేగవంతం చేసేందుకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆర్థిక స్థితిస్థాపకతను బలోపేతం చేయడంతోపాటు సమ్మిళిత అభివృద్ధి దృశ్యాన్ని సృష్టిస్తుందని ప్రముఖ ట్యాక్స్ నిపుణులు పివిఎస్ఎస్ ప్రసాద్ చెప్పారు. సోమవారం నాడిక్కడ కేంద్ర బడ్జెట్ 2025-26పై తెలంగాణ, ఎపి ట్యాక్స్ బార్ అసోసియేషన్ ప్యానెల్ చర్చ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రసాద్ పాల్గొన్నారు. ఈ చర్చలో రెండు తెలుగు రాష్ట్రాల ట్యాక్స్ నిపుణులు, ట్యాక్స్ కన్సల్టెంట్‌లు, ట్యాక్స్ అడ్వకేట్‌లు పాల్గొని కేంద్ర బడ్జెట్‌ను స్వాగతించారు. కేంద్ర బడ్జెట్‌లో గణనీయమైన సంస్కరణలను తీసుకువచ్చి 12 లక్షల వరకుఆదాయంపై ఎలాంటి ఆదాయపు పన్ను చెల్లించకూడదనే ప్రకటన మధ్య తరగతి వర్గాలకు, వేతన జీవులకు, పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగిస్తుందని ప్రసాద్ చెప్పారు. తయారీ వృద్ధికి కీలక రంగాలపై దృష్టి పెట్టడతో స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలకు మద్దతు ఇవ్వడం లక్ష్యమంగా సంస్కరణలను బడ్జెట్ వివరిఉస్తుందన్నారు. పన్ను సంస్కరణల నుంచి మౌలిక సదుపాయాలతో పెట్టుబడి, డిజిటలైజేషన్, సామాజిక సంక్షేమం వరకు బడ్జెట్ వృద్ధిని ప్రేరేపించడానికి చేరికను పెండానికి, స్థిరత్వాన్ని నడిపించడానికి రూపొందించిన అనేక పరివర్తన కార్యక్రమాలను హైలైట్ చేస్తుందని, ఈ బడ్జెట్ విదేశీ పెట్టుబడులకు భారతదేశాన్ని ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మర్చాడానికి మర్గాన్ని కల్పిస్తుందని ఆయన అన్నారు.
ఈ చర్చా కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు హితేష్‌జైన్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, సలహాదారు రాందేవ్ బూత్రా, మాజీ అధ్యక్షుడు అమృత్‌కుమార్ కోట, జనరల్ కౌన్సిల్ సభ్యులు పంకజ్ సంచేటి, సాంబమూర్తి, కోశాధికారి అశిష్, సభ్యులు సోమేశ్వర్, రమణరెడ్డి, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వార్త

వినడంలో మనసి తొందర పడాలి. కాని మాట్లాడటంలో తొందర పడకూడదు. అపార్థం చేసుకోవడంలో అసలు త్వరపడకూడదు.

-జేమ్స్ జ్యాడిత్

# అక్రమ వలసదారుల కట్టడికిది తగునా?

అక్రమ వలసదారులను 'గ్వాంటానామో బే'కి తరలించేందుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సిద్ధమైనట్లే ఉంది. కాదు..కాదు..ఆయన స్పష్టంగానే చెప్పారు. ఆ మేరకు ప్రెసిడెన్షియల్ మెమోరండంపై సంతకం కూడా చేసేయడంతో ప్రపంచమంతా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. 30 వేలమందిసామర్థ్యమున్న గ్వాంటానామో బేలో ఇప్పటివరకు ఉగ్రవాదులను మాత్రమే నిర్బంధించేవారు. అది భూతల నరకమని పెద్దగా చెప్పుకోనక్కరలేదు. ముందస్తు హెచ్చరికలున్నాఅక్రమ వలసదారులు పట్టించుకోవడం లేదని అభియోగాలుండబట్టే ట్రంప్ ఇలాంటినిర్ణయాని కొచ్చేశారు. తాజాగా అక్రమ వలసదారులను ఆయా దేశాలు కట్టడి చేస్తాయనేనమ్మకం లేకనే, విధి లేక ఇలా వ్యవహరించ తప్పలేదని ట్రంప్ చెప్పకనే చెప్పారు. వీసా గడువు ముగిసినా ఏడు వేల మంది భారతీయులు ఇంకా అమెరికాలోనే ఉన్నారని అమెరికా కాంగ్రెస్ ఏర్పాటు చేసినకమిటీ దృష్టికి సెంటర్ ఫర్ ఇమిగ్రేషన్ స్టడీస్ డైరెక్టర్ జెస్సికా. ఎం.వాఘన్ తీసుకువెళ్లారు. వీరంతా స్టూడెంట్(ఎఫ్-1, ఎం-1) వీసాలు, ఎక్స్ఛేంజ్ విజిటర్ వీసా(జే వీసా)లపై అమెరికాకు వచ్చారని, 2023లో వీరి వీసాల గడువు ముగిసిందని స్పష్టం చేశారు. విద్యార్థి, ఎక్స్ఛేంజ్ వీసాలపై అమెరికాకు వస్తున్న చాలా మంది వీసాలగడువు 2023లోనే ముగిసినా అమెరికాలో అక్రమంగా ఉంటున్నారు. వారిలో 7 వేల మంది, భారతీయులే. వీరిలో2 వేల మంది విద్యార్థులున్నట్లు లెక్కలు తేల్చారు. బ్రెజిల్, చైనా,కొలంబియా, భారత్ నుంచి రెండేసి వేల మందికి పైగా విద్యార్థులు గడువు ముగిసినా అమెరికాలోనే నివసిస్తున్నట్లు కాంగ్రెస్ దృష్టికి తీసుకువచ్చారు. 32 దేశాలకు చెందిన విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లలో 20 శాతానికి పైగా వీసా గడువు దాటినా అమెరికాను వదిలి పెట్టడంలేదు. ప్రధానంగా ఎఫ్, ఎం కేటగిరీల్లో వీసాలు తీసుకున్నవారే ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని వాఘన్ అభియోగం. కాగాహెచ్-1 వీసాలను అమెరికా విశ్వ విద్యాలయాల్లో పూర్తి కాలపు కోర్సులు చేసేవారు, స్కూళ్లు,కాలేజీల్లో చదువుకునే వారికి జారీ చేస్తారు. వృత్తివిద్య, నాన్-అకడమిక్ ప్రోగాములు చదివేవారికి ఎం1 వీసాలను అందజేస్తారు. వీసాల దుర్వినియోగం, నిబంధనల ఉల్లంఘనల నేపథ్యంలో వ్యవస్థలో, చట్టాల్లో ప్రక్షాళన అవసరమని వాఘాన్ అభిప్రాయపడితే మంచిదే .కాదనలేం. వీసా గడువు ముగిశాక మారుమూల ప్రాంతాల్లో ఉంటున్న వారిని సైతం కూడా గుర్తించి, వెనక్కి పంపేలా ఇంటీరియర్ ఎన్ఫోర్స్మెంట్ ను బలోపేతం చేయాలని ఆఘ మేఘాలపై నిర్ణయించేయడం ఒక్కటే భారతీయ విద్యార్థుల్ని ఇబ్బందిపెడుతోంది. ఇందుకోసం కాంగ్రెస్ చట్టసవరణ చేయాల్సి ఉంటుంది. ఈలోగానే ట్రంప్ దూకుడు. ఇప్పటికే కొలంబియా వంటి దేశాలు తమ విద్యార్థులను వెనక్కి రప్పించేసుకుంటున్నాయి. ప్రతి విద్యార్థి చదువు పూర్తవ్వగానే వారి సొంత దేశాలకు వెళ్లేందుకు సిద్ధపడాలి'.కానీ వారి ఆలోచనలు ఎలా లేవు. ఒకసారి వెళితే ఏదో ఓ మిష మీద ' అక్కడే ఉండాలనుకోవడం,అది అమెరికన్ల ఉపాధిని దెబ్బ తీస్తోందనే ఆలోచన చేయబట్టి తాజా విధానాలకుపురికొల్పాయి. అమెరికాలో వృత్తి నిపుణులకు ఇచ్చే హెచ్-1బీ వీసాల జారీ ఇకపై మరింత కఠినతరం చేస్తారు. "రీసెర్చ్, నాన్ ప్రాఫిట్ వంటివీసాలు అపరిమితంగా ఉండకూడదు. వాటి సంఖ్యను 75 వేల లోపునకు కుదించాలి. ఒకవేళ వీసా సబ్స్క్రిప్షన్లు ఎక్కువగా ఉంటే అధికంగా వేతనాలు చెల్లించే సంస్థలకు ప్రాధాన్యమివ్వాలి. హెచ్-1బీ గడువును రెండేళ్లకు నిర్ణయించాలి. అవసరాన్ని బట్టి మాత్రమే నాలుగేళ్లకు పొడిగించే వెసులుబాటు ఉండాలి. గ్రీన్ కార్డు దరఖాస్తు పెండింగ్‌లో ఉంటే ఆటోమేటిక్‌గా పొడిగించే హెచ్-1బీ విధానం ఉండరాదు. ఇవన్నీ వాఘన్ సిఫార్సులుకూడా. స్టెమ్ కోర్సులు చేసిన అమెరికన్లలో ఆరింట ఒక వంతు మంది అంటే 20లక్షలమంది ఎలాంటి ఉద్యోగాలు చేయడం లేదని తేలింది. అందుబాటులో ఉన్న మానవ వనరులను వినియోగించుకునేందుకు వీసా విధానాలను ప్రక్షాళన చేయడం ఒక్కటే వారి ముందున్న ఏకైక మార్గం. అమెరికా ప్రభుత్వం ఇటీవల హెచ్1బీ వీసా వ్యవస్థలో తెచ్చిన మార్పుల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని పరిశీలకులు అంటున్నారు. వీసా వ్యవస్థలో పారదర్శకత పెంపొందించేందుకు తెచ్చిన ఈ మార్పుల కారణంగా హెచ్1బీ వీసా రిజిస్ట్రేషన్ల సంఖ్య గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ మారు అమెరికా వీసా కొత్త నిబంధనల వచ్చాక హెచ్1బీ వీసా రిజిస్ట్రేషన్ల సంఖ్యలో ఈసారి ఏకంగా 38శాతం తగ్గుదల నమోద్యైంది. మునుపటి నిబంధనల ప్రకారం, ఒక్కోలబ్ధిదారుడి కోసం పలు కంపెనీలు రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేది. ఈ విధానమే లబ్ధిదారులకు వీసా వచ్చే అవకాశాలను గణనీయంగా పెంచింది. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం రిజిస్ట్రేషన్కు సంబంధించి కీలక మార్పు చేసింది. ఒక లబ్ధిదారుడిపై ఒకే రిజిస్ట్రేషన్‌ను మాత్రమే అనుమతిస్తామని పేర్కొంది. అమెరికాలో ఇటీవల విడుదలైన ఓపెన్ డోర్ నివేదికలో అక్కడ మొత్తం11.26లక్షల మంది విదేశీ విద్యార్థులు ఉండగా అందులో భారతీయులే 3.30లక్షల మంది ఉన్నారు. వీరిని లక్ష్యంగా చేసుకుని అమెరికా అధి కారులు జరుపుతున్న తనిఖీలు వీరికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. దీనిపై కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తోంది. అంతకన్నా కూడా ఏమీ చేయలేని పరిస్థితి. అమెరికా ఇమ్మిగ్రేషన్ విధానంలో కీలక సంస్క రణల దిశగా అడుగులు పడుతున్నాయి. వలసదారులు ప్రశాంత వాతావరణంలో తిరిగి వెనక్కిపంపడం అమెరికా కు శ్రేయస్కరం. వివిధదేశాలతో సంబంధ బాంధవ్యాలను నెరపుకోవడానికి

గెలుపునకు తుది ఉండదు. ఓటమి ఎన్నటికీ అపాయకారి కాదు. కావలసినదంతా ధైర్యమే.



మెక్ డొనాల్డ్

సమర్థులైనవారే ఎప్పుడూ నాయకత్వం వహిస్తారు. అందరికీ మార్గదర్శకులు అవుతారు.



రాధాకృష్ణన్

# గూఢచారి కార్యకలాపాలతో పెరిగిన ఉద్రిక్తతలు

**ప్రపంచ వ్యాప్తంగా గూఢచారి సంస్థలు ఆ చట్టాలను పాటించకుండా రహస్యంగా వ్యవహరిస్తున్నాయి. ఇవన్నీ భద్రతా వ్యూహంలో భాగమేనన్న వాదనను అనేక దేశాలు సమర్థిస్తున్నాయి. అయితే, ఇలాంటి చర్యలు నైతికంగా సమంజసమేనా? అనే ప్రశ్న ఎప్పటికీ చర్చనీయాంశంగా ఉంటుంది. భారతదేశం తన శత్రువులను ఎదుర్కోవడానికి ఈ వ్యూహాన్ని అనుసరించడం తప్పుకాదని కొంతమంది చెపుతున్నారు. ప్రపంచ దేశాలు తమ భద్రతా ప్రయోజనాల కోసం ఇలాంటి చర్యలు చేపడుతున్నప్పుడు, భారత్ మాత్రమే వెనుకబడి ఉండడం అనుచితమే అని వారి వాదన. దేశ భద్రతకోసం అవసరమైన నిర్ణయాలు తీసుకోవడం అనివార్యం. కానీ,వాటిని ఎంత వరకు న్యాయసమ్మతంగా, వ్యూహాత్మకంగా అమలు చేస్తామన్నది రాజకీయ నాయకత్వంపై ఆధారపడి ఉంటుంది.**

ఎం కె. కుమార్

కెనడా, భారత్ సంబంధాలు ఇటీవల తీవ్ర ఉద్రిక్తతలకు లోనయ్యాయి. కెనడా ప్రభుత్వం భారత హోం శాఖ మంత్రి అమిత్ షాపై సిక్కు ఖలిస్థాన్ నాయకులను లక్ష్యంగా చేసేందుకు కుట్ర పన్నారని ఆరోపించింది. ఈ ఆరోపణలు, 2023లో సిక్కు ఖలిస్థాన్ నాయకుడు సింగ్ నిజ్జర్ హత్యకు సంబంధించిన దర్యాప్తు నేపథ్యంలో వచ్చాయి. భారత ప్రభుత్వం ఈ ఆరోపణలను ఖండించింది. ఈ పరిణామాలు ఇరుదేశాల మధ్య దౌత్యసంబంధాలను తీవ్రంగా ప్రభావితం చేశాయి. 2023 జూన్‌లో, బ్రిటిష్ కొలంబియా ప్రావిన్స్‌లోని సుర్రే నగరంలోని గురుద్వారా వద్ద హార్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు గురయ్యాడు. నిజ్జర్ ఖలిస్థాన్ ఉద్యమానికి మద్దతు పలుకుతూ, భారత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ హత్య కెనడాలో భారత ప్రభుత్వంపై తీవ్రమైన ఆరోపణలకు దారితీసింది. కెనడా ప్రభుత్వం చేపట్టిన దర్యాప్తులో భారత గూఢచార సంస్థలు కెనడాలో నేర కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని తేల్చాయి. వీటిలో హత్యలు, బెదిరింపులు,మాఫియా తరహా వత్తిళ్లు ఉన్నాయని చెప్తున్నారు. కెనడా అధికారులు ఈ కార్యకలాపాల వెనుక భారత గూఢచార సంస్థల హస్తంఉందని అంటున్నారు. 2024 అక్టోబర్‌లో కెనడా ఉప విదేశాంగ మంత్రి డేవిడ్ మోరిసన్ పార్లమెంట్‌లో మాట్లాడుతూ,హత్యాకుట్రలకు సంబంధించి ఉన్నతస్థాయి భారతీయ అధికారుల ప్రమేయం ఉందని చెప్పారు. అమిత్ షా కూడా ఇందులో భాగమని ధృవీకరించారు. అయితే,ఈ ఆరోపణల వెనుక ఉన్న ఆధారాలను మాత్రం పూర్తిగా వెల్లడించలేదు. భారత ప్రభుత్వం ఈ ఆరోపణలను ఖండిస్తూ, అవి నిరాధార ఆరోపణలని, రాజకీయ ప్రయోజనాల కోసం గూఢచార కుట్రలని పేర్కొంది. కెనడా ప్రభుత్వం ఆరుమంది భారతీయ దౌత్యవేత్తలను దేశం విడిచిపెట్టాలని ఆదేశించింది. ప్రతిస్పందనగా భారత్ కూడా ఆరు మంది కెనడియన్ దౌత్యవేత్తలను భారత్‌నుంచి పంపించింది. ఈ ఆరోపణలు కేవలం కెనడా భారత్ మధ్యే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రభావం చూపాయి. అమెరికా ప్రభుత్వం కూడా ఇదే తరహా ఆరోపణలను బయటపెట్టింది. అక్టోబర్ 2024లో, న్యూయార్క్‌లో నివసిస్తున్న మరో సిక్కు ఖలిస్థాన్ ఉద్యమ నాయకుడు గురుపత్వంత్ సింగ్ పన్నున్‌ను హత్య చేసేందుకు భారతీయ గూఢచారి వికాస్ యాదవ్ కుట్ర పన్నినట్లు అమెరికాన్యాయ శాఖ వెల్లడించింది. ఖలిస్థాన్ ఉద్యమం 1980-90లలో ఉద్యమ కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా మారింది. భారత ప్రభుత్వం దీన్ని జాతీయ భద్రతకు అతిపెద్ద ముప్పుగా పరిగణిస్తోంది. విదేశాల్లో సిక్కు ఖలిస్థాన్ ఉద్యమానికి మద్దతుగా ఉన్న కొన్ని వర్గాలను భారతదేశం శత్రువులుగా చూస్తోంది. భారతదేశం ఇలాంటి కార్యకలాపాలు చేస్తుందనే ఆరోపణలు అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధం. ఒక దేశ ప్రభుత్వం మరో దేశ భూభాగంలో నేరపూరిత చర్యలకు పాల్పడకూడదు. ఆ దేశ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించటపరంగా చాలా తీవ్రమైన విషయం. ఈ రాజకీయ సంక్షోభం భారత్, కెనడా మధ్య సంబంధాలను మరింత బలహీనపరిచింది. ఇరుదేశాలు సంయమనంతో వ్యవహరించాలి. ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించడానికి, ఇరు దేశాల న్యాయవ్యవస్థల మధ్య సహకారం అవసరం. ఇది కేవలం భారత్, కెనడా మధ్య ద్వైపాక్షిక వివాదంగా మాత్రమే కాలేదు. ప్రపంచ రాజకీయాలను ప్రభావితం చేసే అంశంగా మారుతోంది. భారత గూఢచారి సంస్థలు



విదేశాల్లో నివసిస్తున్న వ్యక్తులను లక్ష్యంగా చేసేందుకు గతంలో చర్యలు చేపట్టాయా? ఈ ప్రశ్నకు సంబంధించి కొన్ని ఆరోపణలు, నివేదికలున్నాయి. అయితే స్పష్టమైన ఆధారాలు లేవు. 2020 నుండి పాకిస్థాన్‌లో జరిగిన 20 హత్యల్లో భారత గూఢచారి సంస్థ 'రా' ప్రమేయం ఉందని 'ది గార్డియన్' పత్రిక నివేదించింది. ఈ హత్యలు విదేశాల్లో నివసిస్తున్న ఉగ్రవాదులను లక్ష్యంగా చేసుకోవడం అనే విధానంలో భాగంగా జరిగాయని పేర్కొంది. ఈ సంఘటనలపై వివిధ ఆరోపణలున్నాయి. భారత గూఢచారి సంస్థలు విదేశాల్లో నివసిస్తున్న వ్యక్తులను లక్ష్యంగా చేసేందుకు చర్యలు చేపట్టాయా అనే విషయంపై స్పష్టమైన, ధృవీకరించిన ఆధారాలు లభ్యంకాలేదు. అంతర్జాతీయ సంబంధాలు, గూఢచారి కార్యకలాపాల స్వభావం కారణంగా, ఇలాంటి ఆరోపణలను నిర్ధారించడం కష్టసాధ్యం. అమెరికా, నాటో దేశాల గూఢచారి సంస్థలు విదేశాల్లో తమ శత్రువులను లక్ష్యంగా చేసేందుకు చర్యలు చేపట్టిన ఉదాహరణలు చాలా ఉన్నాయి. ఈ చర్యలు సాధారణంగా తీవ్రవాద నేతలను లేదా తమ దేశాల భద్రతకు ముప్పుగా భావించిన వ్యక్తులను లక్ష్యంగా చేసేవి. అమెరికా గూఢచారి సంస్థ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సిఐఏ ) విదేశాల్లో అనేక హత్యాచర్యలను నిర్వహించినట్లు నివేదికలు ఉన్నాయి. 2011లో పాకిస్థాన్‌లోని అబోటాబాద్‌లో అల్‌ఖైదా నేత ఒసామా బిన్ లాడెన్‌ను అమెరికా నేవీ సీల్‌లు హతమార్చారు. ఈ ఆపరేషన్‌ను సిఐఏ సమన్వయం చేసింది. 2011లో యెమెన్‌లో అమెరికా డ్రోన్ దాడిలో అన్వర్ అల్‌అవ్లాకీ అనే అమెరికా పౌరుడు, అల్‌ఖైదా నేత హతమయ్యాడు. అవ్లాకీపై అమెరికా భూభాగంలో దాడులు ప్రేరేపించాడని ఆరోపణలు ఉన్నాయి. నాటో సభ్య దేశాలు కూడా తమ గూఢచారి సంస్థల ద్వారా విదేశాల్లో లక్ష్యాలను హతమార్చిన ఉదాహరణలు ఉన్నాయి. టర్కీ గూఢచారి సంస్థలు గ్రే వోల్వ్స్ అనే తీవ్రవాద గ్రూప్‌తో సంబంధాలు కలిగి, విదేశాల్లో రాజకీయ హత్యల్లో పాల్గొన్నట్లు నివేదికలున్నాయి. మార్టిన్ ఎలీ అనే మేధావి తన పరిశోధనలో టర్కీ "లోతైన రాష్ట్రం" గురించి వివరించారు. ఈ ఉదాహరణలు గూఢచారి సంస్థలు తమ దేశాల భద్రతా ప్రయోజనాల కోసం విదేశాల్లో లక్ష్యాలను ఎలా నిర్వహిస్తాయో చూపిస్తాయి. అయితే, ఇలాంటి ఆపరేషన్లు అంతర్జాతీయ చట్టాలు, సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించే ప్రమాదం ఉంది, కాబట్టి ఇవి వివాదాస్పదంగా ఉంటాయి. ప్రపంచరాజకీయాల్లో దేశాలు తమ భద్రతా ప్రయోజనాలను కాపాడుకునేందుకు గూఢచారి కార్యకలాపాలను నిర్వహించడం సాధారణమే. అమెరికా, రష్యా, ఇజ్రాయెల్, చైనా వంటి శక్తివంతమైన దేశాలు విదేశాల్లో నివసిస్తున్న తమ శత్రువులను హత్యచేయడానికి గూఢచారి ఆపరేషన్లను నడిపినట్లు అనేక ఆరోపణలున్నాయి. అలాంటి సందర్భంలో భారతదేశం తన జాతీయ భద్రత కోసం ఇదే వ్యూహాన్ని అనుసరించడం తప్పేనా? అమెరికా గూఢచారి సంస్థ సిఐఏ అనేక అంతర్జాతీయ హత్యా కుట్రలకు పాల్పడినట్లు అనేక నివేదికలు సూచిస్తున్నాయి. రష్యా కూడా తన రాజకీయ శత్రువులను లక్ష్యంగా చేసుకుని విదేశాల్లో హత్యలకు పాల్పడినట్లు అనేక సందర్భాలు ఉన్నాయి, ముఖ్యంగా 2006లో యుకెలో జరిగిన అలెగ్జాండర్ లిట్వినెంకో విష ప్రయోగ హత్య ఒక ఉదాహరణ. ఈ దేశాలు తమ భద్రతను సమర్థించుకోవడానికి విదేశాల్లో నివసిస్తున్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకుంటుంటే, భారతదేశం కూడా అదే విధంగా వ్యవహరించడంలో తప్పేముంది? ఇటీవల భారత గూఢచారి సంస్థలు కెనడా, అమెరికా, పాకిస్థాన్ వంటి దేశాల్లో హత్యా కుట్రలు చేస్తున్నాయనే ఆరోపణలువచ్చాయి. అంతర్జాతీయ చట్టాల ప్రకారం, ఒక దేశం మరొకదేశ భూభాగంలో హత్యాచర్యలు చేపట్టడం అక్రమం. కానీ, ప్రపంచ వ్యాప్తంగా గూఢచారి సంస్థలు ఆ చట్టాలను పాటించకుండా రహస్యంగా వ్యవహరిస్తున్నాయి. ఇవన్నీ భద్రతా వ్యూహంలో భాగమేనన్న వాదనను అనేక దేశాలు సమర్థిస్తున్నాయి. అయితే, ఇలాంటి చర్యలు నైతికంగా సమంజసమేనా? అనే ప్రశ్న ఎప్పటికీ చర్చనీయాంశంగా ఉంటుంది. భారతదేశం తన శత్రువులను ఎదుర్కోవడానికి ఈ వ్యూహాన్ని అనుసరించడం తప్పుకాదని కొంతమంది చెపుతున్నారు. ప్రపంచ దేశాలు తమ భద్రతా ప్రయోజనాల కోసం ఇలాంటి చర్యలు చేపడుతున్నప్పుడు, భారత్ మాత్రమే వెనుకబడి ఉండడం అనుచితమే అని వారి వాదన. దేశ భద్రతకోసం అవసరమైన నిర్ణయాలు తీసుకోవడం అనివార్యం. కానీ,వాటిని ఎంత వరకు న్యాయసమ్మతంగా, వ్యూహాత్మకంగా అమలు చేస్తామన్నది రాజకీయ నాయకత్వంపై ఆధారపడి ఉంటుంది. ●

# కొంత మిత్రధర్మం..మరికొంత రాజకీయ కోణం!

ఫిజిక్స్ అరుణ్ కుమార్

ఆలోచనల్లో లక్ష్యాల దార్శనికతను జోడించి, అంకెల్లో 50లక్షల కోట్లకు పైగా చూపిస్తూ ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన మనదేశం గురించి గురజాడ వారి మాటలతో "దేశమంటే మట్టి కాదోయ్/దేశమంటే మనుషులోయ్ అంటూ 2047 వందేళ్ల స్వాతంత్ర్య భారత్ ముఖచిత్రాన్ని ఆశావాదపు దృక్పథంతో ఆవిష్కరించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 వార్షిక బడ్జెట్ సాక్షిగా పేదలు,యువత, రైతులు, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యతను చూపిస్తూ వారి ప్రసంగం కొనసాగింది. ప్రపంచం నేడు మా ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల గురించి చర్చిస్తుందంటూనే, 2025-26 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మధ్యతరగతి కుటుంబాలకు వార్షిక ఆదాయపు పన్ను 12 లక్షల వరకు మినహాయింపు కల్పించటం ఊరట కలిగించే విషయం. సుస్థిరాభివృద్ధిని కొనసాగించేందుకు నిర్మాణాత్మక సంస్కరణలు తప్పవంటూ,సున్నాశాతం పేదరికం వుండేలా అభివృద్ధి భారతాన్ని నిర్మించుకోవాలంటూ మన బాధ్యతను గుర్తు చేశారు. కృత్రిమ మేధ విస్తరణతో చాలా తక్కువ కాలంలోనే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో విప్లవాత్మక మార్పులు వస్తాయి. దానికనుగుణంగా మన విధానంలో, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడంలో మనం ముందుండాలి. అందుకే అందరికీ క్వాలిటీ విద్యలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్ బ్యాండ్ సేవలు, డిజిటల్ శిక్షణ, విద్యారంగంలో వినియోగం వంటివి స్వాగతించాల్సిన అంశాలుగా చెప్పుకోవచ్చు. పదేళ్లలో ఐఐటీల్లో విద్యార్థుల సంఖ్య పెంపు, ఐదేళ్లలో అదనంగా 75వేల మెడికల్ సీట్లు, అంగన్వాడీ కేంద్రాలకు కొత్త హంగులు, పరిశోధకులకు ఫెలో షిప్‌లు,5 ఐఐటీల ఏర్పాటు,50వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ తదితర కార్యక్రమాల ప్రతిపాదనలు ఆశావాదపు అవకాశాలుగానే కనిపిస్తున్నాయి. ప్రపంచ ఆహార కేంద్రంగా భారత్ వుండాలనే సంకల్పంతో వ్యవసాయానికి బడ్జెట్‌లో ప్రముఖ పాత్ర అందించారు. ఆహార భద్రత కోసం జీన్ బ్యాంకు ఏర్పాటు, పీఎం ధన్ ధాన్య కృషియోజన పథకంతో 1.7 కోట్ల మంది రైతులకు లబ్ధి, 3లక్షల నుంచి 5 లక్షలకు కిసాన్ కార్డుల పెంపు, పప్పు ధాన్యాల కోసం 6సంవత్సరాల ప్రణాళిక, పత్తి ఉత్పాదకతను పెంచటం, గ్రామాలన్నింటికీ మంచినీరు తదితర పథకాలతో రైతులకు లాభసాటి వ్యవసాయానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను బడ్జెట్లో ప్రతిపాదించింది. ఎలక్ట్రానిక్ వాహనాలు, మొబైల్ ఫోన్ల వినియోగం పెరిగేలా ధరలు తగ్గించారు. క్యాన్సర్ మందులు,లిథియం బ్యాటరీల ధరల తగ్గుదలతో పాటు,ఉడాన్ పథకం ద్వారా 120 రూట్లలో విమాన ప్రయాణసౌకర్యం, గిగ్‌వర్కర్లకు ఆరోగ్య బీమా, గుర్తింపు కార్డులు, విద్యుత్ రంగంలో సంస్కరణలు, ఎస్సీ ఎస్టీ మహిళల కోసం కొత్త పథకం,పర్యాటక ప్రాంతాల అభివృద్ధి,అన్ని జిల్లా ఆసుపత్రుల్లో డేకేర్ క్యాన్సర్ సెంటర్‌లు వంటి ఎన్నో వివిధ రంగాల కార్యక్రమాలతో ఆర్థిక మంత్రి బడ్జెట్ అందరినీ ఆకర్షించే ప్రయత్నం చేసింది. ముఖ్యంగా బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల బడ్జెట్ కేటాయింపులో మిత్ర ధర్మం,రాజకీయ కోణం స్పష్టంగా కనిపిస్తోంది. సులభతర వ్యాపారాన్ని ప్రోత్సహిస్తూనే, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేశారు. భారీ పెట్టుబడుల లక్ష్యంతో మూడో ఆర్థిక వ్యవస్థగా,గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్‌గా వుంటూ వికసిత భారత్‌గా సుదీర్ఘ ప్రయాణం ఎందాక వెళ్తుందో కాలమే నిర్ణయించాలి. స్క్రిప్ట్ బాగానే వుంది. మరి సినిమా ఎలా వుంటుందో మన భవిష్యత్తు చెప్పాలి. ●

# తెలంగాణ రైజింగ్ బ్రాండ్ విశ్వవ్యాప్తం



బోరెడ్డి అయోధ్యరెడ్డి


కొంతమంది వ్యక్తులు మాటలకే పరిమితమవుతారు. మరికొంతమంది తమ పనితనాన్ని చేతల్లో చూపిస్తారు. కొంతమంది ప్రచార ఆర్భాటాలకే ప్రాధాన్యతనిస్తారు. కానీ పనిమంతులైనవారు ఆచరణలో తమ గొప్పతనాన్ని నిరూపించుకుంటారు. ఈ కోవలోకి వచ్చే అరుదైన వ్యక్తులలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఒకరు. ఈయన రాష్ట్ర పాలనా పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ఒక్కరోజు కూడా విశ్రాంతి తీసుకోకుండా నిరంతర శ్రామికుడిగా పనిచేస్తున్నారు. ప్రజలు తన భుజస్కంధాలపై ఉంచిన అతిపెద్ద బాధ్యతలను వినమ్రంగా స్వీకరించి రాష్ట్రాభివృద్ధి కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలోనూ సర్వతోముఖంగా అభివృద్ధి చేయటానికి దేశంలోనే తెలంగాణను నంబర్ వన్‌గా నిలవటానికి తీవ్ర కృషి సలుపుతున్నారు. గత ప్రభుత్వం సర్వనాశనం చేసిన అన్ని రంగాలను గాడిలో పెడుతున్నారు. 7లక్షల కోట్ల అప్పులు రాష్ట్రం నెత్తిన పెట్టిపోతే వాటికి అసలు, వడ్డీలు కలిపి చెల్లిస్తున్నారు. మరోవైపు ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయటానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. దేశ భవిష్యత్తుకు వెన్నెముకగా ఉన్న యువత శక్తి సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోకపోతే ఆదేశానికి భవిష్యత్ ఉండదు. కనుక యువతకు ఎంత ఎక్కువ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పిస్తే ఆ దేశం అంతగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. ఏ దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా యువతకు ప్రభుత్వాలే పూర్తిస్థాయిలో ఉద్యోగాలు ఇవ్వలేవు. కనుక ప్రైవేట్ రంగంలో పరిశ్రమల స్థాపనకు అవకాశాలు కల్పిస్తేస్థానిక యువతకు ఉపాధి అవకాశాలు దక్కడంతోపాటు, రాష్ట్రాభివృద్ధికి అవకాశం ఏర్పడుతుంది. అందుకే, తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం దావోస్లో జరిగిన ప్రపంచఆర్థిక సదస్సులో పాల్గొని రూ.1,82,900కోట్ల పెట్టుబడులను సాధించారు. దావోస్లో ప్రపంచ ఆర్థిక సదస్సుకు తెలంగాణ రైజింగ్ పేరుతో వెళ్లిన ముఖ్యమంత్రి చరిత్రలో ఎన్నడూ లేనంతగా రూ.1,82,900 కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలను కుదుర్చుకున్నారు. గత సంవత్సరం దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకోగా ఈసారి అంతకు నాలుగు రెట్లు పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకొనిరికార్డు సృష్టించారు. ఈ పెట్టుబడులు అన్నీ సాకారం అయితే రాష్ట్రంలో 51,400 ఉద్యోగాలు వస్తాయి. ఇది తెలంగాణ యువతకు, విద్యార్థులకు శుభవార్తగా చెప్పవచ్చు. ఇష్టంతో, నమ్మకంతో చేసే ఏపని అయినా విజయం సాధించి తీరు





తుంది. ఎవరికైనా సరే గెలుపు తీరాలకు చేరాలనే తపన ఒక్కటే సరిపోదు. అందుకు తగ్గ కృషిచేయాలి. అప్పుడే అనుకున్నకార్యాన్ని సాధించగలగుతామని ఈ పెట్టు బడుల సాధనతో నిరూపితమైంది. గత ప్రభుత్వంలాతాము ఒప్పందాలు కుదుర్చుకోవడం వరకే తాము పరిమితం కాబోమని, కుదుర్చుకున్న ఒప్పందాలన్నీ కార్యరూపం దాల్చేవరకు ప్రత్యేకంగా దృష్టిసారిస్తామని ముఖ్యమంత్రి తెలిపారంటే, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయటానికి ఎంతటి కృతనిశ్చయంతో ఉన్నారో తెలుసుకోవచ్చు. కొన్ని సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయి. తమకు పక్క రాష్ట్రాలతో కాదు ప్రపంచంతోనే పోటీ అని ముఖ్యమంత్రి చెబుతున్న మాటలు ఈ పెట్టుబడులతో నిరూపించారు. పెట్టుబడుల రాకతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇన్నాళ్లూ ప్రతిపక్షం చేస్తున్నది తప్పుడు ప్రచారమని ప్రజలకు తేటతెల్లమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం రాకతో రాష్ట్రం సర్వనాశనమైందని, పరిపాలనే లేకుండా పోయిందని, రియల్ ఎస్టేట్ పడిపోయిందని, రాష్ట్రంలో ప్రగతి ఆగిపోయిందని ముఖ్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఇన్నాళ్లుబురద జల్లుతూ వచ్చింది. రాష్ట్రంలో పాలన సరిగ్గాలేకపోతే స్థిరమైన ప్రభుత్వం, బలమైన నాయకత్వం లేకపోతే ఈ విధంగా పెట్టుబడులు రావు. పారిశ్రామికవేత్తలకు రాష్ట్రాభివృద్ధిపై భరోసా లేకపోతే కొత్తగా పెట్టుబడులు రాకపోగా, ఉన్న పెట్టుబడిదారులు సైతంరాష్ట్రాన్ని వదిలిపెట్టి పోతారు. రాష్ట్రం తిరోగమనంలో పయనిస్తుందని ప్రతిపక్షం చేస్తున్నది దుష్ప్రచారమని దీనితో రూఢీ అయింది. రాష్ట్రాన్ని పాలిస్తే తామే పాలించాలని, పెట్టుబడులు తెస్తే తామే తేవాలని, పాలించే అర్హత తమకే ఉన్నదని ఇన్నాళ్లూ బీఆర్ఎస్ ప్రచారం చేసుకున్నది. భారత్లో ఉన్న వెయ్యి విశ్వవిద్యాలయాలు, 40వేలకుపైగా కళాశాలతో మనదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఉన్నత విద్యావ్యవస్థ కలిగి ఉంది. అసోచాం నివేదిక ప్రకారం దేశంలో ఏటా పట్టభద్రులైన 50లక్షల మంది విద్యార్థుల్లో కేవలం 20శాతం మంది మాత్రమే ఉపాధిపొందుతున్నారు. నిరుద్యోగం ఎక్కువైతే సమాజంలో అశాంతి ప్రబలుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కారణంగా రాష్ట్రంలో చదువుకున్న 15-29ఏళ్ల వయసులోఉన్న యువతలో నిరుద్యోగం తగ్గుతున్నట్లు జాతీయ కార్మిక బలగం తన నివేదికలో వెల్లడించింది. ఆరు నెలలుగా ఉద్యోగ అవకాశాలు పెరగడం, ప్రైవేటు రంగంలో అవకాశాలు పెరగడంతో యువతకు ఉపాధి అవకాశాలు పెరిగినట్లు ఈనివేదిక తెలుపుతున్నది. కనుకనే ప్రైవేటు రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించటానికి పెద్దఎత్తున ప్రైవేట్ పెట్టుబడులనురాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. పెట్టుబడిదారులను ఆకర్షించటానికి తగిన మౌలికవసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నది. ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, మెట్రో విస్తరణను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. కొత్తగా ఏర్పడుతున్న పరిశ్రమలు, విస్తరిస్తున్న జనాభా అవసరాలకోసం రాష్ట్రప్రభుత్వం మరో 20 టీఎంసీల గోదావరి జలాలను రూ.7360 కోట్ల ఖర్చుతో హైదరాబాద్‌కు తరలించే ఏర్పాట్లు చేస్తున్నది. అదే విధంగా పరిశ్రమల అవసరాల కోసం విద్యుత్ ఉత్పత్తిని పెంచటం కోసం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ 2025ను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే విడుదల చేసింది. ఇందుకోసం సోలార్, విండ్, హైబ్రిడ్ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని నిర్ణయించింది. ●

# ప్రజావాక్కు



## ఎమ్మెల్యేలను కట్టడి చేయాలి!

రాష్ట్రంలో పలువురు కూటమి ఎమ్మెల్యేలు హద్దు దాటి ప్రవర్తించడంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది! పార్టీ కార్యకర్తలనే కాకుండా అధికారులను, మీడియా వారిని కూడా బెదిరించడం పరిపాటిఅయింది! ముఖ్యంగా ఫిరాయింపుదారులు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వారు, కొంతమంది ఎన్ఆర్ఐ ఎమ్మెల్యేలు కన్నుమిన్ను కానకుండా ప్రవర్తిస్తున్నారు! మద్యం దుకాణాల వారిని, రియల్ ఎస్టేట్,ఇతరగుత్తేదారులను కమిషన్ల కోసం బెదిరించడం, వారిపై జులుం ప్రదర్శిస్తున్నారు! వాళ్ల ఆయా నియోజక వర్గాలకు సామంత రాజుల్లా దందాలు చేస్తున్నారు! ఈ ధోరణిఇలాగే కొనసాగితే2019పునరావృతం అవుతుంది. ఇప్పటికే చాలామంది కార్యకర్తలు నిరాశనిస్పృహలకు లోనయ్యారు. కూటమిపెద్దలు పరిస్థితినివెంటనే చక్కదిద్దాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## భక్తులను నియంత్రించాలి

నేడుప్రజలలో భక్తి ఎక్కువఅయింది. హిందువులలో పూజలు తీర్థయాత్రలు చేసే భక్తులసంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. ఇది ఒకందుకు మంచిదే. కానీ నాణ్యానికి మరో వైపు కూడా చూడాలి. ఏది కుడా అతి కాకుంటే మంచిదే. ముఖ్యంగా భక్తిప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలి. ఈ భక్తి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలి. అంతే కానీ పుణ్య స్నానాలకు పోతే ప్రాణాలు పోయే పరిస్తితి రావడం దురదృష్టకరం. కానీ ఆ ప్రచార మాధ్యమాలు అక్కడ జనతాకిడి గురించి కుడా తెలుపాలి. భక్తులకు అక్కడ పరిస్థితుల పట్ల అవగాహన కల్పించాలి.

- శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## స్వదేశీ ఉత్పత్తులను పెంచాలి

భారత్ నేడు అయిదు వేలకోట్ల డాలర్లవిలువ చేసే కంప్యూటర్లు, మొబైల్‌ఫోన్లు, టెలీకమ్యూనికేషన్ వ్యవస్థలను దిగుమతి చేసుకుంటోంది. ప్రతీఏడాది ఈ దిగుమతులలో 1శాతం వృద్ధిరేటు వుంటుందని పరిశ్రమ అంచనా వేస్తోంది. దీనికి బదులుగా మన దేశంలోనే ఎలక్ట్రానిక్స్ రంగంలోవిస్తారంగా పరిశోధనలను ప్రోత్సహించి కనీసం వచ్చే అయిదేళ్ల నాటికైనా ఈ ఎలక్ట్రానిక్స్ పరికరాలను స్వదేశంలోనే ఉత్పత్తి చేయగలిగే విధంగా ప్రభుత్వం తగిన ప్రణాళికలను అమలు చేయాలి.

-సి.హెచ్.ప్రతాప్,కోటి వీధి, శ్రీకాకుళం

## అప్పుల ఊబిలో రాష్ట్రం

కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు చేసిన అప్పు ఒక కోటి యాభై లక్షలకోట్లని కొన్నిగణాంకాలు చెబుతున్నాయి. రాష్ట్రాలు తక్కువ చేసాయా అంటే లేదనేచెప్పాలి ధనికరాష్ట్రంగా చెప్పబడుతున్న తెలంగాణరాష్ట్రం అప్పుఎనిమిది లక్షలకోట్లట. విభజన తరువాత అతి బీద రాష్ట్ర మయిన ఆంధ్రప్రదేశ్ అప్పులు దాదాపు పద్నాలుగులక్షల కోట్లట. ఈ అప్పులిచ్చిన రిజర్వుబ్యాంకుకు నెలనెలా వడ్డీలే కట్టుకుంటూపోతే అసలు తీరేదెప్పుడు? ఎప్పటికి తీరదు కాక తీరదు. ఆర్థికంగా అధమ స్థితిలో నున్న రాష్ట్రాన్ని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు దేశంలోనే ప్రథమ స్థానంలోకి తీసుకెళ్లడానికి అధికంగాశ్రమపడుతున్నారు. ఇతర రాష్ట్రాలుకూడా అప్పులఊబిలో కూరుకుపోయాయని తెలుస్తోంది. ఈ అప్పులముప్పు నుంచి తప్పించు కోవాలంటే ప్రథమంగా ఉచితాలను ఉపసంహరించి ఉపాధి మార్గాలను చూపాలి.

-ఎన్. రామలక్ష్మి ,సికింద్రాబాద్

## కుంభమేళాలో తొక్కిసలాట విషాదకరం

మహా కుంభమేళాలో తెల్లవారు జామున భక్తులు పోటెత్తడంతో జరిగిన తొక్కి సలాటలో దాదాపు 40 మంది ప్రాణాలు కోల్పోగా60మందికి పైగా గాయపడడం అత్యంతవిషాదకరం. మౌని అమావాస్య నాడు గంగానదిలో ప్రత్యేకించి త్రివేణి సంగమంలోని జలాలు అమృతంతో సమానంగా ఉంటాయనేది భక్తుల విశ్వాసం. ఈ సమయంలో పుణ్యస్నానమాచరిస్తే ఎన్నో జన్మల పుణ్యం లభిస్తుందనే నమ్మకంతో బుధవారం కుంభమేళాకు భక్తులు పోటెత్తారనీ తెలుస్తుంది. త్రివేణి సంగమం ప్రధాన ఘాట్ వద్దపుణ్యస్నానాలు చేసేందుకు వెళ్లగా కొందరు బారికేడ్లను దాటేందుకు ప్రయత్నించడం దాంతో అవి విరిగిపోయాయి. ఒక్కసారిగా తోపులాట చోటు చేసుకోవడంవల్ల పరిస్థితి చేయి దాటిపోవడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.

-కామిడి సతీశ్ రెడ్డి, జయశంకర్, భూపాలపల్లి జిల్లా

## అనాథులవుతున్న తల్లిదండ్రులు

నేడు మానవుని మనసులో మార్పులొచ్చి, మనవ సంబంధాల స్థానంలో ఆర్థికసంబంధాలు రావడంతో కన్నవారిని గౌరవించడం క్రమంగా తగ్గిపోయింది. పెద్దలకు గౌరవ మర్యాదలు దక్కడంలేదు. పెద్దలంటే గౌరవం,ప్రేమ ఈనాటి పిల్లలకు లేకుండా పోతోంది. డబ్బున్న వాళ్లు వృద్ధాశ్రమంలో చేర్పిస్తే, డబ్బులేని వాళ్లు అనాథాశ్రమంలో వదిలేసి, తమ బాధ్యత తీరిందని భావిస్తున్నారు. కనీసం వాళ్ల మనసు బాధపడకుండా చూసుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్


మనవి
ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# మన నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్-2 క్షేమం


## కక్ష్య పెంచడంలో ఇస్రోకు ఇబ్బందులు

## త్వరలోనే సరిదిద్దుతామన్న శాస్త్రవేత్తలు

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** భారత ప్రతిష్టాత్మక 100వ రాకెట్ జిఎస్‌ఎల్‌వి-ఎఫ్15 ద్వారా జనవరి 29న ప్రయోగించిన ఎన్‌విఎస్2 నావిగేషన్ ఉపగ్రహంలో సాంకేతిక లోపం ఇస్రోకు కొరకరాని కొయ్యగా మారింది. అయితే ప్రస్తుతానికి ఈ ఉపగ్రహం క్షేమంగా ఉన్నట్లు ఇస్రో ప్రకటించింది. ఉపగ్రహంలోని ప్రధానమయిన లిక్విడ్ అపోజి మోటార్ (ఎల్ఎఎం) ఇంజన్ మాత్రం ఉపయోగించలేని స్థితిలో ఉన్నట్లు చెబుతున్నారు. అందువలన ఇస్రో ఇప్పుడు దాని పెరిజిని కొద్దిగా పెంచడానికి ఉపగ్రహంలోని యాటిట్యూడ్ కంట్రోల్ సిస్టం క్రస్టర్లను ఉపయోగించాలని ప్రయత్నిస్తోంది. 200 కిలోమీటర్ల కంటే తక్కువ పెరిజి ఉన్న (భూమికి తక్కువ దూరం) ఏదయినా ఉపగ్రహం అస్థిర కక్ష్యలోనే ఉంటుందని, ప్రస్తుతానికి ఈ ఉపగ్రహం భూమికి 170 కిలోమీటర్ల దూరంలో కోడి గుడ్డు ఆకారంలో పరిభ్రమిస్తోందని తెలుస్తోంది. దీన్ని వృత్తాకార కక్ష్యలోకి మార్చడం ఇప్పుడు అత్యవసర పరిస్థితి. ఈ పెరిజిని 200 కిలోమీటర్ల కంటే కొంత ఎక్కువగా పెంచడానికి శాస్త్రవేత్తలు భూకేంద్రాల నుంచి ప్రయత్ని స్తున్నారు.



ప్రయోగానికి ముందు రాకెట్ హీట్ షీల్డ్ మధ్య ఎన్‌విఎస్2 ఉపగ్రహం




గత నెల 29న జిఎస్‌ఎల్‌వి-ఎఫ్15 రాకెట్ ద్వారా కక్ష్యలోకి ప్రవేశించిన ఎన్‌విఎస్-2

దాన్ని వృత్తాకార జిఎస్ఓ కక్ష్యలోకి చేర్చడం కొంత సందేహాస్పదంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ రైజింగ్ ఆపరేషన్ దీర్ఘ వృత్తాకార కక్ష్య నుంచి ముందుగా ఉద్దేశించిన ప్రకారం నావిగేషన్ ప్రయోజనాల కోసం ఇతర శాటిలైట్ల దగ్గర చేర్చడానికి ఇస్రో పరిష్కార మార్గాన్ని వెతుకున్నట్లు కూడా చెబుతున్నారు. జిఎస్ఎల్‌వి-ఎఫ్15 రాకెట్ నిర్దేశించిన కక్ష్యలోకి దూసుకెళ్లి నావిగేషన్ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టింది. జియో సింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ఈ ఉపగ్రహాన్ని విడిచిపెట్టింది. అన్ని ప్రయోగ వాహన దశలు సక్రమంగా పనిచేయడంతో పాటు ప్రయోగం ముగిసిన తర్వాత కూడా ఉపగ్రహంలోని సోలార్ ప్యానళ్లు విజయవంతంగా విచ్చుకున్నాయి. విద్యుత్ ఉత్పత్తితో పాటు గ్రౌండ్ స్టేషన్‌తో కమ్యూనికేషన్ ఏర్పాటు చేయబడింది. కక్ష్యను రైజింగ్ చేయడానికి సాధారణంగానే ఉపగ్రహాల్లో ఉండే క్రస్టర్లను మండిస్తారు. ఈ ఉపగ్రహంలోని ఆక్సిడైజర్‌ను అనుమతించే వాల్వులు తెరుచుకోకపోవడంతో ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్య దిశగా పెంచే కార్యక్రమాలు ఆశించిన రీతిలో జరగడం లేదు. అయితే ఇస్రో సోమవారం సాయంత్రం ఉపగ్రహ వ్యవస్థలు క్షేమంగా ఉన్నాయని, ఉపగ్రహం ప్రస్తుతం దీర్ఘ వృత్తాకార కక్ష్యలో ఉందని, నావిగేషన్ కోసం ఉపగ్రహాన్ని వినియోగించడానికి ప్రత్యామ్నాయ మిషన్ వ్యూహాలు రూపొందిస్తున్నట్లు ఇస్రో ప్రకటించింది.



# విద్యార్థులే టార్గెట్

## ఉచితాలను వల్లె వేస్తున్న ప్రధాన పార్టీలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3:** అసెంబ్లీ ఎన్నికలకు తేదీలు దగ్గరపడుతున్నకొద్దీ దేశ రాజధాని ఢిల్లీలో నాయకుల ప్రచారం హోరెత్తిస్తున్నారు. ఒకరిపై ఒకరు విమర్శలతో ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు మరింతపెంచారు. బిజెపి ఎక్కువగా ఆమ్ ఆద్మీపార్టీనే టార్గెట్‌చేస్తూ లిక్కర్ కుంభకోణం, విద్యారంగంపైనే విమర్శలు ఎక్కుపెడుతుంటే బిజెపి అధికారంలోకి వస్తే మొత్తం మురికవాడలను ధ్వంసం చేస్తుందని, తనకున్న మిత్రులకు మాత్రమే బిజెపి ఉపయుక్తంగా ఉంటుందని, ఢిల్లీప్రజలు గతంలో ఒకసారిచూసారని ఆతప్పులుమళ్లీచేయవద్దంటూ ఆప్ ప్రతి విమర్శలు చేస్తోంది. మరోపక్క కాంగ్రెస్ కూడా ఢిల్లీ అభివృద్ధిచెందాలంటే షీలాదీక్షిత్ హయాం నాటి పాలన రావాలని కాంగ్రెస్ వస్తే సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తుందంటూ ప్రచారాన్ని ముమ్మరంచేస్తున్నారు. ఇపుడు ఢిల్లీ ఓటర్లంతా కూడా బిజెపి ఆప్ కాంగ్రెస్ పార్టీలచుట్టూనే రాజకీయం నడుస్తోంది. అటు ప్రధానిమోడీతోపాటు ఇటు హోంమంత్రి అమిత్‌షాకూడా ఆప్ టార్గెట్‌గా ప్రచారం హోరెత్తిస్తున్నారు. ఇక్కడ డిప్యూటీ సీఎం పనిచేసిన వ్యక్తి పాట్‌పర్ నియోజకవర్గం ఎందుకు వదిలేసారో అడగండంటూ ధ్వజమెత్తారు. వాడవాడలా మద్యంషాపులు తెరిచారని, మందిరం, మసీదు, సిక్కు,జైనదేవాలయాలవద్ద మందిరాలను ఏర్పాటుచేసారని ఇందుకోసమా మీరు ఆప్‌ను ఎన్నుకున్నదంటూ ధ్వజమెత్తారు. లిక్కర్ అక్రమాలవల్లనే సిసోడియా, కేజ్రీవాల్‌లు ఇద్దరూ జైలు ఊచలు లెక్కపెట్టారని ఆరోపించారు. ప్రధానిమోడీ అయితే ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం చిన్నపిల్లలు అంటే విద్యార్థులు పదోతరగతికి మించి వెళ్లకూడదన్న లక్ష్యంత ఉన్నట్లుగా కనిపిస్తోందని, పాస్ గ్యారంటీ ఉన్నవారిని మాత్రమే ఆప్ అనుమతిస్తున్నట్లు తనకు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఫలితాలు తక్కువ వస్తే వారి ప్రతిష్ట దెబ్బతింటుందన్న భయంతో ఇలా పరిమితులు విధించి విద్యార్థుల భవిష్యత్తును కాలరాస్తున్నాయని ప్రధానిఆరోపించారు. జంగ్‌పుర నియోజకవర్గంలో అమిత్‌షా మాట్లాడుతూ డిప్యూటీసీఎం ఇక్కడకు వచ్చారని ఆయన పాట్‌పర్‌గంజ్ ఎందుకు వదిలేసారో అందరికీ తెలుసునని అన్నారు. ఈ విమర్శల దాడితో పాటు మూడు పార్టీలుకూడా విద్యార్థులనే టార్గెట్ చేస్తున్నాయి. కొత్త ఓటర్లు చేరి మొదటిసారి ఓటుహక్కు వినియోగించుకునే వారు కూడా సంఖ్యాపరంగా ఎక్కువ మంది రావడంతో పార్టీలన్నీ వారికి చేరువయ్యేందుకు హామీలు కుమ్మరిస్తున్నాయి. మెట్రోలో రాయితీలు, ఆర్టీసీ బస్సుల్లోఉచిత ప్రయాణం, చదువులో వారికి ఆర్థికసాయం ఉపకార వేతనాలు ఎక్కువ మొత్తం అందిస్తామంటూ తాయిలాలతో ఓటర్లపై మమకారం కురిపిస్తున్నాయి. పోలింగ్‌కు ముందు 48గంటలకల్లా ప్రచారం సమాప్తంచేయాల్సి రావడంతో సోమవారం ప్రచారాన్ని రాజకీయ పార్టీలు మరింతగా ఉధృతంచేసాయి. ఢిల్లీ వీధుల్లో ఆప్, కాంగ్రెస్, బిజెపి జెండాలే ఎక్కడ చూసినా దర్శనమిస్తున్నాయి.

# అదో అతివాద మూర్ఖుల నేర సంస్థ




## యుఎస్ ఎయిడ్‌పై డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మండిపాటు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 3:** యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ (యుఎస్ ఎఐడి)పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ తీవ్ర విమర్శలు చేశారు. అదో నేర సంస్థ అని మస్క్ దుయ్యబట్టగా.. దానిని రాడికల్ మూర్ఖులు నడుపుతున్నారని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి వారిని తొలగించి, సంస్థ భవిష్యత్ కార్యాచరణపై తాను నిర్ణయం తీసుకుంటానని అధ్యక్షుడు వెల్లడించారు. అమెరికా ప్రజలు చెల్లిస్తున్న పన్నులతో యుఎస్ఎయిడ్ విదేశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం చేస్తుంటి.. వారు ఆ డబ్బుతో కొవిడ్ వంటి ప్రమాదకర వ్యాధులను పుట్టించడానికి పరిశోధనలు చేస్తున్నారని మస్క్ ఆరోపించారు. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన వెంటనే విదేశాలకు అమెరికా అందించే అన్నిరకాల సాయాన్ని 90రోజులపాటు సస్పెండ్ చేస్తూ కార్యనిర్వాహక ఆదేశాలపై సంతకం చేసిన విషయం తెలిసిందే. విదేశాలకు అందించే సాయం అమెరికా విధానాలకు అనుగుణంగా ఉందా? లేదా? అనేది వారు సమీక్షిస్తున్న నేపథ్యంలో యుఎస్ఎయిడ్ పనితీరుపై వారు విమర్శలు గుపించడం ప్రాధాన్యం సంతరించుకుంది. వృథా ఖర్చులను తగ్గించడం, ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులే లక్ష్యంగా ఏర్పడిన డోజ్ విభాగానికి.. వేతనాలకు సంబంధించిన ట్రెజరీ యాక్సెస్ విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే యుఎస్ఎయిడ్‌కు ప్రభుత్వం నుంచి అందే నిధులపై కత్తెర వేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు దీనిని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కిందకు తీసుకురావాలని ట్రంప్ భావిస్తున్నట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. కాగా టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌ను ప్రభుత్వానికి సంబంధించి అన్ని విషయాల్లో భాగం చేయడాన్ని డెమోక్రటిక్ సెనెటర్ క్రిస్ మర్ఫీ ఖండించారు. దేశ రహస్య సమాచారాన్ని మస్క్‌చేతిలో పెట్టడం, డోజ్‌కు ఎక్కువ హక్కులు ఇవ్వడం వల్ల జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**అది 'వన్‌వే స్ట్రీట్' వంటిది..** కెనడాపై 25 శాతం సుంకాలు విధిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమర్థించుకున్నారు. అమెరికా విషయంలో చాలా యేళ్లుగా కెనడా దారుణంగా ప్రవర్తిస్తోందని అన్నారు. 'మా బ్యాంకులను వారు అనుమతించలేదు. వ్యవసాయ ఉత్పత్తులనూ అనుమత్తించలేదు. కానీ మేం మాత్రం కెనడా నుంచి అన్నీ అనుమతించాం. ఇది వన్ వే స్ట్రీట్‌లా ఉంది' అని ట్రంప్ మండిపడ్డారు. తాము ప్రతి యేడాది కెనడాకు 200 బిలియన్ డాలర్ల రాయితీ ఇస్తున్నామని.. అయినా దీనివల్ల తమ దేశానికి ఎటువంటి లాభం ఉండట్లేదని పేర్కొన్నారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.



## బ్లాక్ మెయిల్ తట్టుకోలేక శృంగారానికి పిలిచి హత్య!

**బరేలి(యుపి),ఫిబ్రవరి 3:** తనను తరచూ బ్లాక్ మెయిల్ చేస్తూ వేధింపులను భరించలేని 32 యేళ్ల మహిళ ఆతడితో శృంగారంలో పాల్గొంటూనే ఊపిరాడకుండా చేసి హత్య చేసింది. ఈ సంఘటన యుపిలోని బరేలిలో సంచలనం కలిగించింది. తనను తరచూ కోరికలు తీర్చాలంటూ వేధిస్తూ రాసాగాడని, రానురాను ఆతని వేధింపులు పెరిగిపోయని ఇక ఆతడని మట్టుబెట్టే లక్ష్యంతోనే ఈ మహిళ ఆతడని తనతో గడపేందుకు ఆహ్వానించి ఆసమయంలోనే ఆతడికి ఊపిరాడకుండాచేసి చంపేసింది. జరిజర్డోసీ కళాకారుడిగా ఇక్బాల్ తరచూ తన గ్రామానికి వచ్చేవాడని ఆతడితో పరిచయం పెరిగి మొబైల్ నంబర్లు ఇచ్చిపుచ్చుకోవడం తరచూ మాట్లాడుకోవడం జరిగేదని వివరించింది. ఒకరోజు తనుంటున్న నివాసానికి రావాలని కోరాడని అక్కడే ఇక్బాల్ తనకోరిక తీర్చాలంటూ బలవంతపెట్టాని లేనిపక్షంలో పరిస్థితులు తీవ్రంగా ఉంటాయంటూ హెచ్చరించి నా భర్తకు చెపుతానని బ్లాక్‌మెయిల్ చేసేవాడన్నారు. ఇక్బాల్ తన కాల్ రికార్డింగ్ మొత్తం భర్తకు ఇస్తానని బెదిరించేవాడని ఆమె పోలీసులకు వివరించింది. తనకు చిన్న పిల్లలు కూడా ఉన్నారని తాను భయంతో దూరం జరిగినా వెంటపడి వేధించాడని, దీనితో విసిగిపోయి ఈచర్యకు పాల్పడినట్లు తెలిపింది. ఇక్బాల్ తన భార్యను ఆమె తల్లితండ్రుల ఇంటివద్ద వదిలిపెట్టి వచ్చి తనను కలవాలని వచ్చాడని వివరించింది. అంతేకాకుండా ఇక్బాల్ తన భర్తకు రెండు మాత్రలు ఇచ్చి నిద్రపోయేలా చేసాడని, రాత్రి ఎనిమిది గంటలకు తనభర్తకు టీ ఇచ్చానని, ఈ మాత్రలను టీకప్‌లో వేసి ఇచ్చానని ఫోన్ చూస్తూనే నిద్రలోకి వెళ్లాడని, రాత్రి 11.40 గంటలకు ఇక్బాల్‌కు ఫోన్‌చేసి రమ్మని పిలిచానని, తాను ఒక్కడే ఉన్నాను రమ్మని చెప్పాడని, ఆతడిని చంపాలన్న లక్ష్యంతోనే ఆతడి ఇంటికి వెళ్లానన్నారు. ఆతడి రెండు చేతులు పట్టుకుని ఛాతిపై కూర్చుని ఆతడి నోరు,ముక్కుమూసి అదిమిపట్టానని, చనిపోయాడని నిర్ధారించుకున్న తర్వాత ఆతడి శరీరాన్ని మెట్ల మీదికి లాగిపడేసి ఇంటికి వచ్చేసానన్నారు. ఆతడి బ్లాక్‌మెయిలింగ్, వేధిం పులకు ఇదే సరైన చర్య అని వేరే దారిలేక ఇలా చేసానని చెపింది. పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇక్బాల్ మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపించామని తెలిపారు.

# తొక్కిసలాటలో వెయ్యిమంది చనిపోయారు!

## యుపి మహాకుంభ్ ఘటనపై రాజ్యసభలో ప్రతిపక్షనేత ఖర్గే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** మహాకుంభ్‌మేళాలో జరిగిన తొక్కిసలాటలో వాస్తవాలను యుపి ప్రభుత్వం తొక్కిపెడుతోందని, వెయ్యిమందికిపైగా చనిపోయినట్లు మావద్ద సమాచారం ఉందని రాజ్యసభాపక్ష కాంగ్రెస్‌నేత ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఆరోపించారు. యుపి ప్రభుత్వం మాత్రం 30 మంది చనిపోయారని, మరో 60 మంది గాయపడినట్లు ప్రకటించిందని వాస్తవానికి అంచనాలకు మించి చనిపోయినట్లు తెలుస్తోందని యుపి ప్రభుత్వం దాచిపెడుతోందని ఖర్గే ఆరోపించారు. రాజ్యసభలో శనివారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపైజరిగిన చర్చను ప్రారంభించిన ఖర్గే ముందుయుపి తొక్కిసలాటపై చర్చించాలని పట్టుబట్టారు. మౌని అమావాస్యరోజున మహాకుంభ్‌నగర్‌లో చనిపోయినవారికి నా ప్రగాఢ సంతాపం ప్రకటిస్తున్నానని కాని ప్రభుత్వ లెక్కలతో ఏకీభవించనని వెయ్యిమందికిపైగా చనిపోయినట్లు తెలుస్తోందని అన్నారు. ఎవరినో విమర్శించేందుకు తాను వెయ్యి సంఖ్యను చెప్పడంలేదని అయితే వాస్తవిక సమాచారాన్ని ఇప్పటికైనా అందించాలనే తాను కోరుతున్నట్లు చెప్పారు. తాను చెప్పింది తప్పని భావిస్తే క్షమించాలని కోరారు. దీనితో అధికారపార్టీ సభ్యులనుంచి తీవ్ర నిరసన వ్యక్తం అయింది. ప్రతిపక్షనేతసభలో వేలసంఖ్యలో చనిపోయారని చెపుతున్నారని విపక్షనేతగా ఆయన చెప్పింది అత్యంత విలువలతో కూడి ఉంటుందని ఇపుడు మీరు చెప్పిన సంఖ్య అందరినీ ఆశ్చర్యపరుస్తోందని ఛైర్మన్ దన్‌కడ్ అన్నారు. కేంద్రం, యుపి ప్రభుత్వం మహాకుంభ్‌లో ఎలాంటి సంఘటనలు జరక్కుండా భద్రతాచర్యలు తీసుకోవడంలో అశ్రద్ధ చూపించాయని ఘోరంగా విఫలం అయ్యాయని ఖర్గేతోపాటు వివిధ విపక్ష పార్టీలనాయకులు ఆరోపించారు. సోమవారం వసంతపంచమి సందర్భంగా లక్షలాదిమంది భక్తులు త్రివేణి సంగమంలో స్నానాలుచేసారని మహాకుంభ్‌లో మూడో అమృత్‌స్నాన్‌సందర్భంగా కోట్లాది భక్తులు తరలివచ్చినట్లు సభ్యులు వెల్లడించారు. మూడుకోట్లమందికిపైగా పవిత్ర స్నానాలు చేసినట్లు యుపి ప్రభుత్వం ప్రకటించింది. 270 మంది ట్రైనీ ఐపిఎస్ అధికారులు, 77 మంది మహిళా అధికారులు ప్రయాగరాజ్‌లో నియమించామని విఐపిల రాకను కట్టడి చేసామని అన్నారు. ఏఘాట్‌లో అయినా సరే పవిత్రస్నానం చేయవచ్చని భక్తులకు హితబోధ చేస్తున్నట్లు యుపి ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది.అయితే రాజ్యసభలో ఖర్గే చేసిన వ్యాఖ్యలకు విపక్ష నేతలు కూడా తోడు కావడంతో అధికారపక్ష సభ్యులు అడ్డుకున్నారు.



# సోనియాపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కించపరిచేవిధంగా వ్యాఖ్యలు చేసారని పేర్కొంటూ బిజెపికి చెందిన కొందరు ఎంపిల బృందం ఎంపి సోనియాగాంధీపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా పార్లమెంటుఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రసంగించిన సంగతి తెలిసిందే. తర్వాత పార్లమెంటు బయట ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రపతి తన ప్రసంగంతో అలిసిపోయినట్లుగా కనిపించారని వ్యాఖ్యలు చేసారు. దేశ అత్యున్నత వ్యవస్థను సోనియా కించపరిచారంటూ బిజెపిఎంపిలు సోమవారం ఆమెపై నోటీసులు జారీచేసారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో కించపరిచవిధంగా దేశ ప్రథమ మహిళపై వ్యాఖ్యలు చేసారని, అందువల్ల ఆమెపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు ఎంపిలు వెల్లడించారు. దేశ రాష్ట్రపతి అత్యున్నత పదవిని అవమానించడంతోపాటు అత్యున్నత రాజ్యాంగ వ్యవస్థను సైతం అగౌరవ పరిచినట్లుగా భావిస్తున్నట్లు బిజెపి ఎంపిలు సభా ఛైర్మన్ జగదీప్‌ధన్‌ఖడ్‌కు చెప్పారు. ఇలాంటి వ్యాఖ్యలు సీనియర్ నాయకురాలు గతంలో యుపిఎ ఛైర్‌పర్సన్‌గా చేసిన విశేషానుభవం ఉన్ననేత చేయడం తగదని కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి ఎంపిలు రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్‌కు లేఖరాసారు. సోనియా చేసిన వ్యాఖ్యలు పార్లమెంటరీప్రజాస్వామ్యానికి ఎంతమాత్రం తగవని అన్నారు. పార్లమెంటరీ నైతిక విలువలు, నియమావళి కూడా సభ్యులు ఎవ్వరూ కూడా ఇతర సభ్యులపైనా ఇలాంటి అభ్యంతరకర వ్యాఖ్యలు చేయకూడదని సూచిస్తున్నాయన్నారు. ఈ వ్యాఖ్యలు ఒక ఆదివాసి మహిళపట్ల ఆమెకున్న వైఖరిని స్పష్టంచేస్తున్నదని గిరిజన వ్యతిరేక వైఖరితోనే ఈ వ్యాఖ్యలుచేసారని,నిరుపేద గిరిజనులపై ఆపార్టీకి, ఆపార్టీ సీనియర్ నేతకున్న ధోరణి తేటతెల్లంచేస్తుందని అన్నారు. శుక్రవారం పార్లమెంటులో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రసంగించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రపతి చూడటానికి బాగా అలిసి పోయినట్లు కనిపిస్తున్నారని ఎక్కువసేపు మాట్లాడలేక పోయినట్లు తెలుస్తోందని అన్నారు. వెనువెంటనే రాష్ట్రపతి కార్యాలయం కూడా స్పందించింది. ఇలాంటి వ్యాఖ్యలు దురదృష్టకరమని వ్యాఖ్యానించింది. రాష్ట్రపతి ఆరోగ్యంపై ఆందోళన వలదని ఆమె కార్యాలయం స్పష్టం చేసింది. సోనియా వ్యాఖ్యలను ప్రధానిమోడీ, బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా తదితరులు తీవ్రంగా వ్యతిరేకించారు. అనేక మంది సీనియర్ బిజెపి నేతలు కూడా సోనియా వ్యాఖ్యలు నిరాకరించారు. సోనియాపై బిజెపి నేతలుచేసిన వ్యాఖ్యలను ఆమె కుమార్తె వాయనాడు ఎంపి ప్రియాంకగాంధీ వాద్రా ఖండించారు. రాష్ట్రపతి ముర్ము అంటే తన తల్లి సోనియాకు ఎంతో గౌరవమని ఆమె వ్యాఖ్యలను వక్రీకరించి బిజెపి నేతలు విమర్శిస్తున్నారని ప్రత్యారోపణలు చేసారు. తన మాతృమూర్తికి ఇపుడు 78 ఏళ్ల వయసు అని రాష్ట్రపతి అన్నా ఆమె కార్యాలయం అన్నా అత్యున్నత గౌరవం ఉందన్నారు.

## గ్రామీ వేడుకల్లో దుస్తుల్లేకుండా ఫొటోలకు ఫోజులిచ్చిన ర్యాపర్ భార్య


**వాషింగ్టన్, ఫిబ్రవరి 3:** సంగీత రంగంలో ఎంతో ప్రతిష్మాత్మకంగా భావించే గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరుగుతోంది. లాస్ ఏంజెల్స్ వేదికగా జరుగుతున్న ఈ వేడుకకు ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న గాయనీ గాయకులు, మ్యూజిక్ డైరెక్టర్లు హాజరై సందడి చేస్తున్నారు. రెడ్ కార్పెట్‌పై నడుస్తూ ఫొటోలకు ఫోజులిస్తూ ఆకట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలో వేడుకల్లో షాకింగ్ ఘటన ఒకటి చోటుచేసుకుంది. అమెరికన్ ర్యాప్ సింగర్ భార్య ఫొటో షూట్‌లో దుస్తులు తీసేయడం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది. ఆమె చేసిన పనికి అక్కడున్న వారంతా ఒక్కసారిగా అవాక్కయ్యారు.

గ్రామీ వేడుకలకు అమెరికన్ ర్యాపర్ కాన్యే వెస్ట్ 2025లో బెస్ట్ ర్యాప్‌సాంగ్‌కు నామినేట్ అయ్యాడు. ఈసందర్భంగా ఫంక్షన్‌కు తన భార్య, మోడల్ బియాంకా సెన్సోరీతో కలిసి వచ్చారు. అవార్డు ఫంక్షన్‌లోకి రాగానే రెడ్ కార్పెట్‌పై నడుస్తూ వెళ్లారు. ఇంతలో బియాంకా ఉన్నట్టుండి తన దుస్తులు తీసేసీ న్యూడ్‌గా ఫొటోలకు ఫోజులిచ్చారు. దీంతో అక్కడున్న వారంత షాక్ అయ్యారు. నిర్వాహకులు వెంటనే ఆ జంటను అక్కడి నుంచి బయటకు పంపించేశారు. అయితే, బియాంక ఎందుకు అలా ప్రవర్తించారో తెలియరాలేదు.

# ప్రచారం సమాప్తం: ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం

## పోలింగ్‌కు సిద్ధం చేస్తున్న ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3:** ఢిల్లీఅసెంబ్లీ ఎన్నికలతోపాటు యూపి, తమిళనాడుల్లోని ఒక్కో అసెంబ్లీ స్థానంలో ఉప ఎన్నికలకు సంబంధించిన పోలింగ్‌ను ఈనెల 5వ తేదీ నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ పోలింగ్‌కుముందు ఢిల్లీ ఎన్నికలపై ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను వెల్లడించకూడదని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీచేసింది. ఎగ్జిట్‌పోల్స్, పోలింగ్‌కు ముందు సర్వేలపై ఎన్నికలసంఘం పూర్తినిషేధం ప్రకటించి నోటిఫికేషన్ జారీచేసింది. ఫిబ్రవరి ఐదున ఉదయం ఏడు గంటలనుంచి సాయంత్రం 6.30 గంటలవరకూ ఎగ్జిట్‌పోల్స్ ప్రచురణ చేయకూడదని ప్రసారం చేయకూడదని నోటిఫికేషన్‌లో పేర్కొంది. అలాగే పోలింగ్‌ముగింపుసమయానికి 48 గంటల ముందు ఎలాంటి వార్తలు వెల్లడించకూడదని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతోపాటు యుపిలోని మిల్కిపూర్ అసెంబ్లీ స్థానం, తమిళనాడులోని ఈరోడ్ అసెంబ్లీ స్థానానికి ఈనెల ఐదున పోలింగ్ జరగనున్నది. ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ జరుగుతున్న సంగతి తెలిసిందే. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ పూర్తిమెజార్టీతోగెలిచింది. 70 సీట్లలో 2015లో 67 స్థానాలను గెలుచుకోగా, బిజెపికేవలం మూడుసీట్లకే పరిమితం అయింది. కాంగ్రెస్ అసలు ఖాతాయే తెరవలేదు. 2020లో కూడా ఆప్ తనహవా కొనసాగించింది. ఆ పార్టీ 62 స్థానాలు గెలుచుకోగా బిజెపి మిగిలిన 8 స్థానాలు దక్కించుకుంది. వరుసగా రెండోసారి కూడా కాంగ్రెస్‌కు రిక్తహస్తమే మిగిలింది. ఇదిలా ఉంటే ఐదో తేదీ జరిగిన పోలింగ్‌కు సంబంధించి ప్రచారం సోమవారం సాయంత్రంతో ముగిసింది. చివరిరోజు రాజకీయ పార్టీల అధినేతలంతా కూడా ఢిల్లీలోని నియోజకవర్గాల్లో తమతమ ప్రచారంతో హోరెత్తించారు. ప్రధాని మోడీ సైతం విద్యార్థులతో గ్రూప్ ముచ్చట్లు నిర్వహించి ఆప్‌పై విమర్శలు సంధించారు. ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీలన్నీ ఆమ్ ఆద్మీపార్టీనే టార్గెట్ చేసుకుని తమతమ ప్రచారాన్ని నిర్వహించాయి. కాగా ఢిల్లీ ఎన్నికలకోసం మొత్తం 42వేల మంది పోలిస్ సిబ్బందిని నియమించారు. 150 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలు, 70 కంపెనీలు పదిరాష్ట్రాలనుంచి ఆర్మీ బలగాలను నియమిస్తున్నారు. పోలీసులు 43 మేజర్, 100కు పైగా చిన్న సరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసారు. పొరుగు రాష్ట్రాలపైనా నిఘా పెంచారు. సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచారు. క్రైమ్ స్పెషల్ సిపి దేవేష్ చంద్ర శ్రీవాస్తవ మాట్లాడుతూ మద్యం, నగదును పెద్దమొత్తంలో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మూడువేల పోలింగ్‌కేంద్రాలు సమస్యాత్మకమైనవి ఉన్నాయని ఆయన అన్నారు. 196 కిలోల డ్రగ్స్, 78 కోట్ల నగదు, 1008 లీటర్ల అక్రమ మద్యం జప్తుచేసినట్లు తెలిపారు. ఢిల్లీ పోలీస్ కమిషనర్ సంజయ్ అరోరా పొరుగురాష్ట్రాలతో కూడా కలిపి సంయుక్త కార్యాచరణ సమావేశం నిర్వహించారు. మొత్తం 600కిపైగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేసారు. నాన్‌బెయిలబుల్ వారంట్లు పెండింగ్‌లో ఉన్న 30 వేలమందిపై ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేసామన్నారు. 85శాతం పెండింగ్ వారంట్లు కూడా క్లియర్ చేస్తామన్నారు.




## బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆసుపత్రిలో చేరిన అయోధ్య రామాలయ పూజారి

**లక్నో, ఫిబ్రవరి 3:** అయోధ్య రామాలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్రదాస్ (85) ఆరోగ్యం విషమంగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆయనకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో లక్నోలోని ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు. సత్యేంద్రదాస్ మధుమేహం, బిపితో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆయన పరిస్థితి విషమంగాఉన్నట్లు పేర్కొన్నారు. తాము అందిస్తున్న వైద్యానికి ఆయన స్పంది స్తున్నారని వైద్యులు తెలిపారు. 1992 డిసెంబర్ 6న బాబ్రీ మసీదు కూల్చివేసిన సమయంలోనూ సత్యేంద్రదాస్ తాత్కాలిక రామమందిరానికి పూజారిగా ఉన్నారు. 20ఏళ్ల వయసులో నిర్వాణి అఖాడాలో చేరి ఆధ్యాత్మిక దీక్ష తీసు కున్నారు. అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం, బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట సమ యంలో ముఖ్య పాత్ర పోషించారు. ప్రస్తుతం రామాలయ ప్రధాన పూజారిగా కొనసాగుతున్నారు.



# గందరగోళం మధ్య ప్రారంభమైన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు!

## సిజిజి, ఇంటర్ బోర్డు మధ్య సమన్వయ లోపం

### 4 విడతల్లో కొనసాగనున్న పరీక్షలు

### 2008 కేంద్రాలు ఏర్పాటు చేసిన ఇంటర్ బోర్డు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం నుంచి ప్రారం భమైన ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు గందరగోళంగా మొదలయ్యాయి. విద్యార్థులకు ఒక దగ్గర ప్రాక్టికల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి.. ఎక్స్‌టర్నల్‌కి మరోచోట సెంటర్‌ను వేశారు. ఇంటర్ బోర్డు, సీజీజీ మధ్య సమన్వయ లోపంతో మొదటి రోజు ప్రాక్టికల్ పరీక్షలు గందరగోళంగా ప్రారం భమయ్యాయి. అయితే ఇంటర్ విద్యార్థులకు మొదటి రోజు ప్రాక్టికల్ పరీక్షలు జరిగిన నేపథ్యంలో.. ఎక్స్‌టర్నల్స్‌గా నియమించబడిన లెక్చరర్లకి ఒక కాలేజీలో పరీక్షల నిర్వహణ కోసం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని మిక్స్‌డ్ అక్యూపెన్సీ కాలేజీలకు ఫైర్ ఎన్‌వోసీ లేకుండానే ప్రభుత్వం అనుమతించిన నేపథ్యంలో వాటిలో కూడా కొన్ని కాలేజీలకు ప్రాక్టికల్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదట నిర్ణయించిన సమయంలో మిక్స్‌డ్ అక్యూపెన్సీ కాలేజీలకు సెంటర్లు లేకపోవడంతో.. ఆయా కాలేజీల విద్యార్థులకు ఇతర కాలేజీల్లో ప్రాక్టికల్ సెంటర్లను వేశారు.. కానీ ప్రభుత్వ అనుమతి తరువాత ఆయా కాలేజీలకి అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ఆ కాలేజీల విద్యార్థులు బయటికి వెళ్లాల్సిన అవసరం లేకుండా అదే కాలేజీలో ప్రాక్టికల్ పరీక్షలకు హాజరయ్యారు.

మొదట వీరికి ఇతర కాలేజీలో సెంటర్ వేసిన నేపథ్యంలో వారి కోసం ఎక్స్‌టర్నల్‌గా నియమితులైన లెక్చరర్లు విద్యార్థుల కోసం ఎదురు చూశారు. పరీక్ష టైం వరకు వారు రాకపోవడంతో.. విషయం తెలుసుకోగా.. జరిగిన విషయాన్ని బోర్డు అధికారులు చెప్పారు. దీంతో ఎక్స్‌టర్నల్ ఎగ్జామ్ సెంటర్ నుంచి వెళ్లి పోయారు. మరికొన్ని చోట్ల మధ్యాహ్నం ప్రాక్టికల్ పరీక్షల్లో కొంత సేపు సర్వర్ సమస్య కావడంతో పరీక్షలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. పరీక్ష కేంద్రాలు ముందుగానే ఫైనల్ అయితే ఇటువంటి సమస్య తలెత్తేది కాదని సంబంధిత లెక్చరర్లు చెబుతున్నారు. సోమవారం నుంచి ప్రారంభమైన ప్రాక్టికల్ పరీక్షలు నాలుగు స్పెల్స్‌లో కొనసాగుతూ 22 వరకు కొనసాగనున్నాయి. మొదటి స్పెల్ ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు, సెకండ్ స్పెల్ ఫిబ్రవరి 8 నుంచి 12 వరకు, మూడో స్పెల్ ఫిబ్రవరి 13 నుంచి 17 వరకు చివరగా నాలుగో స్పెల్ ఫిబ్రవరి 18 నుంచి 22 వరకు కొనసాగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాక్టికల్ పరీక్షలకు 4,29,052 మంది హాజరు కానున్నారు.

పరీక్షల కోస రాష్ట్ర వ్యాప్తంగా 2008 కేంద్రాలను ఇంటర్ బోర్డు ఏర్పాటు చేసింది. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఒక సెషన్.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు మరో సెషన్ నిర్వహించనున్నారు. సెకండియర్ ప్రాక్టికల్ పరీక్షలకు 1812 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఒకేషనల్ విద్యార్థుల కోసం 463 కేంద్రాలను ఏర్పాటు చేశారు. 3,33,052 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కానుండగా.. 95,247 మంది ఒకేషనల్ విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకానున్నారు.

# మహిళల సుస్థిర భవిష్యత్తు ప్రభుత్వం లక్ష్యం



సోమవారం వి హబ్ (ఉమెన్ ఎంట్రప్రెన్యూర్స్ హబ్)ను సందర్శించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఐటి, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, పరిశ్రమల, వాణిజ్య శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

### మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధిలో తెలంగాణ ముందంజ : మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** మహిళా సాధికారత సమాజ అభివృద్ధికి చాలా ముఖ్యమైనదని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. సోమవారం మహిళా పారిశ్రామికవేత్తల సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం స్థాపించిన ప్రాముఖ్యమైన సంస్థ వి హబ్‌ను (వుమెన్ ఎంట్రప్రెన్యూర్స్ హబ్), తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఐటి, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, పరిశ్రమల, వాణిజ్య శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ మహిళా సాధికారత లేకుండా స్థిరమైన భవిష్యత్తును ఊహించలేము అన్నారు. సమాన అవకాశాలు కల్పించేందుకు, మహిళలకు సుస్థిర భవిష్యత్తును అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది. మహిళా పారిశ్రామికవేత్తలు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ప్రాముఖ్యమైన భాగస్వాములు అని గవర్నర్ అన్నారు. ఐటీ, పరిశ్రమ, వాణిజ్యశాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిం చారు. 'మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధిలో తెలంగాణ ముందంజలో ఉంది. మహిళా శక్తి, మహాలక్ష్మి పథకాలు, స్కిల్ యూనివర్సిటీ ద్వారా మహిళలకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు, వారి ఆలోచనలను విజయవంతమైన వ్యాపారాలుగా మార్చుకునేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల నుండి వచ్చిన మహిళలకు మరింత ప్రోత్సాహం అందించడం మా ప్రాధాన్యత అని అన్నారు.

మహిళా పారిశ్రా మికవేత్తల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని చెప్పడానికి ఈ సందర్శన సూచిస్తుంది. మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధిని ప్రోత్సహించే సమగ్ర వ్యవస్థను రూపొం దించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషికి ఇది మరో మైలురాయి అన్నారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా వ్యాపారవేత్తల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి వి హబ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అవసరమైన వనరులను అందించడంతో పాటు, మహిళలందరికీ వ్యాపా రాన్ని అభివృద్ధి చేసుకునే సమగ్ర అవకాశాలను అందించేందుకు ఈ సంస్థ కృషి చేస్తోందన్నారు. వి హబ్ సిఈఓ సీతా పల్లచోల్లా మాట్లాడుతూ భారతదేశంలో మహిళా పారిశ్రామికవేత్తల కోసం రాష్ట్ర ప్రభుత్వం స్థాపించిన మొట్టమొదటి సంస్థగా, మేము మా బాధ్యతను చాలా ప్రాముఖ్యంగా చూస్తామన్నారు. పట్టణ ప్రాంతాల్లోనే కాదు, తెలంగాణలోని మారుమూల గ్రామీణ ప్రాంతాల వరకు మా సేవలు అందాల్సిందేనని, ఇది మా అన్నారు. ఈ సందర్భంగా గవర్నర్, మంత్రి మహిళా పారిశ్రామికవేత్తలతో పరస్పర చర్చలు జరిపి, వారి వ్యాపారాభివృద్ధికి అవసరమైన మద్దతు అందించేందుకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు. వి హబ్ మహిళా పారిశ్రామికవేత్తలకు మెంటార్షిప్, క్రెడిట్ లింకేజీ సహాయంతో పాటు మార్కెట్ అనుసంధానం, టెక్నాలజీ వనరులను అందించేందుకు నిరంతరం కృషి చేస్తుంది. ఈ సందర్శన రాష్ట్రంలో మహిళా పారిశ్రామికవేత్తల ప్రోత్సాహానికి ప్రభుత్వం ఎంత ప్రాముఖ్యత ఇస్తుందో తెలియజేస్తుందన్నారు.

# చిత్తశుద్ధి ఉంటే కెసిఆర్ సభకు రావాలి

## బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 3:** కులగణన సర్వేపై బిఆర్‌ఎస్ పార్టీ విమర్శలు చేస్తున్న నేపథ్యంలో.. బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించామని తెలిపారు. కులగణన నివేదికను ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీకి అందించారని, పలు అంశాలు చర్చించి కేబినెట్ నిర్ణయం తీసుకుంటుందన్నారు. తాము ఎన్నికల ముందు చెప్పినట్లుగానే అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే పూర్తి చేసిందని, ఇప్పటికీ వివరాలు ఇవ్వనివారు ఎవరైనా ఉంటే వివరాలు అందించవచ్చని మంత్రి పొన్నం సూచించారు. ప్రధాన రాజకీయ పార్టీల పెద్దనేతలు కూడా సర్వేకు వివరాలు ఇవ్వలేదని, కవిత ఒక్కరే సర్వే బృందానికి వివరాలన్నీ అందించారన్నారు. బీసీలకు న్యాయం జరిగే సమయం వచ్చిందని, దానిని ఎవరు అడ్డుకోవాలని చూసినా ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్య క్రమానికి అడ్డుపడే శక్తులు ఉంటే వారిని అడ్డుకొని ముందుకు పోవాలని కోరుతున్నట్లు మంత్రి పొన్నం సూచిం చారు. అన్ని జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ శ్రేణులు, బీసీ సంఘాలు ప్రభుత్వానికి ధన్య వాదాలు చెబుతూ అభినందిస్తూ సంబరాలు చేయాలని మంత్రి పొన్నం పిలుపునిచ్చారు. నాడు ప్రభుత్వ ఉద్యోగులు సర్వేల కోసం వస్తే దాడులు చేసి అవమానించారన్నారు. నేడు అదే సర్వే విజయవంతం కావడంతో సైలెంట్ అయ్యారన్నారు. గతంలో మాదిరిగా సర్వేకు సం బంధించిన అన్ని వివరాలను ఫ్రిజ్ లో పెట్టే రకం తాము కాదని, తప్పనిసరిగా అన్ని వివరాలను సమాజం ముందు ఉంచుతామన్నారు. ఇంకా సర్వేపై ఎవరికైనా అనుమానాలు ఉంటే తక్షణం ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, వివరాలు ఇవ్వనివారు ఎందుకు ఇవ్వలేదో కవిత ప్రశ్నించాలని మంత్రి అన్నారు. ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ రావాలని, తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. అందుకు ప్రత్యేక ఆహ్వానం




ఆయనకేమీ అందజేయమని మంత్రి అన్నారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ అసెంబ్లీకి హాజరవుతారని.. లేకుంటే వేరేలా ప్రజలు అర్థం చేసుకుంటారన్నారు. సర్వే గురించి సర్వేకు సహకరించని వారు కూడా మాట్లాడడం అర్థరహితంగా ఉందని, రాష్ట్రంలో 96.9 సర్వే పూర్తిగా జరిగిందన్నారు.

## టాలీవుడ్ నిర్మాత కెపి చౌదరి గోవాలో ఆత్మహత్య

**హైదరాబాద్, ఫిబ్రవరి, 3, ప్రభాతవార్త:** టాలీవుడ్ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ సుంకర కృష్ణప్రసాద్ చౌదరి, అలియాస్ కెపి చౌదరి (48) గోవాలో సోమ వారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చౌదరి మృతదేహం గోవాలోని సియోలిమ్‌లో గల అతని నివాసంలో వుండగా ఇంట్లో పని మనుషులు కనుగొని దీనిపై పోలీసులకు సమా చారం ఇవ్వడంతో ఈ విషయం వెలుగు చూసింది.




ఖమ్మం జిల్లాకు చెందిన కెపి చౌదరి మెకానికల్ ఇంజినీరింగ్‌లో బిటెక్ చదివి పలుచోట్ల ఉద్యోగం కూడా చేశాడు. 2016లో తెలుగు సినీ రంగంలో డిస్ట్రిబ్యూటర్‌గా ప్రయాణం ప్రారంభించిన కెపి చౌదరి ఆ తరువాత పలు తెలుగు, ఇతర భాషల సినిమాలకు నిర్మాతగా వ్యవహరిం చాడు. రజనికాంత్ నటించిన కబాలి తెలుగు వర్షన్‌కు ఇతను నిర్మాతగా వున్నాడు. దీంతో పాటు సర్దార్ గబ్బర్ సింగ్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె పువ్వు, అర్జున్ సుర వరం సహా పలు చిత్రాలు నిర్మించాడు. అయితే కెపి చౌదరి నిర్మించిన సినిమాల్లో కొన్ని ఆర్థికంగా నష్టం కలిగించడంతో అతను తన మకాంను గోవాకు మార్చి అక్కడ ఒక క్లబ్‌ను తెరిచాడు. అయితే క్లబ్ ఆశించినంత మేరకు లాభాలు తేకపోవడంతో టాలీవుడ్‌లో తనకు పరిచయం వున్న ప్రముఖులకు డ్రగ్స్ సరఫరా చేశాడని పోలీసు లు చెబుతున్నారు. 2023లో రాజేంద్రనగర్‌లోని కిస్మత్‌పూర్ వద్ద కారులో వంద ప్యాకెట్ల కొకైన్‌తో వస్తుండగా ఇతను పోలీసులకు దొరికిపోయాడు. ఈ ఘటన తరు వాత పలు ఇతర కేసులు కూడా ఇతని మెడకు చుట్టుకున్నాయి. దీంతో కెపి చౌదరి పూర్తిగా గోవాకు పరిమితమయ్యాడు. అయితే గోవాలో ప్రారంభించిన క్లబ్ నష్టాలు తేవడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయాడు. గోవాలో డ్రగ్స్ డాన్ ఎడ్విన్ సహా పలువురు డ్రగ్స్ సరఫరా దారులతో కెపి చౌదరికి సంబంధాలున్నాయని పోలీసులు చెబుతున్నారు. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో వున్న కెపి చౌదరి గోవాలోని సియోలిమ్‌లో తాను వుంటున్న ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా ఇతని మృత దేహాన్ని గోవా ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కాగా కెపి చౌదరి ఆత్మహత్యపై సియోలిమ్ పోలీసులు అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో వారు గోవాకు వెళ్లారు.

## నగ్న విడియోల కేసు..

# మస్తాన్ సాయి అరెస్టు

### 300 విడియోల హార్డ్‌డిస్క్‌ను పోలీసులకిచ్చిన లావణ్య

### మస్తాన్ వల్లే హీరో రాజ్‌తరుణ్ తననుంచి విడిపోయాడని ఆరోపణ



మస్తాన్‌సాయి (ఫైల్)

**హైదరాబాద్ (నార్సింగి), ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** హీరో రాజ్‌తరుణ్ ప్రియురాలు లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు సోమవారం మస్తాన్ సాయిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... యూట్యూబర్ మస్తాన్ సాయి ఇతరుల ప్రైవేటు వీడియోలు తీసి బ్లాక్ మేయిల్ చేస్తున్నాడని, అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ 300.వరకు వీడియోలున్న హార్డ్‌డెస్క్‌ను లావణ్య పోలీసులకు అందజేసింది. నా భర్త రాజ్ తరుణ్ పలువురు అమ్మాయిలతో గడిపిన వీడియోలు, ఇతరులకు చెందిన ప్రైవేటు వీడియోలు ఈ హార్డ్‌డిస్క్‌లో ఉన్నాయని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు గండిపేట మండలం కోకాపేట్‌లో మస్తాన్ సాయిని అరెస్టు చేసి, గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించి, న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు. కోర్టు 14.రోజులు రిమాండ్‌కు తరలించింది. మస్తాన్‌తో పాటు మరో యువకుడిని సైతం అరెస్టు చేశారు. మస్తాన్ గతంలో వరలక్ష్మి టిఫిన్‌సెంటర్ డ్రగ్స్ కేసులో అరెస్టు అయ్యాడు. ఓ తెలుగు హీరోకు సంబంధించిన ప్రైవేటు వీడియోలు, వందలాది మంది మహిళలకు సంబంధించిన నగ్న విడియోలు ఈ హార్డ్ డెస్క్‌లో ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొంది. లావణ్య ఇచ్చిన వీడియోలు ఒరిజినలా? కాదా? అన్నది కూడా విచారిస్తామని పోలీసులు తెలిపారు. హార్డ్‌డెస్క్‌లోని వీడియోలు పరిశీలించి మస్తాన్ సాయిపై చట్ట పరిధిలో కఠినంగా వ్యవమరిస్తామని పోలీసులు వివరించారు.

**హార్డ్‌డిస్క్ కోసం నన్ను చంపేందుకు ప్రయత్నిస్తున్నారు : లావణ్య**

మస్తాన్‌సాయి అమ్మాయిలను సీక్రెట్ కెమెరాలు పెట్టి, ఫోన్ స్క్రీన్‌తో రికార్డులు చేస్తూ వఇడియోలు తీస్తుంటాడు. ఇలా తీసిన వీడియోలున్న ఓ హార్డ్ డిస్క్‌ను నేను నార్సింగి పోలీసులకు అప్పగించాను. ఈ విషయం తెలుసుకున్న మస్తాన్ సాయి, అతడి తల్లిదండ్రులు నన్ను చంపేందుకు ప్రయత్నం చేస్తున్నారు. 2.సంవత్సరాల నుంచి సాక్ష్యాలు లేనందున ఆగాను, ఇప్పుడు వీడియోలు లభించాయి, దీంతో మళ్లీ నార్సింగి పోలీసులకు వీడియోలున్న హార్డ్‌డిస్క్‌ను అందించి, కేసు పెట్టాను. నాపై కూడా అత్యాచారం చేసి, తీసిన వీడియోలు కూడా ఇందులో ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొంది. రాజ్ తరుణ్ నానుంచి విడిపోవడానికి మస్తాన్ సాయే ప్రధాన కారణమని లావణ్య ఆరోపించింది. ఈ విధంగా రికార్డు చేసిన ప్రైవేటు వీడియోలను చూపించి బాధితులను శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా వేధించాడని తెలిపింది. 2.పేజీల పిర్యాదును లావణ్య పోలీసులకు అందజేసింది. ఇతరుల ఫోన్‌లను హ్యాక్ చేసి, అందులోని వీడియోలు, కాల్ రికార్డ్స్, ఫొటోలు డౌన్‌లోడ్ చేసి వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొంది. ఈ హార్డ్ డిస్క్‌లో సినిమా, యాంకరింగ్, సాఫ్ట్‌వేర్ రంగం, బడా పారిశ్రామిక వేత్తలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు, కాల్ రికార్డింగ్‌లు ఉన్నాయని వివరించింది. వినార్సింగి పోలీసు స్టేషన్ వద్ద మీడియా మస్తాన్ సాయిని ఈ విషయంపై ప్రశ్నిస్తే నన్ను మళ్లీ ట్రాప్ చేసిందని, కావాలని ఇరికిస్తున్నారని ఆరోపించాడు.

# భారత్‌లో గతేడాది 12 లక్షల సైబర్ నేరాలు

## నేరగాళ్లు దోచుకున్న నగదు రూ. 13 వేల కోట్లు

### కొత్తతరహా నేరాలపై నేరగాళ్ల ఫోకస్

### సైబర్ నేరాలపై ఐసిసిసిసి నివేదికలో విస్తుపోయే అంశాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి, 3, ప్రభాతవార్త:** భారత్‌లో సైబర్ నేరగాళ్లు 50కి పైగా కొత్త తరహా నేరాలపై ఫోకస్ పెట్టినట్లు సైబర్ నేరాలపై నిరంతరం అధ్యయనం చేసే ఇండియన్ సైబర్ క్రైం కో..ఆర్డినేషన్ సెంటర్ (ఐసిసిసిసి) పరిశీలనలో తేలింది. ఈ సంస్థ తాజాగా వెల్లడించిన నివేదికలో సంచలన విషయాలను పేర్కొంది. 2024లో భారత్‌లో మొత్తం మీద 12 లక్షలకు పైగా సైబర్ నేరాలు జరగగా వీటి ద్వారా 13 వేల కోట్ల రూపాయలను నేరగాళ్లు దోచుకున్నారని ఐసిసిసిసి తన నివేదికలో వెల్లడించింది. భారత్‌లో జరిగిన మొత్తం నేరాలలో 45 శాతం నేరాలు కాంబోడియా, మియన్మార్, లావోస్ దేశాలు కేంద్రంగా జరిగినట్లు ఆ నివేదిక తెలిపింది. సైబర్ నేరాలకు సంబంధించి గోల్డెన్ ట్రయంగల్‌గా పిలువబడే ఈ మూడు దేశాలలో వేల సంఖ్యలో సైబర్ నేరగాళ్లు వున్నట్లు ఆ సంస్థ పేర్కొంది. ఇందులో భారతీయులు కూ డా వున్నారని, వీరిలో కొందరు ఇష్టంతోనే పనిచేస్తుండగా మరికొందరు నిర్భంధంలో వుంటూ బలవంతంగా నేరాలు చేస్తున్నారని ఆ సంస్థ పేర్కొంది. 2024 సెప్టెంబర్ నెల వరకు 11, 333 సైబర్ నేరాలు జరిగినట్లు ఐసిసిసిసి తెలిపింది. ఇందులో ఆన్‌లైన్ నేరాలు మొదటి స్థానంలో వున్నాయి. దీనికి సంబంధించిన ఫిర్యాదులు రెండు లక్షల 28 వేల 094 వుండగా ఈ నేరాల వల్ల బాధితులు పోగొట్టుకున్న డబ్బు 4636 కోట్ల రూపాయలుగా తేలింది. దీని తరువాత పెట్టుబడులకు సంబంధి ంచి లక్షా 360 ఫిర్యాదులు రాగా వీటి వల్ల బాధితులు పోగొట్టుకున్న డబ్బు 3216 కోట్ల రూపాయలు. దీని తరువాత డిజిటల్ అరెస్టుకు సంబంధించి 64,481 నే రాలు జరగగా దీనివల్ల బాధితులు పోగొట్టుకున్న డబ్బు 1616 కోట్ల రూపాయలుగా తేలింది. భారత్‌లో వెలుగు చూసిన సైబర్ నేరాలలో 45 శాతం గోల్డెన్ ట్రయంగ ల్ కేంద్రంగా జరిగినట్లుగా ఐసిసిసిసి తెలిపింది.

**ప్రజలను హెచ్చరిస్తున్న పోలీసులు**

ఇదిలావుండగా సైబర్ నేరగాళ్లు కొత్త తరహా నేరాలపై ఫోకస్ పెట్టినట్లు తేలడంతో అప్రమత్తమైన పోలీసులు దీనిపై ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఇందుకోసం సెల్‌ఫోన్లలో డయల్ టోన్‌ల రూపంలో వివరిస్తున్నారు. దీంతో పాటు సోషల్ మీడియా, టివిలు, మీడియా ద్వారా ప్రజలను హెచ్చరించ సాగారు. ఇక సైబర్ నేరగాళ్ల కొ త్త తరహా మోసాల గురించి పరిశీలిస్తే ట్రేడింగ్ అరెస్టు, బ్యాంకింగ్‌కు సంబంధించిన పెట్టుబడుల స్కాం, చైన్ లింక్ షాపింగ్, ఫేక్ ఈ కామర్స్ సైట్, పార్శిల్ డెలివరి, రెంట్ ఆన్ అకౌంట్, విమాన, రైల్వే, బస్ టికెట్ల ఫ్రాడ్స్, క్యూ ఆర్ కోడ్ ఫ్రాడ్స్, ఈవెంట్ ప్రోగ్రాం స్కాం, డిపి ఫేక్, వాయిస్ క్లోనింగ్, ఓటిపి రిలేటెడ్ స్కాం, ఫిషిం గ్ లింక్స్, ఈకెవైసి, యుపిఐ ఫ్రాడ్స్, పిఎం కిసాన్ ఫ్రాడ్స్, తదితర 50 కొత్త తరహా నేరాలను సైబర్ నేరగాళ్లు కొత్తగా ఎంచుకున్నట్లు ఐసిసిసిసి పరిశీలనలో తేలింది. వీటి విషయంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని పోలీసులు కోరుతున్నారు. ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు సెల్‌ఫోన్ ద్వారా వంద రూపాయల నుంచి వెయ్యి రూపాయల వరకు పంపుతూ ఒక లింకును దాని వెంట పంపుతున్నారు. ఈ లింక్‌లో నేరగాళ్లు మాల్వేర్ టెక్నాలజిని పంపుతున్నారు. దీనివల్ల మనకు తెలియకుండా నే సెల్‌ఫోన్‌లో వున్న వ్యక్తిగత సమాచారం నేరగాళ్లకు క్షణాల వ్యవధిలో తెలిసిపోతోందని, ఒకవేళ ఎవరైనా లింక్‌ను క్లిక్ చేస్తే బ్యాంకులో నగదును నేరగాళ్లు ఖాళీ చే స్తారని పోలీసులు చెబుతున్నారు. లింకులపై అందరు జాగ్రత్తగా వుండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా పంపే నగదు విషయంలో అప్రమత్తంగా వుండాల ని పోలీసులు కోరుతున్నారు.

# కులగణన సర్వేలో బిసిల జనాభాను తగ్గించి చూపించారు

## ఎమ్మెల్యే పాయల్ శంకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** కులగణన సర్వేలో బిసిల జనాభాను తగ్గించి చూపించారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌ను చూసి దేశ ప్రజలంతా సంతోష పడుతున్నారన్నారు. గడిచిన 75 సంవత్సరాలలో ఎప్పుడూ ఇలాంటి బడ్జెట్ రాలేదని, ప్రజలు భావిస్తున్నారన్నారు. విమర్శలు చేసే ముందు కాంగ్రెస్ చెప్పిన ఆరు గ్యారెంటీల గురించి మాట్లాడాల్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిందన్నారు. ప్రజా వ్యతిరేకత నుంచి దృష్టిమరల్చేందుకు కాంగ్రెస్ యత్నిస్తుందన్నారు. బిఆర్‌ఎస్‌కు పట్టిన గతే త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందన్నారు.




సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

## 'లక్ష డప్పుల'కు అనుమతి నిరాకరణ

### మళ్లీ పోలీసులకు విజ్ఞప్తి చేస్తాం : మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** 30 యేళ్లలో ఎన్నో ఆందోళనలు, సభలు నిర్వహించామని ఎప్పుడూ తాము శాంతిభద్రతలకు విఘాతం కలిగించలేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వెయ్యిగొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరించడం సరికాదన్నారు. ఆరు అంశాలు చూపుతూ అనుమతి నిరాకరిస్తూ నోటీసులు ఇచ్చారు. దానికి వివరణ ఇస్తూ మరో వినతిపత్రం ఇస్తామని ఆయన పేర్కొన్నారు. చెప్పుల తయారీ, డప్పు వాయిద్యం తమకు వారసత్వంగా వచ్చాయని తమ మూలాలు కాపాడుకునేందుకు త్వరలో సాంస్కృతిక కార్యక్రమం చేపడతామన్నారు. 'ఎమ్మార్పీఎస్ ఉద్యమం 1994లో మొదలుపెట్టాం. 1996 మార్చిలో మొట్టమొదటి బహిరంగసభనిర్వహించాం. ఉద్యమ విస్తరణ కోసం మొదటి రెండేళ్లు పనిచేశాం. వర్గీకరణ కోసం హైదరాబాద్లో ఎన్నో ఆందోళనలు, సభలు నిర్వహించాం. లక్షల మందిని సమీకరించినా ఎప్పుడూ సమస్య రాలేదు. ఎమ్మార్పీఎస్ ఎప్పుడూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించలేదు. అలా చేస్తే ఇన్నేళ్లు ఉద్యమం నిలబడేది కాదు. అస్తిత్వం కోసమే మా సాంస్కృతిక ప్రదర్శన. దీనికి అనుమతిస్తే శాంతిభద్రతల సమస్య వస్తుందనడం అన్యాయం. గాంధేయ మార్గంలోనే ప్రయాణం కొనసాగిస్తాం. లక్ష డప్పులు, వేయి గొంతుకల కార్యక్రమానికి సీఎం అనుమతి ఇవ్వాలి. ఫిబ్రవరి 7న కార్యక్రమం అనుమతికి మరోసారి వినతిపత్రం ఇస్తాం. గిన్నెస్‌బుక్‌లో చోటు దక్కేలా కార్యక్రమం ఉండబోతోంది' అని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు.

# ఫీజు చెల్లిస్తేనే ప్రాథమిక కీపై అభ్యంతరాలు నమోదు!

## ప్రతి ప్రశ్నకు రూ. 500 చెల్లించాలి

### 2025 ప్రవేశ పరీక్షల నుంచే ఉన్నత విద్యామండలి అమలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ఉన్నత విద్యలో చేరేందుకు ప్రవేశ పరీక్షలు రాసే విద్యార్థులకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి షాక్ ఇవ్వనుంది. ఇకపై ఎంట్రెన్స్ టెస్టుల ప్రాథమిక కీపై అభ్యంతరాలు వ్యక్తం చేసే వారు తప్పనిసరిగా ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. అదీ కూడా ఒక్క ప్రశ్నకు రూ. 500 చొప్పున చెల్లించాలని ఉన్నత విద్యా మండలి నిర్ణయించింది. ఈ విధానాన్ని 2025 నుంచి నిర్వహించే ఎంట్రన్స్ పరీక్షల నుంచే ప్రారంభించాలని సోమవారం జరిగిన వివిధ సెట్స్ కమిటీల సమావేశాల్లో నిర్ణయించారు. ఇకపై ఇంజినీరింగ్ సహా ఇతర ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే వారు.. వారు అటెండ్ అయిన ఎంట్రెన్స్ టెస్టుల్లో ఆన్సర్ కీ ఛాలెంజ్ చేస్తే ఒక్కో ప్రశ్నకు రూ. 500 ఫీజుగా వసూలు చేయాలని ఉన్నత విద్యా మండలి నిర్ణయించింది. జాతీయ స్థాయిలో నిర్వహించే జేఈఈ, నీట్ వంటి పరీక్షల్లో ఆన్సర్ కీ ఛాలెంజ్ కంటే ఇదే ఎక్కువగా ఉంది. జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షలకు సంబంధించి ఒక్కో ప్రశ్నకు రూ. 200 మాత్రమే వసూలు చేస్తుండగా, తెలంగాణలో మాత్రం ఒక్కో ప్రశ్నకు రూ. 500 ఫీజుగా నిర్ణయించారు. ఎవరైనా విద్యార్థి 160 ప్రశ్నలను సవాల్ చేయాలని అనుకుంటే అతను ఏకంగా రూ. 80వేలు సమర్పించుకోవాల్సి వస్తుంది. రాష్ట్రంలో తొలిసారిగా దీన్ని అమలు చేయనున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాల సంఘాల జెఎసి చైర్మన్ జి.చెన్నయ్య

## చావు డప్పులు మోగించాల్సింది ప్రధాని మోడీ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపైనే

### కృష్ణమాదిగకు చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లును పెట్టించాలి: మాల సంఘాల జెఎసి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఈ నెల 7న చేపట్టనున్న లక్ష డప్పులు-గొంతుకలు కార్యక్రమం సందర్భంగా మాలలకు చావు డప్పులు కొడతున్నామని చేస్తున్న ప్రచారాన్ని మాల సంఘాల జెఎసి తీవ్రంగా ఖండించింది. కృష్ణమాదిగ చావు డప్పులు కొట్టాల్సింది ఆయనకు ప్రియమిత్రులైన ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డికి, నిత్యం కాళ్లుమొక్కే మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడుకు కొట్టాలని జెఎసి నాయకులు సూచించారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జెఎసి చైర్మన్ జి.చెన్నయ్య, నాయకులు బేర బాలకృష్ణ, బూర్గుల వెంకటేశ్వర్లు, మందాల భాస్కర్, గోపతి రమేష్, జంగా శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ అడ్డుకుంటున్నది మాలలు కాదని, నీవు నమ్ముకున్న నరేంద్రమోడీ, జి.కిషన్‌రెడ్డి, ఎం.వెంకయ్యనాయుడేనని ఆరోపించారు. ఆయనకు చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్‌లో బిల్లు పెట్టి ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు. కృష్ణమాదిగ బిజెపికి డప్పు కొడుతూ మాలలకు చావు డప్పు కొడతా మంటే మాలలు చూస్తు ఊరుకోరని, కృష్ణమాదిగ ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని వారు హెచ్చరించారు. వర్గీకరణ కావాలంటే పార్లమెంట్ ఎదుట నిరాహారదీక్షలు చేసి పార్లమెంట్‌లో బిల్లు పెట్టించుకోవాలన్నారు.

# రైల్వే కేటాయింపుల వివరాలు ఇవీ: జిఎం అరుణ్‌కుమార్ జైన్

హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో వివిధ రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి మొత్తం పెట్టుబడి రూ. 41,677 కోట్లు అని రైల్వేలకు కేటాయింపులతో కూడిన కేంద్ర బడ్జెట్‌ను ఈ నెల 1న పార్లమెంట్‌లో సమర్పించారని వెల్లడించారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీ నుండి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన కేటాయింపుల ముఖ్యాంశాలపై సోమవారం వర్చువల్‌గా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ మేరకు సికింద్రా బాద్‌లోని రైల్ నిలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, ఇతర సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు.


సికింద్రాబాద్ రైల్ నిలయంలో బడ్జెట్ వివరాలను వెల్లడిస్తున్న జీఎం అరుణ్‌కుమార్ జైన్ చిత్రంలో ఉన్నతాధికారులు

ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ 2025-2026 సంవత్సరానికిగాను తెలంగాణ రాష్ట్రానికి రికార్డు స్థాయిలో రూ.5,337 కోట్ల బడ్జెట్ కేటాయింపులు మంజూరు అయ్యాయని తెలియజేశారు. 2009-14 సంవత్సరాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వార్షిక సగటు బడ్జెట్ వ్యయం రూ. 886 కోట్లు మాత్రమే అన్నారు. తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు 2009-14 మధ్య కాలంలో ఉమ్మడి రాష్ట్రానికి జరిగిన సగటు కేటాయింపులతో పోలిస్తే దాదాపు ఆరు రెట్లు పెరిగిందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ రైలు అభివృద్ధి ప్రాజెక్టుల కోసం రూ. 41,677 పెట్టుబడి పెడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారని చెప్పారు. తెలంగాణలో రైల్వే నెట్‌వర్క్ ఇప్పుడు 100 విద్యుదీకరణ చెందిందని మంత్రి తెలియజేశారని, కవచ్ ఏర్పాటులో తెలంగాణ ముందంజలో ఉందని, కవచ్ అభివృద్ధి కేంద్రం సికింద్రాబాద్‌లో ఉందన్నారు. ప్రస్తుతం, దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని వివిధ విభాగాలలో 1,465 కిలోమీటర్ల మేర కవచ్ వ్యవస్థ ఏర్పాటు చేయబడిందన్నారు. కవచ్ తాజా వెర్షన్ 4.0 ఏర్పాటుకు ట్రయల్స్ జరుగుతున్నాయని ఆయన అన్నారు. రాబోయే 6 సంవత్సరాలలో దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం రైలు నెట్‌వర్క్‌లో కవచ్‌ను ఏర్పాటుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు .తెలంగాణ రాష్ట్రంలో 7 జిల్లాల గుండా తొమ్మిది స్టాప్‌లతో 5 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ఇంకా, అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 50 కొత్త నమో భారత్ రైళ్లు, 200 వందే భారత్ రైళ్లు మరియు 100 కొత్త అమృత్ భారత్ రైళ్లకు ఆమోదం లభించిందని, ఈ రైళ్ల రాకపోకలను ఎప్పటికప్పుడు ప్రకటిస్తామని ఆయన ప్రకటించారు.

**తెలంగాణలో 40 రైల్వే స్టేషన్లు అభివృద్ధి:** తెలంగాణలో అమృత్ స్టేషన్స్ స్కీమ్ లో భాగంగా మొత్తం రూ. 1,992 కోట్లతో 40 స్టేషన్లను అభివృద్ధి చేయనున్నారు. వీటిలో ఆదిలాబాద్, బాసర, బేగం పేట, భద్రాచలం రోడ్, గద్వాల్, హఫీజ్ పేట, హైటెక్ సిటీ, ఉప్పుగూడ, హైదరాబాద్, జడ్చర్ల, జనగాం, కాచి గూడ, కామారెడ్డి, కరీంనగర్, కాజీపేట జంక్షన్, ఖమ్మం, లింగంపల్లి, మధిర, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మలక్ పేట, మల్కాజ్‌గిరి జంక్షన్, మంచిర్యాల, మెదక్, మేడ్చల్, మిర్యాలగూడ, నల్లగొండ, నిజామాబాద్ జంక్షన్, పెద్దపల్లి జంక్షన్, రామగుండం, సికింద్రాబాద్, షాద్ నగర్, జోగులాంబ, తాండూర్, ఉందానగర్, వికారాబాద్, వరంగల్, యాదాద్రి, యాకత్ పురా, జహీరాబాద్ రైల్వే స్టేషన్లు ఉన్నాయి. వీటిలో సింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు రూ. 715 కోట్లు కేటాయించారు. హైదరాబాద్‌కు రూ. 237 కోట్లు కేటాయించారు.

సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్థాపనను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. తెలంగాణలో 1,0268.మీ మేరకు కవచ్ ఏర్పాటు చేస్తున్నామని, నాంపల్లి నుంచి 5 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయన్నారు. అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పూర్తయిందని చెప్పారు.

హైదరాబాద్ మెట్రో సెకండ్ ఫేజ్‌పైన తెలంగాణకు ప్రభుత్వం బోలెడు ఆశలు పెట్టుకుంది. మెట్రో సెకండ్ ఫేజ్ ప్రాజెక్టుకు కేంద్ర అనుమతితో త్వరలో ప్రారంభం చాలని భావించింది. అయితే మెట్రో సెకండ్ ఫేజ్ పైనా నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడంతో సెకండ్ ఫేజ్ ఇప్పట్లో లేనట్లేనా అన్న నిరాశ కనిపిస్తుంది.

నగరం విస్తరణ దృష్ట్యా మరిన్ని ప్రాంతాలకు మెట్రోను విస్తరించాలని నిర్ణయించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మెట్రో సెకండ్ ఫేజ్‌లో భాగంగా కొత్తగా ఐదు కారిడార్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీని కోసం డీపీఆర్ కూడా సిద్ధం చేసి కేంద్రానికి ఆమోదం కోసం పంపారు. అయితే తాజాగా కేంద్ర బడ్జెట్‌లో మెట్రో కేటాయింపులు పూర్తి స్థాయిలో జరగకపోవడంతో హైదరాబాద్ మెట్రో విస్తరణపైన నీలి నీడలు కమ్ముకున్నాయి.

## ఎన్‌డిఏ ప్రభుత్వంపై అర్ధంలేని ఆరోపణలు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: పచ్చకామెర్లవాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు ఉపాధికల్పన విషయంలో ఘోరంగా విఫలమైన కాంగ్రెస్ పార్టీ వారి అసమర్ధతను కప్పిపుచ్చుకుంటూ ఎన్డీయే ప్రభుత్వంపై అర్ధంలేని, అసత్యాలతో కూడిన విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిఅన్నారు. లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ప్రసంగంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. 2004-2014 వరకు దేశంలోని అన్నిరంగాలు ఎలా ఇబ్బందులు పడ్డాయో తెలిపేందుకు వేల ఉదాహరణలున్నాయి. సోమవారం రాహుల్ గాంధీ పార్లమెంటులో ఉపాధి విషయంలో మాట్లాడారని,అయితే దీనికి సంబంధించిన కొన్ని వాస్తవాలను, నాటి కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకుని వస్తున్నట్లు వివరించారు. కాంగ్రెస్ 10ఏళ్ల పాలనలో ఉపాధి అవకాశాలు 6శాతం పెరిగితే, బిజెపి10ఏళ్ల పాలనలో (2014-2024) 36శాతానికి పెరిగాయ న్నారు. యుపిఏ హయాంలో 2.9 కోట్ల ఉద్యోగాల సృష్టి జరిగితే, ఒక్క 2024వ సంవత్సరంలోనే 4.9 కోట్ల ఉద్యోగాల సృష్టి జరిగిందన్నారు. 2014 నుంచి 2024 వరకు మొత్తంగా 17.6 కోట్ల కొత్త ఉద్యోగాల కల్పన జరిగిందన్నారు.



## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో తెలంగాణ బీసీ కమిషన్ సమావేశం

### రాష్ట్రంలోని పలు కులాల పేరు మార్పు అభ్యంతరాలపై చర్చ

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్, సభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో సమావేశం అయ్యారు. బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మీ రంగు సోమవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో భేటీ అయ్యారు. ఇప్పటికే బీసీ కమిషన్ 10 ఉమ్మడి జిల్లాల పర్యటన తరువాత వచ్చిన విజ్ఞప్తులపై డిప్యూటీ సీఎంతో చర్చించారు. కొన్ని కులాల పేర్లు మార్పుతోపాటు స్వీకరించిన అభ్యంతరాలు.. అభ్యంతరాలపై వచ్చిన అన్ని అంశాలను బిసి కమీషన్ ఛైర్మన్ నిరంజన్ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో చర్చించినట్టు తెలిపారు. విధ విజ్ఞప్తులను వాటి పర్యవసానాలను ఉప ముఖ్యమంత్రితో కూలంకషంగా చర్చించినట్టు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీకమిషన్‌కు మరికొన్ని అధికారాలు కల్పిస్తూ చట్ట సవరణ చేయాల్సిన విషయమై డిప్యూటీ సీఎంతో చర్చించినట్టు పేర్కొన్నారు.



సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్ గౌడ్

## తప్పుల తడకగా 'సమగ్ర కులగణన లెక్కలు'

### ప్రభుత్వ తీరును నిరసిస్తూ పూలే, అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన

### విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త: సమగ్రకులగణన లెక్కలు తప్పుల తడకగా ఉందని విశ్రాంత ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోవారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభాను తక్కువ చేసి అగ్రకులాలను ఎక్కువ చేసి చూపించేందుకే సమగ్ర కులగణన ప్రక్రియ కొనసాగిందని ఆరోపించారు. ఇందులో వందశాతం కుట్ర జరిగిందని, కులగణన అశాస్త్రీయంగా చేశారన్నారు. బీసీలకు నిజంగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదన్నారు. భారతదేశ జనాభా చైనాను మించిపోతే, అందులో బీసీల జనాభా పెరగదా అని ప్రశ్నించారు. సమగ్ర కులగణన సర్వేకు సంపన్న, అగ్రకులాలు సహకరించలేదని,ఎన్యూమరేటర్లపై కుక్కలు వదిలిన సందర్భాలున్నాయన్నారు. బీహార్‌రాష్ట్రంలో జరిగిన కులగణనలో కేవలం 26 ప్రశ్నలు సంధిస్తే బీసీలను గందరగోళానికి గురిచేయడానికి 70ప్రశ్నలు పెట్టారన్నారు. ఈ కుట్రల వెనుక మాజీ మంత్రి జానా రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు బాలగోని బాలరాజు గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, తాడూరి శ్రీనివాస్, తాటికొండ విక్రమ్ గౌడ్, బండి సాయన్న, ఎ. వేణుకుమార్, దుర్గయ్య గౌడ్, రఘురాం నేత, పిడికిలి రాజు, జాజుల లింగం గౌడ్, మాదేశీ రాజేందర్, లావణ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ మ్యాన్ అవార్డు అందుకున్న అశోక్

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : సోలార్ మ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డును సోలార్ ఎనర్జీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బి అశోక్‌కుమార్‌ను రాష్ట్ర ప్రభుత్వం అంద చేసింది. సోలార్ రంగంలో చేసిన విశేష సేవలు అందించినందుకు గాను ఈ అవార్డును ఇచ్చినట్లు ప్రకటించింది. ఈ మేరకు దీనికి సంబంధించి బేగంపేట టూరిజం ప్లాజాలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (తెలంగాణ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టిజి రెడ్కో)) జీఎం జీఎస్వీ ప్రసాద్, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీజీఎం చక్రపాణిలు అశోక్‌కుమార్‌కు అవార్డును అందజేశారు.

# పోలీసు సంస్కరణ ద్వారా మెరుగైన పోలీసింగ్

### తెలంగాణ పోలీసు విభాగాన్ని అగ్రభాగాన నిలిపేందుకు కృషి: ఐపిఎఫ్ సమావేశంలో డిజిపి జితేందర్


ఐపిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న డిజిపి జితేందర్, చిత్రంలో ఐపి ఎఫ్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఈష్ కుమార్ సహా పలువురు ఉన్నారు.

హైదరాబాద్, ఫిబ్రవరి, 3, ప్రభాతవార్త: పోలీసు శాఖలో అవసరమైన సంస్కరణలపై చర్చించడం ద్వారా ప్రజల సంక్షేమం కోసం మెరుగైన పోలీసింగ్‌ను చేబట్టాల్సి వుందని డిజిపి జితేందర్ అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పోలీసింగ్ వున్నపుడే మెరుగైన ఫలితాలు సాధించే వీలుందని ఆయన అన్నారు. దేశంలోనే అత్యుత్తమ పోలీసు విభాగంగా వున్న తెలంగాణ పోలీసు శాఖను అగ్రబాగాన నిలిపేందుకు నూతన విధానాలను అవలంభిస్తున్నామని ఆయన తెలిపారు. ఇండియన్ పోలీస్ ఫౌండేషన్ (ఐపిఎఫ్) ఆధ్వర్యంలో డిజిపి కార్యాలయంలో సోమవారం పోలీసు సంస్కరణల ద్వారా మెరుగైన పోలీసింగ్ అనే అంశంపై జరిగిన సమావేశంలో డి జిపి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో పనిచేసే ఈ సంస్థ తెలంగాణ విభాగానికి విశ్రాంత డిజి డాక్టర్ ఈష్ కుమార్ ఉపాధ్యక్షుడుగా వున్నారు. ఈ సంస్థలో విశ్రాంత ఐపిఎస్‌లతో పాటు సర్వీసులో వున్న ఐపిఎస్‌లు కూడా సభ్యులుగా వున్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ పోలీసు ఉన్నతాధికారులు తరచు పోలీసు స్టేషన్లతో పాటు ఇతర కార్యాలయాలను తనిఖీ చేయడం వల్ల అక్కడి సిబ్బంది మరింత క్రమశిక్షణతో పనిచేసే అవకాశం వుంటుందని ఆయన తెలిపారు. ఐపిఎఫ్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఈష్ కుమార్ మాట్లాడుతూ అంతర్గత పోలీసు సంస్కరణల ప్రాజెక్టు పంజాబ్, రాజస్తాన్, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో వుందని తెలిపారు. రాష్ట్రంలో ఈ ప్రాజెక్టుకు నోడల్ అ అధికారిగా పోలీసు అకాడమి డైరక్టర్ అభిలాష్ బిస్త్ వున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని దాని కి అనుగుణంగా పోలీసులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డిజిపిలు అభిలాష్ బిస్త్, శిఖా గోయల్, అదనపు డిజిలు సంజయ్ కుమార్ జైన్, స్వాతి లక్రా, ఐజిలు రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, సత్యనారాయణ, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల కబ్జాలను వెంటనే తొలగించాలి

### హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త: గేటెడ్ కమ్యూనిటీల మాదిరి కాలనీల చుట్టూ రహదారులను నిర్మించిన పక్షంలో వాటిని వెంటనే తొలగించాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు సోమవారం బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో జరిగిన ప్రజావాణికి 71కి పైగా ఫిర్యాదులు రాగా ఈ ఫిర్యాదులపై అక్కడికక్కడే హైడ్రా అధికారులతో చర్చించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను గూగుల్ మ్యాప్స్ ద్వారా పరిశీలించి దశాబ్దం క్రితం ఎలా ఉంది.. ఇప్పుడు ఎలా ఉందో తెలుసుకున్నారు. ఫిర్యాదు దారులకు కూడా చూపించి.. సమస్య పరిష్కారానికి చర్యలు సూచించారు. ఫిర్యాదుదారులు సంప్రదించాల్సిన హైడ్రా అధికారులను పరిచయం చేసి.. వారు విచారణకు వచ్చిన సమయంలో అన్ని వివరాలు అందజేయాలని సూచించారు. ఒకప్పుడు సెప్టిక్ ట్యాంకుల కోసం కేటాయించిన స్థలాలను.. ఇప్పుడు వినియోగంలో లేవని, వాటిని ప్రజావసరాలకు కేటాయించిన స్థలంగానే పరిగణించాలని ఎవరైనా కబ్జాలుచేస్తే వెంటనే వాటిని తొలగించాలని కమిషనర్ అధికారులకు సూచించారు.


ఫిర్యాదు దారులతో మాట్లాడుతున్న కమిషనర్ రంగనాథ్

## ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ప్రోగ్రాం హెడ్, అసిస్టెంట్ డైరెక్టర్‌గా రమేష్ సుంకసారి

హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : ఆకాశవాణి కేంద్రం ప్రోగ్రాం హెడ్, అసిస్టెంట్ డైరెక్టర్ (ప్రోగ్రాం)గా రమేష్ సుంకసారి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవిని చేపట్టిన తొలి తెలంగాణ అధికారిగా ప్రత్యేక గౌరవం పొందారు. ఇప్పటికే ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ హోదాలో బాతాఖాని, మధురిక కార్యక్రమాల రూపకల్పనలో తనదైన ప్రత్యేక ముద్రవేశారు. వసంత పంచమి పర్వదిన సందర్భంగా నిరాడంబరంగా రమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా హాజరైన డ్యూటీ ఆఫీసర్లు, ఇంజనీర్లు, అనౌన్సర్లు, ఆకాశవాణి సిబ్బంది, విశ్రాంత అధికారులు రమేష్ ప్రోగ్రామ్ హెడ్ హోదాలో ఆకాశవాణి కీర్తిప్రతిష్టలను వినూత్న, విజ్ఞాన కార్యక్రమాలతో ఇనుమడింపజేయాలని ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలిపారు.


రమేష్ సుంకసారి

**ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే అధికారి రమేష్‌కు ప్రత్యేక స్థానం:** ప్రతిభ కలిగిన ప్రతీఒక్కరినీ గుర్తించి ప్రోత్సహించే అధికారిగా ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో సుంకసారి రమేష్‌కు ప్రత్యేకమైన పేరుంది. మాటల్లో రామాయణ, మహాభా రత గాథలు అనర్గళంగా చెబుతుంటారు. కథలు, చిన్ననాటి జ్ఞాపకాలు, సన్నిహితులతో అనుభవాలను కళ్లకుకట్టినట్లు చూపిస్తుం టారు. ఆకాశవాణి కోసం ప్రతిక్షణం పరితపిస్తుంటారు. పనిపూర్తిచేయడంలో రాత్రి పగలు తేడాలేకుండా శ్రమించడం, అందరినీ కలుపుకొనిపోవడం రమేష్ నైజం. 1996లో ఆకా శవాణి కడప కేంద్రంలో ఆయన ప్రస్తావన ప్రారంభమైంది. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం, బాదేపల్లి గ్రామంలో రమేష్ జన్మించారు.

# అంగన్వాడీలకు అదనంగా పాలు, మిల్లెట్స్

### మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉన్న అంగన్‌వాడీల్లోని చిన్నారులకు మెనూ మారనుంది. ప్రస్తుతం ఇస్తున్న వాటితో పాటు, అదనంగా మరింత బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆలోచన చేస్తోంది. అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లకు ప్రస్తుతం బాలామృతం ఇస్తుండగా, దానితో పాటుగా, అదనంగా పాలు, మిల్లెట్స్ అల్పాహారం (స్నాక్స్)ను కూడా ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకు గాను ఈ బలవర్థమైన మిల్లెట్ స్నాక్స్ తయారీ బాధ్యతను మహిళా సంఘాలకు కేటాయించాలని భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా రానున్న 2025-26 వార్షిక అంచనా బడ్జెట్‌లో కేటాయింపులు జరిపనున్నట్లు సంబంధిత అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. కాగా రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కలిపి మొత్తం 35,700 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటి ద్వారా గర్భిణులు, బాలింతలకు ఒక పూట భోజనం, రోజుకొక కోడిగుడ్డు, 200 మిల్లీలీటర్లపాలను అందిస్తున్నారు. 6 నెలల నుంచి 3 ఏళ్లలోపు చిన్నారులకు (టేక్ హోం రేషన్ కింద) వారానికి 4 గుడ్ల చొప్పున నెలకు 16 గుడ్లను, నెలకు రెండున్నర కిలోల బాలామృతాన్ని అందిస్తున్నారు. బరువు తక్కువున్న పిల్లలకు బాలామృతం ప్లస్ పేరుతో రోజుకొకటి చొప్పున నెలకు 30 గుడ్లు ఇస్తున్నారు. 3నుంచి 5 ఏళ్లలోపు పిల్లలకు ఒక పూట భోజనం, ఉదయం ఒక గుడ్డు,సాయంత్రం స్నాక్స్ (కుర్‌కురే వంటి వాటిని) ఇస్తున్నారు. సాయంత్రం పూట అందించే కుర్‌కురే వంటి వాటి బదులుగా మిల్లెట్స్‌తో చేసిన స్నాక్స్, పాలు పిల్లలకు ఇవ్వాలని అధికారులు ప్రస్తుతం నిర్ణయించారు. దీనివల్ల చిన్నారులకు మరింత పౌష్టికాహారం అందుతుందని భావిస్తున్నారు.

# సంక్షేమ గురుకులాల ప్రవేశానికి దరఖాస్తు గడువు పెంపు

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బిసి గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ గడువును పొడిగించింది. ఈ గడువును ఈ నెల 6వ తేదీ వరకు పొడిగించినట్లు విద్యాలయాల సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ముందుగా ప్రకటించిన విధంగా ఈ నెల 1వ తేదీనే దరఖాస్తు చేసుకునే గడువు ముగిసింది. దీంతో అధికారులు తాజాగా అప్ డేట్ ఇచ్చారు. ఈ గడువును ఫిబ్రవరి 6వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రకటించారు. ఈలోపే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలంటూ సూచించారు. ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్షను ఫిబ్రవరి 23వ తేదీన నిర్వహించనున్నారు. తెలంగాణ గురుకులాల్లో 2025-26 విద్యాసంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశానికి ఉమ్మడి పరీక్ష నిమిత్తం దరఖాస్తుల ప్రక్రియను ప్రకటించింది. ఈ నేపథ్యంలో గడువు పొడిగిపుతో ఆన్ లైన్ దరఖాస్తుల స్వీకరణ కూడా కొనసాగనుంది. అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ బాల, బాలికలు ఈ నెల 6వ తేదీలోగా ఆన్ లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కోసం రూ.100 చెల్లించాల్సి ఉంటుంది. ఒక ఫోన్ నెంబర్ తో ఒక దరఖాస్తు మాత్రమే చేసుకోవచ్చు. మరో దరఖాస్తు చేసుకునేందుకు వీలుండదు.అభ్యర్థికి బదులుగా వేరేవారి ఫోటోలు పెట్టి దరఖాస్తు చేస్తే అలాంటి వారిపై సెక్షన్ 416 ఆఫ్ ఐపీసీ 1860 ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటారు.విద్యార్థుల ఎంపికకు ఉమ్మడి జిల్లా ఒక యూనిట్‌గా తీసుకుంటారు. అర్హులైన అభ్యర్థులకు ప్రవేశపరీక్షలో ప్రతిభ రిజర్వేషన్ ఆధారంగా సీటు కేటాయిస్తారు. అన్ని జిల్లాల్లో ఎంపిక చేసిన కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. అభ్యర్థికి మరింత సమాచారం అవసరం అయితే 040 23120431 నెంబర్లను సంప్రదించవచ్చు.

# తీన్మార్ మల్లన్నపై సిఎం చర్యలు తీసుకోవాలి: రవీందర్ రెడ్డి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి3: బీసీలే కాదు ఎవరైనా తమ హక్కుల కోసం పోరాటం చేయడంలో తప్పులేదు కానీ ఇతర కులాలను దూషించడం వారి ఆత్మగౌరవాన్ని అవమానపరచడం చట్ట విరుద్దమని అఖిల భారత రెడ్డి జనసమితి వ్యవస్థాపక వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. వరంగల్‌లో యుద్ధభేరి సభలో హద్దుమీరి చట్టవ్యతిరేకంగా మాట్లాడిన తీన్మార్ మల్లన్నపై ముఖ్యమంత్రి వెంటనే చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. పేదరికం ఒకకులం ఒకమతంనకు పరిమితంకాదని, అన్ని కులాలో పేదలు, ధనవంతులు ఉంటారని పేర్కొన్నారు.

అగ్రవర్ణ పేదలకు ఇచ్చిన ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల జోలికి వస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు.

## హైదరాబాద్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆలోచన ఉందా? లేదా?

### లోక్‌సభలో బిజెపి ఎంపి ఈటల రాజేందర్

హైదరాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: అగ్రికల్చర్, డైరీ లాంటి లైవ్ స్టాక్ పథకాలు తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ కోరారు. లైవ్ స్టాక్ పథకాలు కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే అమలు చేస్తున్నాయని గుర్తు చేశారు. లోక్ సభలో సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడుతూ భారతదేశంలో యువశక్తి చాలా ఎక్కువ ఉందని ఐటి, మ్యానిఫ్యాక్చర్, సర్వీస్ పనివేసేవారికి నాణ్యతతో కూడిన శిక్షణ ఇవ్వ దానికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే ఆలోచన ఉందా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విదేశాలకు వెళ్లే పిల్లలకు భారత ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు ఏంటి? పాస్ పోర్టు తీసుకున్న దగ్గరి నుండి వీసా ఇప్పించడం, మంచి కంపెనీలలో ఉద్యోగం ఇప్పించడం వరకు ప్రభుత్వం సాంకేతిక సహకారం అందించాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులు ప్రదీశకరణ లేని కంపెనీలలో ఉద్యోగాలు చేస్తూ జైలుపాలు కాకుండా మోసం దుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు వివరించాలని కోరారు. 2047 వికసిత్ భారత్ కోసం ప్రధాని మోదీ ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకు యువతకు అవకాశమైన లోన్లు బ్యాంకుల ఇవ్వడానికి ఇబ్బందులు లేకుండా చేయ దానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని ప్రశ్నించారు.


సోమవారం డిటిసిసి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు


## ఎఐ యూనివర్సిటీతో పెరగనున్న ప్రతిష్ట: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: తెలంగాణ యువతను కృతిమ మేథ(ఏఐ)లో నిపుణులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఏఐ సిటీలో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం హైటెక్ సిటీలో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సేవలు అందిస్తున్న డిపాజిటరీ ట్రస్ట్, క్లియరింగ్ కార్పోరేషన్(డిటిసిసి) నూతన కార్యాలయాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా ప్రోత్సహిస్తాం. 200 ఎకరాల్లో అత్యంత ప్రతిష్మాత్మకంగా ఏటీ సిటీని నిర్మించబోతున్నాం. అక్కడే ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఈ యూనివర్సిటీ నిర్వహణలో సంబంధిత పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తాం. రాబోయే రోజుల్లో ఏఐ అంటే తెలంగాణ హైదరాబాద్ గుర్తుకు వచ్చేలా దాన్ని తీర్చి దిద్దుతాం అని పేర్కొన్నారు. రోజురోజుకీ టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. అదే సమయంలో కొత్త కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. యువత కొత్తగా ఆలోచించి వీటికి పరిష్కారాలను నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. హైదరాబాద్ అనగానే అందరికీ కేవలం సాఫ్ట్‌వేర్ కంపెనీలే గుర్తుకొస్తాయి. కానీ ఇక్కడ అన్ని రంగాలకు చెందిన కంపెనీలున్నాయి. డిటిసిసి భారత్‌లో తన రెండో కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ సుమారు 500 మందికి కొత్తగా ఉపాధి లభించబోతుందన్నారు. రాబోయే రోజుల్లో 2వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. వీటిలో అధిక శాతం తెలంగాణ యువతకు ఇవ్వాలని కోరగా అందుకు యాజమాన్యం అంగీకరించింది. అందుకు వారికి ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిసిసి చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ రెనీ లారోకే మోరేస్, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ లిన్ బిషప్ తదితరులు పాల్గొన్నారు.

## నాగేశ్వర్ రెడ్డికి పద్మవిభూషణ్ రావడం తెలుగు వారికి గర్వకారణం: మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: డాక్టర్ నాగేశ్వర్ రెడ్డికి పద్మవిభూషణ్ అవార్డు రావడం తెలుగు వారందరికీ గర్వకారణమన్నారు రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. రాబోయే రోజుల్లో ఆయనకు భారతరత్న, నోబెల్ బహుమతి అందుకునే స్థాయికి ఎదగాలని కోరుకుం టున్నట్టు మంత్రి తెలిపారు. పద్మవిభూషణ్ అవార్డు వచ్చిన సందర్భంగా ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ డి నాగేశ్వర్‌రెడ్డిని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోమవారం సన్మానిం చారు. వైద్యరంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న డాక్టర్ డి నాగేశ్వర్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డుతో సత్కరించడం తెలుగు వారం దరికి గర్వకారణ మన్నారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగంలో వారు చేసినంత పరిశోధనలు, ఆవిష్కరణలు మరో డాక్టర్ చేసి ఉండరంటే అతిశయోక్తి కాదన్నారు. ఆయన స్వయంగా పరిశోధించి ఆవిష్కరించిన ప్యాంక్రియాటిక్ ఫ్లూయిడ్ కలెక్షన్స్ సరిదిద్దే నాగి స్టెంట్ ఇవ్వాల ప్రపంచవ్యా ప్తంగా ఎందరికో ప్రాణం పోస్తుందన్నారు. షుగర్ వ్యాధిగ్రస్తులను సైతం తన పరిశోధనలతో పునర్జన్మను ప్రసాదిస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. నాగేశ్వర్ రెడ్డి గొప్పతనం మాటల్లో చెప్పుకునేది కాదని.. ప్రపంచంలో నెం బర్1 గ్యాస్ట్రో ఎంటరాలజీ డాక్టర్‌గా మన తెలంగాణ గడ్డమీద నుంచి సేవ లందించడం మన అదృష్టమన్నారు.

## కాంగ్రెస్‌నేత శశిథరూర్‌కు ఢిల్లీ హైకోర్టు సమన్లు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3: కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్‌కు ఢిల్లీ హైకోర్టుసమన్లు జారీచేసింది. బిజెపి నాయకుడు రాజీవ్‌చంద్రశేఖర్ దాఖలుచేసిన పరువు నష్టం కేసులో శశిథరూర్‌కు న్యాయమ ఊర్తి జస్టిస్ పురుశైంద్రకుమార్ కౌరవ్ సమన్లుజారీచేసి ఈ కేసు ను ఏప్రిల్ 28వ తేదీకి వాయిదావేసారు. ఆయన దాఖలుచేసిన పిటిషన్‌ను ఒక వ్యాజ్యంగా నమోదు చేస్తామని స్పష్టంచేసారు. తాను దాఖలుచేసిన పిటిషన్‌లో రాజీవ్‌చంద్రశేఖర్ తనపట్ల కించపరిచే వ్యాఖ్యలుచేసారని 2024 ఏప్రిల్‌లో ప్రజాసభల్లోనే అవమానకరంగా మా ట్లాడి తన ప్రతిష్టకు భంగం కలిగించారని ఆరోపించారు. ఇలాంటి అభ్యం తరకర వ్యాఖ్యలుచేయవద్దని పదేపదే స్పష్టం చేసామని, బహిరంగక్షమాపణ చెప్పాలని కోరినట్లు తెలిపారు. శశిథరూర్ స్పందించకపోవడంతో ఆయనపై పరువునష్టంకేసును దాఖలుచేసారు. పదికోట్ల రూపాయలు తన పరువుకు నష్టం కలిగించినందుకు పరిహారం చెల్లించాలని, బహిరంగక్షమా పణలు చెప్పాలని రాజీవ్‌చంద్రశేఖర్ డిమాండ్ చేసారు. ఆయన తరచూచేసిన వ్యాఖ్య లతోపాటు ఒక టెలివిజన్ ఛానల్‌కు ఇచ్చిన ఛానల్‌లో తన పట్లచేసిన వ్యాఖ్యలను కూడా ఈకేసులో ప్రస్తావిం చారు. 2024లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసారన్నారు. లాసంస్థ కరంజావాలా అండ్ కం పెనీ రాజీవ్ తరపున ఈ కేసును దాఖలు చేసింది.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే కుమారుని ఆత్మహత్య



పాట్నా, ఫిబ్రవరి 3: బీహార్ ఎమ్మెల్యే షకీల్ అహ్మద్‌ఖాన్ కుమారుడు ఆత్మ హత్య చేసుకన్నట్లు కుటుంబసభ్యులు ధృవీకరించారు. తనతండ్రి ఉంటున్న ఫ్లాట్‌లోనే పాట్నాలో 17 ఏళ్లకుమారుడు చనిపోయాడు. ప్రతిష్టాత్మకమైన స్కూలులో 12వ తరగతి చదువుతున్న ఈ మైనర్ బాలుడు గదిలోని సీలింగ్‌ఫ్యాన్‌కు ఉరివేసుకునివేలాడుతూ కనిపించినట్లు పోలీసులు తెలిపారు. సంఘటన సమాచారంఅందుకున్న వెంటనే పోలీసులు, ఫోరెన్సిక్ బృందాలు సీన్‌లోకి వచ్చేసాయి. పాట్నా ఎస్‌ఎస్‌పి ఆకాశ్‌కుమార్ మాట్లాడుతూ శాస్త్రీయ మైన ఆధారాలకోసం ప్రయత్నిస్తున్నామని అన్నికోణాలనుంచి ఈ కేసు దర్యాప్తుచేస్తామని చెప్పారు. మృతదేహాన్ని పోస్టు మార్టంకోసం పంపించామని, నివేదిక వస్తేనే మైనర్ మరణానికి గల కారణాలు ధృవపడతాయని చెప్పారు. బీహార్ కాం గ్రెస్ చీఫ్ అఖిలేష్‌ప్రసాద్‌సింగ్ ఎమ్మెల్యే కుమారుని మరణంపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.

# 7న 'తండేల్' భారీ రిలీజ్

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషన్స్ కంటెంట్ హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేసింది. ఈ రోజు




'తండేల్' జాతర ఈవెంట్ నిర్వహించారు మేకర్స్. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. తండేల్ జాతర ఈవెంట్‌లో హీరో అక్కినేని నాగచైతన్య మాట్లాడుతూ, అతిధులకు ప్రేక్షకులకు, అక్కినేని అభిమానులందరికీ నమస్కారం. ఈ వేడుకకు వచ్చిన సందీప్ రెడ్డి వంగాకి థ్యాంక్. అరవింద్ వాసు లేకుండా నెక్స్ట్ సినిమా ఎలా ఫినిష్ చెస్తాననే భయం పట్టుకుంది. వారు సినిమాలో అంతలా కాంట్రిబ్యూట్ చేస్తారు. గీత ఆర్ట్స్ పేరు నా కెరీర్‌లో టాప్‌లో వుంటుంది. తండేల్ నా కెరీర్‌లో చాలా స్పెషల్ మూవీ.తండేల్ రాజుకి నాకు రియల్ లైఫ్‌లో చాలా డిఫరెన్స్ వుంటుంది. ఈ క్యారెక్టర్ నేను చేయగలనని నమ్మిన వాసు, చందుకి థాంక్ యూ. క్యారెక్టర్‌లోకి ట్రాన్స్ ఫర్మేషన్ అవ్వడానికి చాలా టైం ఇచ్చారు. చందుతో ఇది మూడో సినిమా. నన్ను చాలా డిఫరెంట్‌గా ప్రజెంట్ చేస్తాడు. సాయి పల్లవి అద్భుతమైన నటి. తనని అందరూ ఇష్టపడతారు. తను చాలా పాజిటివ్ పర్శన్. ఈ సినిమాకి ట్రూ రాక్ స్టార్ దేవి. చార్ట్ బస్టర్ సాంగ్స్ ఇచ్చారు. డీవోపీ శాం, ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర లిరిక్ రైటర్స్ టీం అందరికీ థ్యాంక్ యూ. శ్రీకాకులం వచ్చిన మత్స్యకారుల కుటుంబాలకి ధన్యవాదాలు. వారి వలనే నా క్యారెక్టర్‌కి ఒక ఐడియా వచ్చింది. వారికి సముద్రం తప్పితే మరొకటి తెలీదు. వారు లేకపోతే ఈ సినిమా లేదు. వారి నుంచి చాలా నేర్చుకున్నాను. ఫిబ్రవరి 7 థియేటర్స్ లో దుల్లకొట్టేద్దాం అన్నారు. హీరోయిన్ సాయి పల్లవి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. దేవిశ్రీ ప్రసాద్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఆయన డ్యాన్స్ చేస్తూనే సాంగ్స్ కంపోజ్ చేస్తారు. అందుకే పాటల్లో అంత ఎనర్జీ వుంటుంది. ఇందులో బ్యూటీఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. శ్యాం దత్ విజువల్స్ ఫెంటాస్టిక్ విజువల్స్ ఇచ్చారు. నాగేంద్ర ప్రతి సెట్‌కి లైఫ్ తీసుకొచ్చారు. ఈ సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరునా థాంక్స్. అరవింద్ నాకు తండ్రిలాంటి వారు. బన్నీవాసు చాలా పాషన్ తో సినిమాని చేశారు. వారి నిర్మాణంలో వర్క్ చేయడం చాలా ఆనందంగా వుంది. సందీప్ రెడ్డి వంగా ఫిల్టర్ లేకుండా మాట్లాడతారు. ఫిలిం మేకర్‌కి ఆ వాయిస్ వుండాలి. ఆయన ఈ వేడుకకు రావడం ఆనందంగా వుంది. చైతన్య ఈసినిమా కోసం చాలా ట్రాన్స్‌ఫార్మ్అయ్యారు. ఈ సినిమా కోసం ఆయనలో ఓ ఆకలి కనిపించింది. చాలా హార్డ్ వర్క్ చేశారు. శ్రీకాకుళం నుంచి వచ్చిన అందరికీ థ్యాంక్ యూ. మేము మీ సినిమానే తీశాం. చాలా మంచి సినిమా ఇది. మీ అందరికీ నచ్చాలని కోరుకుంటున్నాను అన్నారు. డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ, 'తండేల్' ట్రైలర్ టీజర్ సాంగ్స్ ఏది చూసి సినిమాలో ఎమోషనల్ కనెక్ట్ కనిపిస్తోంది. సాయి పల్లవి చైతన్య కెమిస్ట్రీ చాలా రియల్‌గా అనిపిస్తోంది. బన్నీ వాసు ఆల్ ది వెరీ బెస్ట్. కేడీ సినిమాకి వర్క్ చేసినప్పుడు చైతన్య సెట్స్‌కి వచ్చేవారు. అప్పుడే ఆయన నాకు చాలా నచ్చారు. ఆయన బయట వేసుకునే కాస్ట్యూమ్స్ నా సినిమాలకి రిఫరెన్స్‌గా చూపిస్తాను. దేవిశ్రీ సర్ మ్యూజిక్‌కి హ్యాట్సప్ అన్నారు.

# 'కన్నప్ప' నుంచి ఎక్సైటింగ్ ప్రభాస్ లుక్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' సినిమాను మోహన్ బాబు అత్యంత భారీ ఎత్తున నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. కన్నప్ప చిత్రాన్ని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో ప్రమోషన్స్ పెంచేశారు. ప్రతీ సోమవారం కన్నప్ప చిత్రంలోని పాత్రకు సంబంధించిన అప్డేట్ ఇస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా సోమవారం నాడు కన్నప్ప నుంచి ప్రభాస్ పాత్రను రివీల్ చేశారు. రుద్రుడిగా ఈ చిత్రంలో ప్రభాస్ అద్భుతంగా కనిపించబోతున్నాడు. ప్రళయ కాల రుద్రుడు.. త్రికాల మార్గదర్శకుడు.. శివాజ్ఞ పరిపాలకుడు అంటూ ప్రభాస్ పోషిస్తున్న పవర్ ఫుల్



పాత్రను అందరికీ పరిచయం చేశారు. ప్రభాస్ వేషధారణ, లుక్ చూస్తుంటే దైవత్వం ఉట్టి పడేలా కనిపిస్తోంది. ఇప్పటికే కన్నప్ప నుంచి శివుడిగా అక్షయ్ కుమార్, పార్వతీ మాతగా కాజల్ ఫస్ట్ లుక్ పోస్టర్లను చిత్రయూనిట్ రివీల్ చేసింది. కన్నప్ప చిత్రంలో మోహన్ లాల్, శరత్ కుమార్, మోహన్ బాబు, బ్రహ్మానందం వంటి మహా మహులెందరో నటిస్తున్నారు. ఇది వరకు రిలీజ్ చేసిన టీజర్ అందరిలోనూ అంచనాలు పెంచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కన్నప్ప టీం ద్వాదశ జ్యోతిర్లింగాలను సందర్శించే పనిలో పడింది. సినిమా విడుదలయ్యే లోపు పన్నెండు జ్యోతిర్లింగాలను దర్శించుకుంటానని విష్ణుమంచు తెలిపారు.

# లాంఛనంగా 'సతీ లీలావతి' ప్రారంభం

ప్రముఖ నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్స్ సమర్పణలో వైవిధ్యమైన పాత్ర లతో కథానాయికగా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించు కున్న లావణ్య త్రిపాఠి, మలయాళ నటుడు దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో ప్రొడక్షన్ నం.1గా భీమిలీ కబడ్డీజట్టు, ఎస్.ఎం.ఎస్ (శివ మనసులో శృతి)తదితర విభిన్న చిత్రాల దర్శకుడు తాతినేని సత్య దర్శకత్వంలో నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి నిర్మాతలుగా రూపొందుతోన్న చిత్రం 'సతీ లీలావతి'.

సోమవారం ఉదయం ఈ సినిమా పూజా కార్యక్రమాలు రామోజీ ఫిల్మ్ సిటీలోని సంఘి హౌస్‌లో జరిగాయి. ఈ కార్యక్రమంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, చిత్ర సమర్పకులు జెమినీ కిరణ్, నిర్మాతలు హరీష్ పెద్ది, వి.ఆనంద ప్రసాద్, అన్నే రవి, డైరెక్టర్ తాతినేని సత్య తండ్రి, సీనియర్ డైరెక్టర్ టి.ఎల్.వి.ప్రసాద్ సహా పలువురు సినీఇండస్ట్రీ ప్రముఖులు పాల్గొన్నారు.



ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత హరీష్ పెద్ది క్లాప్ కొట్టారు. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా, సీనియర్ డైరెక్టర్ టి.ఎల్.వి.ప్రసాద్ గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు తాతినేని సత్య 'ఆహ్లాదాన్ని కలిగించే చక్కటి ఎంటర్‌టైనర్‌గా 'సతీ లీలావతి' రూపొందుతుంది. మనస్ఫూర్తిగా నవ్వుకునే రొమాంటిక్ డ్రామాగా అన్నివర్గాల ప్రేక్షకులను మెప్పించే అంశాలతో సినిమా తెరకెక్కు తుంది. లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ జోడీ ఫ్రెష్ లుక్‌తో మెప్పించనున్నారు.

# 'ప్రొడక్షన్ నం.7' నుంచి 'కె-ర్యాంప్'

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం గతేడాది 'క' సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేశారు. ఆయన కెరీర్‌లోనే 'క' సినిమా హయ్యస్ట్ గ్రాసర్‌గా నిలిచింది. అలాంటి డిఫరెంట్ సబ్జెక్ట్ తరువాత కిరణ్ అబ్బవరం ఎలాంటి సినిమా చేస్తారు? ఎలాంటి సబ్జెక్టులు ఎంచుకుంటారు? అన్న కుతుహలం ఆడియెన్స్‌లో పెరిగిపోయింది. ఈ క్రమంలో కిరణ్ అబ్బవరం 11వ ప్రాజెక్ట్ అప్డేట్ వచ్చింది. 'సామజవరగమన', 'ఊరుపేరు భైరవకోన' వంటి బ్లాక్ బస్టర్‌ల తరువాత హాస్య మూవీస్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నంబర్ 7గా సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ నిర్మిస్తున్న కొత్త ప్రాజెక్ట్‌కి 'రేర్యాంప్' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ మూవీని సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ 'రేర్యాంప్' సినిమాకు కొత్త డైరెక్టర్ జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. సోమవారం జరిగిన ఈ సినిమాకు పూజా కార్యక్రమానికి దిల్ రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి క్లాప్ కొట్టారు. నిర్మాత అనిల్ సుంకర కెమెరా స్విచ్చాన్ చేశారు. డైరెక్టర్స్ విజయ్ కనకమేడల, రామ్ అబ్బరాజు, యదు వంశీ, రైటర్ ప్రసన్న స్క్రిప్ట్ అందజేశారు. యోగి ఫస్ట్ షాట్ డైరెక్షన్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు ధీరజ్ మొగిలినేని, వంశీ నందిపాటి, సీనియర్



నరేష్ పాల్గొన్నారు. తాజాగా రిలీజ్ చేసిన టైటిల్ పోస్టర్ చూస్తుంటే నిజంగానే ర్యాంప్ ఆడించేలా ఉన్నారు. ఇదేదో యాక్షన్ సీక్వెన్స్‌కు సంబంధించిన స్టిల్‌లా కనిపిస్తోంది. కిరణ్ అబ్బవరంను పూర్తిగా చూపించలేదు గానీ.. చుట్టూ ఆ మందిని చూస్తుంటే భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను ప్లాన్ చేసినట్టుగానే ఉన్నారు. టైటిల్ లోగోలో ఉన్న ఆ బొమ్మ, ఆ మందు సీసా, ఆ ఫుట్ బాల్‌ను చూస్తుంటే అందరిలోనూ ఆసక్తిరేకెత్తించేలా ఉన్నాయి.



నభా నటేష్ నయా లుక్

# త్వరలోనే 'అసుర సంహారం' షూటింగ్

క్రైమ్, సస్పెన్స్, థ్రిల్లర్ చిత్రాలకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. ప్రస్తుతం డిఫరెంట్ కాన్సెప్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలని చూసేందుకు ఆడియెన్స్ ఆసక్తిని చూపిస్తున్నారు. ఈ క్రమంలో 750 చిత్రాలకు పైగా నటించి మెప్పించి తనికెళ్ల భరణి ప్రస్తుతం ప్రధాన పాత్రలో 'అసుర సంహారం' అనే చిత్రాన్ని చేస్తున్నారు. ఈ మూవీని శ్రీ సాయి ప్రవర్తిక బోయళ్ళ సమర్పణలో శ్రీ సాయి తేజో సెల్యూలాయిడ్స్ బ్యానర్ మీద సాయి శ్రీమంత్, శబరిష్ బోయెళ్ళ నిర్మించనున్నారు.



ఈ మూవీకి కథ, స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వం ఇలా అన్నిం టిని కిషోర్ శ్రీకృష్ణ హ్యాండిల్ చేయనున్నారు. అసుర సంహారం సినిమాలో తనికెళ్ల భరణితో పాటుగా.. మిధున ప్రియ ప్రధాన పాత్రలో నటించనున్నారు. విలేజ్ క్రైమ్ డ్రామాగా రూపొం దుతున్న ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమాలో ఇతర తారాగణం గురించి, ఇతర వివరాల గురించి త్వరలోనే ప్రకటించనున్నారు. ఈ మూవీలో తనికెళ్ల భరణి విలేజ్ డిటెక్టివ్‌గా ఓ విభిన్నమైన పాత్రలో ప్రేక్షకులను అలరించనున్నారు. నటీనటులు: తనికెళ్ల భరణి, మిధున ప్రియ తదితరులు.

# 'ప్రేమిస్తావా'కు భారీ రెస్పాన్స్

ఆకాష్ మురళి, అదితి శంకర్(స్టార్ డైరెక్టర్ శంకర్ కుమార్తె) జంటగా 'పంజా'ఫేం విష్ణు వర్ధన్ తెరకెక్కించిన రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ 'ప్రేమిస్తావా'. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా తమిళంలో 'నేసిప్పాయా' పేరుతో విడుదలై బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ 'ప్రేమిస్తావా' అనే టైటిల్‌తో జనవరి 31న తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేసిన ఈ సినిమా అందరినీ అలరించి సూపర్ హిట్ అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది. సక్సెస్ మీట్‌లో హీరో ఆకాష్ మురళి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ముందుగా ఆడియన్స్ సపోర్ట్‌కి థ్యాంక్. నన్ను తెలుగు ఇండస్ట్రీలోకి ఎంతో ప్రేమతో వెల్ కమ్ చేయడం ఆనందంగా వుంది. చాలా మంది ఆడియన్స్ ఇది నా డెబ్యు సినిమాలా అనిపించడం లేదని చెప్పడం గొప్ప కాంప్లిమెంట్‌గా భావిస్తున్నాను. సినిమాకి వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందంగా వుంది. తెలుగులో సినిమాలు చేయాలని వుంది. ఇంత ప్రేమని అందించిన ఆడియన్స్‌కి థాంక్ యూ సో మచ్. ఇందులో లవ్ స్టొరీ అందరూ రిలేట్ చేసుకునేలా వుందనే కాంప్లిమెంట్స్ రావడం ఆనందంగా వుంది. చేజ్ సీన్స్‌ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. సినిమా మీ అందరికీ నచ్చడం చాలా సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. డైరెక్టర్ విష్ణు వర్ధన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. తెలుగు లో సినిమా చాలా అద్భుతంగా రీచ్ అయ్యింది. స్క్రీన్స్ పెరుగుతున్నాయని మైత్రీ వారు చెప్పడం చాలా ఆనందంగా అనిపించింది. మాకు సపోర్ట్ చేసిన మీడియాకు, ఆడియన్స్‌కు థాంక్ యూ సో మచ్. మీ సపోర్ట్ ఎప్పుడూ ఇలానే వుండాలని కోరుకుంటున్నాను. రిలేషన్షిప్ నేపథ్యంలో జరిగే రొమాంటిక్ డ్రామా ఇది. పోర్చుగల్ లొకేషన్ తీసిన సీన్స్ చాలా భారీ ఖర్చుతో తీయడం జరిగింది. జైలు సెటప్ కూడా అద్భుతంగా వుంది. యాక్షన్ సీన్స్ చేయడం చాలా డిఫికల్ట్. ఇందులో వుండే క్రైమ్ ఎలిమెంట్ అందరినీ సర్ప్రైజ్ చేస్తోంది. ఆకాష్ చాలా ట్యాలెంటెడ్. చాలా చక్కగా నటించాడు. తనే రియల్‌గా స్టంట్స్ చేశాడు. అదితి శంకర్ అద్భుతంగా నటించింది. కల్కి నటన ఈ సినిమాకి మరో ఆకర్షణ. చాలా నేచురల్‌గా చేసింది. లవ్ జోనర్ నాకు కొత్త అనుభూతిని ఇచ్చింది. రాబోయే సినిమా మరో కొత్త జోనర్ ట్రై చేయాలని వుంది. నిర్మాత స్నేహ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీ అందరి సపోర్ట్‌కు థాంక్ యూ. సినిమాకి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మంచి రివ్యూలు వచ్చాయి. మా టీం తరఫున ఆడియన్స్‌కి థాంక్ యూ సో మచ్ అన్నారు. తారాగణం: ఆకాష్ మురళి, అదితి శంకర్, ఆర్ శరత్ కుమార్, ప్రభు, కుష్బూ సుందర్.



# 14న 'ఇట్స్ కాంప్లికేటెడ్'

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ రొమాంటిక్ కామెడీ చిత్రం కృష్ణ అండ్ హిస్ లీల. 2020లో కరోనా మహమ్మారి సమయంలో నేరుగా విడుదలైన ఈ సినిమా ఇన్స్టంట్ హిట్ సాధించింది. రవికాంత్ పెరెపు దర్శకత్వంలో రానా దగ్గుబాటి, సంజయ్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం లవ్ స్టోరీ పై ఒక రిఫ్రెషింగ్ టేక్, ఇందులో శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలిని వడ్నికట్టి కీలక పాత్రల్లో నటించారు. ఇప్పుడు, రానా దగ్గుబాటి ఈ పాపులర్ చిత్రాన్ని ప్రేమికుల రోజున థియేటర్లలో విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నారు. డిజిటల్ లో మాత్రమే విడుదలైన ఈ చిత్రం ఫిబ్రవరి 14న కొత్త ట్విస్ట్‌తో థియేటర్లలోకి వస్తుంది ఈ సినిమా టైటిల్‌ను ఇట్స్ కాంప్లికేటెడ్‌గా మార్చారు. ఈ కొత్త టైటిల్ మరింత ఆసక్తిని జోడించడమే కాకుండా, సినిమా కంటెంట్‌కి పర్ఫెక్ట్‌గా యాప్ట్ అయ్యింది. రానా దగ్గుబాటి, సిద్ధు జొన్నలగడ్డ, దర్శకుడు రవికాంత్ పెరెపు ఓ హిలేరియస్ వీడియోతో ఈ అనౌన్స్మెంట్ చేశారు. ప్రమోషనల్ యాక్టివిటీస్ గురించి కూడా హింట్ ఇచ్చారు. ట్యాలంటెడ్ శ్రీచరణ్ పాకాల సంగీతం అందించిన ఈ సినిమాకి షానియల్ డియో, సాయి ప్రకాష్ ఉమ్మడిసింగు డీవోపీగా పని చేశారు, ఇట్స్ కాంప్లికేటెడ్ హ్యూమర్, ఎమోషనల్ హై అందిస్తుందని ప్రామిస్ చేస్తోంది.



# సిసిఎల్ జెర్సీ లాంచ్ ఈవెంట్

సిసిఎల్ 11వ సీజన్ అండ్ తెలుగు వారియర్స్ థ్రిల్లింగ్ గేమ్ షెడ్యూల్‌ను ప్రకటించింది. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ (సిసిఎల్) ఫిబ్రవరి 8న బెంగళూరులో 11వ సీజన్‌ను ప్రారంభం కానుంది, ఇది మైదానంలో మరపురాని క్షణాలను అందిస్తోంది. ఈ సీజన్‌లో నాలుగుసార్లు ఛాంపియన్‌లుగా తమ లెగసీ కంటిన్యూని చేయడానికి వారి ప్రతిష్టాత్మకమైన 5వ టైటిల్ గెలుపు కోసం సిద్ధమవుతున్న బలమైన జట్టు తెలుగు వారియర్స్‌పై అందరిదృష్టి ఉంది. ఈ సందర్భంగా తెలుగు వారియర్స్ జెర్సీ లాంచ్ ప్రెస్‌మీట్ నిర్వహించింది.తెలుగు వారియర్స్ కెప్టెన్ అఖిల్ అక్కినేని మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సిసిఎల్ అందరి డ్రీం క్రికెట్. ఆ డ్రీం మాకు సిసిఎల్ రూపంలో తీరింది. ఈక్రెడిట్ విష్ణుకి ఇస్తాను. తన ఆలోచన గొప్ప విజయం సాధించింది. వెంకటేష్‌కి థాంక్ యూ. ఆయన సపోర్ట్‌ని మర్చిపోలేను. మా టీం అంతా నా ఫ్యామిలీ. అన్ని సమయంలో చాలా సపోర్ట్ చేశారు. అఖిల్ పాషనేట్ క్రికెటర్. వండర్ ఫుల్ పర్శన్. తమన్ టీంలో స్పిరిట్‌ని తీసుకొస్తుంటారు. మాస్పాన్సర్స్ అందరికీ థాంక్ యూ అన్నారు. అశ్విన్ మాట్లాడుతూ, విష్ణు అన్న చాలా సక్సెస్ ఫుల్‌గా సీజన్ రన్ చేస్తున్నారు.మేమంతా చాలా పాషన్‌తో ఆడుతున్నాం. ఐదోసారి కప్ తీసుకొస్తామని మా టీం అందరి తరఫున చెబుతున్నాను. రఘు మాట్లాడుతూ, సిసిఎల్‌ని ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో నిర్వహిస్తున్న విష్ణు థ్యాంక్ యూ. నాలుగు స్టార్లు కప్పుకొట్టాం. ఈసారి మళ్ళీ కప్పు కొడతాం అన్నారు. ఆది మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. తెలుగు వారియర్స్ కెప్టెన్ అఖిల్ మాకు విరాట్ కోహ్లీ లాంటి ప్లేయర్, చాలా పాషన్‌తో ఆడుతున్నాం.




14 ఏళ్ల జర్నీ. గ్లింప్స్‌లో చూస్తే ఓ చోట మరీ చిన్నపిల్లాడిలా కనిపించాను. సిసిఎల్ ఆడుతూ పెరిగాను. విష్ణు, సచిన్ పాషన్‌తో ఇది సాధ్యపడిందని భావిస్తున్నాను. మేము నాలుగు సార్లు టైటిల్ గెలిచాం. ఈ సారి కూడా టైటిల్ కొట్టి ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలుస్తామనే నమ్మకం వుంది. అన్నిటికంటే అందరినీ ఎంటర్‌టైన్ చేయాలనే పాషన్‌తో వస్తున్నాం. 14, 15 ఉప్పల్ స్టేడియంలో ఆడుతున్నాం. అందరూ వచ్చి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాము అన్నారు. ఎస్ఎస్ తమన్ మాట్లాడుతూ, క్రికెట్ అనేది నా చైల్డ్ వుడ్ డ్రీం. సిసిఎల్ ఫార్మెట్ నా డ్రీంనితీర్చింది. దేశంలోని ప్రముఖ మైదానాల్లో క్రికెట్ ఆడటం ఓ అదృష్టం. అఖిల్ అగ్రెసివ్ కెప్టెన్. తన ఎత్తుగడలు అద్భుతంగా వుంటాయి. తనలో చాలా ఫైర్ వుంది. క్రికెట్ మాకు చాలా ఎనర్జీ ఇస్తోంది. మాది చాలా క్రేజీ టీం. సచిన్ టీంకి ఓనర్‌తో పాటు ఆటగాడిగా బిగ్గెస్ట్ స్ట్రెంత్. మూడు నెలలుగా చాలా ప్రాక్టీస్ చేశాం. ఈసారి తప్పకుండా కప్ కొడతాం. విష్ణు చాలా పాషన్‌తో సీజన్స్‌ని ముందుకు తీసుకుతీసుకెళ్తున్నారు. అందరికీ థాంక్ యూ సో మచ్ అన్నారు. సచిన్ జోషి మాట్లాడుతూ, ఇండియాలో

# నిర్మలమ్మ బడ్జెట్‌లో 'శారీ' ప్రత్యేకత



ఏటా బడ్జెట్ వేళ ఆర్థిక కేటాయింపుల పైనే కాదు.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ధరించే చీరల పైనా అందరి దృష్టి నెలకొంటుంది. దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా, హుందాతనాన్ని ద్విగుణీకృతం చేసేలా ఆమె ఏంచుకునే చీరలంటే ఎంతోమంది మహిళలకు ఆసక్తి. ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఎక్కువగా చేనేత చీరలకే ప్రాధాన్యమిస్తోన్న నిర్మలమ్మ.. ఏటా బడ్జెట్ రోజున ఎంచుకునే చీరలకు ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. తాజాగా బడ్జెట్ వేళ.. అలాంటి ఓ ప్రత్యేకమైన చీరలోనే దర్శనమిచ్చారామె. అయితే ఇప్పటివరకు బడ్జెట్ రోజున ఆమె ధరించిన చీరలన్నీ తాను ముచ్చటపడి కొనుక్కున్నవైతే.. ఈ ఏడాది కట్టుకున్న చీర మాత్రం ఓ కళాకారిణి తనకు బహుమతిగా అందించిన చీర కావడం విశేషం! ఇలా ఈసారి సైతం ప్రత్యేకతను సంతరించుకున్న నిర్మలమ్మ చీరకట్టు నెట్టింట్లో వైరల్‌గా మారింది. ఎదుటివారు మనకు ఆత్మీయంగా ఇచ్చే కొన్ని బహుమతుల్ని ఎంతో అపురూపంగా దాచుకుంటాం. సందర్భం వచ్చినప్పుడు వాటి గురించి అందరికీ తెలియజేస్తాం. ఈ ఏడాది బడ్జెట్ సందర్భంగా నిర్మలమ్మ కూడా అదే చేసింది. నాలుగేళ్ల క్రితం బిహార్ మధుబనీ ప్రాంతంలో జరిగిన ఓ సమావేశానికి వెళ్లారు నిర్మల. ఈ కోరికనే అక్కడి మధుబనీ కళాకారిణి దులారీ దేవి.. తన స్వహస్తాలతో రూపొందించిన ప్రత్యేకమైన చీరను ఆర్థిక మంత్రికి బహుకరించారు. అంతేకాదు.. ఈ చీరను బడ్జెట్ రోజున కట్టుకోవాలనీ కోరారామె. అయితే ఇన్నాళ్లూ ఈ అమూల్యమైన చీరను బీరువలో భద్రంగా దాచుకున్న నిర్మలమ్మ.. తాజాగా దీన్ని బయటికి తీశారు. నేటి బడ్జెట్ రోజున ధరించి.. దులారీకి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారామె. క్రీం కలర్ చీరపై మధుబనీ పెయింటింగ్ వేసి ఎంతో అందంగా దీన్ని రూపొందించారామె. ఈ చీరకు మ్యాచింగ్ ఎరుపు రంగు ప్లెయిన్ బ్లౌజ్ వేసుకున్న నిర్మలమ్మ.. సింప్లీ సూపర్ అంటూ అందరిచేత కితాబునందుకున్నారు. ఇక ఈ చీర డిజైన్ చేయడానికి తనకు నెల రోజుల సమయం పట్టిందంటున్నారు దులారీ. సీతారామన్ జీ మిథిలా చిత్రకళ సంస్థకు వచ్చినప్పుడు ఈ చీరను ఆమెకు బహుకరించాను. 'బంగ్లోరీ సిల్క్‌గా పిలిచే ఈ శారీని రూపొందించడానికి నాకు నెల రోజులు పట్టింది. ఆమెను ఈ చీరలో చూడడం చాలా సంతోషంగా ఉంది. ఇది నాకో గొప్ప గౌరవం.. అంటున్నారీ మహిళా ఆర్టిస్ట్, మధుబని చిత్ర కళాకారిణిగా తాను చేసిన సేవలకు 2021లో 'పద్మశ్రీ' పురస్కారం కూడా అందుకుంది. □

# మహిమాన్వితమైన రథసప్తమి ..



ఈ భూమిపై సమస్త జీవరాసులు సుభిక్షంగా ఉన్నాయంటే అందుకు కారణం సూర్య భగవానుడే. ఈ కారణంగానే సూర్యుడిని భానుడని, కనిపించే దేవుడని అంటారు. మిగతా దేవుళ్ళు మనకి ప్రత్యక్షంగా కనపడరు. సూర్యుడు ఒక్కడే మనకి ప్రతినిత్యం ప్రత్యక్షంగా కనిపిస్తాడు. ఈ భూమండలం నిత్య కళ్యాణం, పచ్చ తోరణంలా కళకళలాడుతుందంటే అందుకు నిదర్శనం సూర్య భగవానుడే. అందుకే భక్తులు సూర్యుని అంతలా ఆరాధిస్తారు. మరీ ముఖ్యంగా సూర్య జయంతి రోజున భక్తులు సూర్యుణ్ణి ఎక్కువగా పూజిస్తారు.

మాఘమాసం శుక్లపక్షంలో సప్తమి తిథి రోజు సూర్య జయంతిని జరుపుకుంటారు. ఈ సూర్య జయంతిని రథసప్తమి అని, వైవత్స మన్మంతరం అని కూడా పిలుస్తారు. అంటే వైవత్స మన్మంతరం ప్రారంభమైనటువంటి రోజు. అదే సూర్య పుత్రుడైనటువంటి వైవత్స మనువు తన పాలన ప్రారంభించినటువంటి రోజు కనుక వైవత్స మన్వాది ప్రారంభమైనటువంటి రోజుగా జరుపుకునే వారు. కాలగర్భంలో ఇది కలిసిపోయింది.

రథంపై భానుడు స్వారీ చేస్తాడు. మేషం నుంచి మీనం వరకు ఉన్న 12 రాశుల ప్రయాణిస్తాడు. ఈ 12 రాశులను పూర్తి చేయడానికి సూర్య రథానికి ఏడాది సమయం పడుతుంది. సూర్య జయంతి అంటే సూర్యుడు పుట్టిన రోజే కాదు, అలాగే రథాన్నెక్కి సూర్యుడు సాగించే ప్రయాణం ఈరోజు నుంచే మొదలవుతుంది. ఒక్కో రాసిలో 30 రోజులుం టాయి. ఈ విశ్వాన్ని ఒక వృత్తంల్లా భావిస్తే దానికి 360 డిగ్రీలు ఉంటాయని గణిత శాస్త్రజ్ఞులు చెబుతారు సూర్యుడు రోజుకు ఒక డిగ్రీ చొప్పున, మాసానికి ఒక రాసి చొప్పున సంచరిస్తూ 360 రోజుల్లో ఈ వృత్తాన్ని పూర్తి చేస్తాడు. అంటే ఒక సంవత్సరంలో పూర్తి చేస్తాడన్నమాట. ఈ రోజున ఆచరించే సూర్యోపాసన ధ్యాన, స్నాన, సూర్య నమస్కారాలు మనుషులకి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. అందుకే తల స్నానం చేసేటప్పుడు రేగు ఆకులు, రేగు పళ్ళని, జిల్లేడు ఆకులని తల మీద, భుజాల మీద పెట్టుకుని స్నానం చేస్తారు. జిల్లేడు ఆకులకి ఆర్క పత్రం అని పేరు. సౌర సంబంధమైన ఆకుగా. జిల్లేడు ఆకుల్ని, రేగు ఆకుల్ని చెప్తారు. ఏడు జిల్లేడు, ఏడు రేగు ఆకుల్ని, రేగు పళ్ళని ఒంటిమీద పెట్టుకుని స్నానం చేస్తే ఔషధ గుణాలు లభిస్తాయి. ఇలా స్నానమాచరించిన తర్వాత కొత్త బట్టలు ధరిస్తారు. కుంపటి ఉంటే కుంపట్లో ఆవు పిడకలు వేసి వెలిగించి సూర్యునికి ప్రీతికరమైన పద్మ ముగ్గు వేసి ఆ పద్మములో కుంపటి పెట్టి అందులో పసుపు, కుంకుమ రాసిన ఇత్తడి గిన్నె పెట్టి ఆవుపాలు, కొత్త బియ్యం, బెల్లం, చిక్కుడు గింజలు వేసి పాయసం చేస్తారు. సూర్యుని వెలుగులు పడే ప్రదేశంలో చేసిన పాయసం మంచి అమృతతుల్యం అవుతుంది. ఏడు చిక్కుడు కాయలకి ఏడు పుల్లలని గుచ్చి రథంలా చేసి ఆ రథం మీదకి సూర్యుణ్ణి ఆవాహనం చేస్తారు. ఆదిత్య హృదయం, సూర్యాష్టకం చదివి ఇప్పుడు చేసిన ప్రసాదాన్ని నివేదన చేస్తారు పూజ అనంతరం. ఈ రోజున ఆడపడుచులంతా నోముల్ని, వ్రతాలని ప్రారంభిస్తారు. కథ చదివి అక్షంతలు తల మీద వేసుకొని సంవత్సరమంతా చేసే నోముల్ని ప్రారంభిస్తారు. ఇలా చేస్తే కుటుంబం, ఆపై సమాజం ఆయురారోగ్య ఐశ్వర్య అభివృద్ధితో తులతూగుతుంది. ప్రముఖ పుణ్యక్షేత్రాలలో కూడా ఈ రోజున ప్రత్యేక పూజలు చేసి సూర్యుని రథంపై పురవీధుల్లో ఊరేగించి అంగరంగ వైభవంగా పూజలు చేస్తారు. భక్తులు కూడా విశేషంగా పాల్గొని ఎర్రని పూలు, ఎర్రచందనం సమర్పించుకొని శుభ ఫలితాలు పొందుతారు. పుణ్యాన్ని ప్రసాదించే ఈ సూర్య జయంతి మాఘమాసంలో రావడం ఎంతో విశేషం. నిజానికి ఉత్తరాయణంలో మకర సంక్రాంతి ప్రారంభమైనా, రథసప్తమి నుంచే ఉత్తరాయణం స్ఫూర్తి పరిపూర్ణంగా గోచరిస్తుంది. దక్షిణాయనం నుంచి పూర్తిగా విముక్తుడైన భాస్కరుడు ఈరోజు నుంచే ఉత్తర దిక్కుగా ప్రకాశిస్తాడు. ఇలా ప్రకాశించే సూర్యుడే సౌర కుటుంబంలోని అన్ని ప్రాణులకు జీవరాశులకు ఆత్మ. కాబట్టి సూర్యోపాసన చేస్తే రుణ, రోగ, శత్రు బాధలు నశిస్తాయి. మనం మంత్రపుష్పాలలో ఒకటిగా పేర్కొనే "యోపం, పుష్పం, వేద, పుష్పావన్, ప్రభావం, పసుమాన్, భవతి" అనే వాక్యాలు దీనికి సంబంధించినవే. అలాగే సూర్యకాంతిలోని కిరణాల ప్రభావం శరీరాన్ని సహజ సిద్ధంగా, సంపూర్ణ ఆరోగ్యంతో ఉంచుతుంది. సూర్యకిరణాలు శరీరంపై తప్పక ప్రసరించాలి. అందుకే పండితులు చెప్తారు సంధ్యా వందనం, సూర్య నమస్కారాలు అర్ఘ్య ప్రధానం మొదలగు ప్రక్రియల్ని ప్రతినిత్యం చేస్తే సంపూర్ణ ఆరోగ్యం, అష్టైశ్వర్యాలు తప్పక లభిస్తాయి అని. సూర్య భగవాన్ కి వందనాలతో... భక్త జనకోటికి సూర్య జయంతి శుభాభినందనలు.



వైవత్సుని తండ్రి వివత్సుడు అంటే సూర్యుడు అవతరించినటువంటి రోజుగా, రథసప్తమి వేడుకగా జరుపుకుంటారు. సూర్యుడు ఏడు గుర్రాలపై దర్శన యానం ముగించి పూర్వోత్తరాది దిశగా ప్రయాణం సాగిస్తాడు. అది ఈరోజు నుంచే ప్రారంభమవుతుంది. మాఘ సప్తమి నుంచి రానున్న ఆరుమాసాలు ఉత్తరాయణ పుణ్య కాలంగా పరిగణిస్తారు. సూర్యుడు ఏడు గుర్రాలు ఏడు వారాలకి సంకేతాలు. ఏడు గుర్రాలను బీద చందస్సులు అంటారు. "గాయత్రి, త్రిష్ఠ, జగతి, అనుష్టా, పంక్తి, బృహతి, ఉష్టిక" అనే ఏడు గుర్రాల

**- పింగళి భాగ్యలక్ష్మి**



# ఈ కాలంలో జుట్టు రాలకుండా..

చల్లగాలుల వల్ల కేవలం శరీరంలోనే కాదు.. శిరోజాల్లో కూడా తేమ శాతం బాగా తగ్గిపోతుంది. ఫలితంగా జుట్టంతా అట్టకట్టినట్లు పొడిగా తయారవుతుంది. అదనంగా కుదుళ్లు బలహీనపడి జుట్టు రాలిపోయే సమస్య అధికమవుతుంది. కాబట్టి చలి బారి నుంచి శిరోజాలను కూడా సంరక్షించుకుంటూ, కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే అలలాంటి ముంగురులతో అందంగా ఉండచ్చు.

**తరచూ తలస్నానం వద్దు..!** కొందరు రోజూ తలస్నానం చేస్తే, మరికొందరు వారానికి మూడు లేదా నాలుగుసార్లు చేస్తూ ఉంటారు. శీతాకాలంలో తలస్నానం మరీ ఎక్కువగా లేదా తక్కువగా కాకుండా వారానికి రెండుసార్లు చేస్తే సరిపోతుంది. అలాగే తలస్నానానికి ఉపయోగించే షాంపూ కూడా శిరోజాలకు సరిపడినదై ఉండాలి.



**కండిషనింగ్ కూడా...** తలస్నానానికి ముందు జుట్టుకు కండిషనర్ (ప్రీవాష్ కండిషనర్స్) తప్పకుండా అప్లై చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల కుదుళ్ల బలంగా ఉంటాయి. షాంపూలో ఉండే రసాయనాల ప్రభావం కూడా జుట్టుపై అంతగా ఉండదు.

**బియ్యం పడి మద్దు..** ఈ కాలంలో వాతావరణం చల్లగా ఉంటుంది, వేడినీటితో స్నానం చేయడం సహజం. అయితే స్నానానికి బాగా వేడిగా ఉన్న నీళ్లను ఉపయోగించకూడదు. గోరు వెచ్చని నీటిని ఉపయోగించాలి. ఎక్కువ వేడిగా ఉన్న నీటిని ఉపయోగిస్తే చర్మం, శిరోజాల్లోని సహజ నూనెల శాతం తగ్గిపోయి పొడిగా, నిర్జీవంగా మారిపోతాయి. అలాగే జుట్టుకు సంబంధించి ఎక్కువ వేడిని ఉత్పత్తి చేసే వస్తువులు కూడా వాడకపోవడం మంచిది. అంటే డ్రయర్స్, కర్లర్స్, స్ట్రయిటనర్స్.. మొదలైన వాటిని దూరంగా ఉంచాలి. టవల్తో తుడుచుకుని ఆరబెట్టుకునే విధానానికే పరిమితం కావాలి. అలాగే కండిషనర్ పెట్టుకున్న తర్వాత వేడి నీళ్లలో ముంచిన టవల్ను తలకు చుట్టు కున్నా కుదుళ్లకు మంచి పోషణ అంది బలం చేకూరుతుంది.



**నూనె కూడా..** చలికాలంలో శిరోజాలకు ఎంత తరచుగా నూనె పెడితే అంత మంచిది. ఇది జుట్టులోని తేమ శాతం ఎక్కువ సమయం నిలిచి ఉండటానికి బాగా ఉపకరిస్తుంది. అలాగే దువ్వుకోవడానికి ఉపయోగించే దువ్వెన కూడా సరైనది ఎంచుకోవాలి. పళ్లు కాస్త దూరంగా, వెడల్పుగా ఉన్నవైతే మంచిది. □

# ఎండ తగలకపోవడవం వల్ల..

**అమ్మాయిల్లో, ఉద్యోగినుల్లో 'డి' విటమిన్ తగ్గుతోంది అని చాలాసార్లే వింటున్నాం కదా!** గృహిణులూ మినహాయింపేం కాదు. ఎండ పొడ తగలకపోవడమే కారణమని మనకి తెలుసు. కానీ ఇదే రాత్రులు నిద్ర పట్టకపోవడానికి దారితీస్తోందని తెలుసా? సమయం ఎంతవుతోందో మనకి ఎలా తెలుస్తుంది? గడియారం ద్వారానే కదా. అది లేని 'సమయంలో సూర్యుడి గమనం ఆధారంగా అంచనా వేసేవారు. దాన్నిబట్టి రోజువారీ పనులు చేసుకునేవారు. మన శరీరంలో జీవక్రియలు సక్రమంగా జరిగేలా చూస్తే ఓ ప్రక్రియ ఉంటుంది. దాన్ని సర్కాడియన్ రిథమ్ అంటాం. ఇదీ సూర్యకాంతి ఆధారంగా పనిచేస్తుంది అంటున్నారు. పరిశోధకులు. ఆ వెలుగు కళ్లకు తగలగానే శరీరం మెలటోనిన్ అంటే నిద్రపుచ్చే హార్మోన్ విడుదలను ఆపేస్తుంది. దీంతో ఉత్తేజంగా మారతాం. రాత్రి కాగానే విశ్రాంతి పొందాల్సిన సమయమంటూ మెదడుకి సంకేతాలిస్తుంది. దీంతో చక్కగా నిద్రపోతాం. నిద్రనే కాదు సకాలంలో ఆకలవ్వాలన్నా... శరీరంలో హార్మోన్లు సక్రమంగా విడుదల అవ్వాలన్నా ఈ ప్రక్రియలన్నీ సవ్యంగా జరగాలి. అలా జరగా లంటే ఎండపొడ తగలాలి. లేదంటే



జీవక్రియలన్నీ అస్తవ్యస్తమవుతాయి.. కాబట్టే వేళ ఆకలి అవ్వడం, రాత్రులు నిద్ర రాకపోవడం... పగలు కునుకుపాట్లు పడ టం వంటివన్నీ. అంటే పొర పాటున గడియారం తప్పుగా నడవడమో ఆగి పోవడమో. జరిగింద నుకోండి... ఏమవు తుంది? సరిగా గమనించలేదో... పనులన్నీ అస్తవ్యస్తమవుతాయి. అవునా? శరీరంలో కూడా అలాగే జరుగుతుంది. అందుకే దాన్ని గాడిన పెట్టాలి. అలా జరగాలంటే శరీరానికి ఎండ తగలాలి. అది కూడా మనం లేచిన గంట లోపు జరిగేలా చూసు కోవాలి. ఈ చిన్నపని జీవక్రియలన్నీ సక్రమంగా జరిగేలా చేయడంతో పాటు సకాలంలో నిద్ర పోయేలా అది కూడా గాఢనిద్రని అందిస్తుందట. ప్రయత్నిం చండి మరి! □

# నిద్రలేమి అందానికి చేటు !

**అందంగా కనపడాలా... అయితే మీరెంత సేపు నిద్రపోతున్నారు? దానికీ, దీనికీ సంబంధమేంటి అంటారా?...** ఉందంటున్నారు నిపుణులు ముఖం మెరవాలంటే పక్కాగా 7 గంటలు నిద్రపోవాలట... వయసు పెరిగేకొద్దీ శరీరంలో వృద్ధాప్యఛాయలు పెరుగుతూ ఉంటాయి. దాని పర్యవసానమే చర్మం సాగడం, ముడతలు పడటం, పిగ్మెంటేషన్ తదితర సమస్యలు. వీటినుంచి ఉపశమనానికి కొలాజెన్ సహాయపడుతుంది. నిద్ర దీని సహజ ఉత్పత్తికి దోహదం చేస్తుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాదు, తగినంత నిద్రలేకుంటే కళ్లకింద నల్లటి వలయాలు, జుట్టురాలడం, మధుమేహం లాంటి సమస్యలూ మొదలవుతాయి. అయితే మారుతున్న జీవనశైలిలో మానసిక, శారీరక ఒత్తిళ్లతో నిద్రకు దూరమవుతున్న మహిళలే ఎక్కువ. వీటన్నింటిని అధిగమిస్తూ నిద్రపోయేందుకు ఈ చిట్కాలను పాటించి చూడండి. ◆ సిల్క్ పిల్లోలను ఎంపిక చేసుకోండి. ఇవి మృదువుగా ఉంటాయి. సహజనూనెలు కోల్పో కుండా, దద్దుర్లూ, దురదలూ రాకుండా కాపాడుతాయి. తిన్నాక 15 నిమి షాలైనా నడవండి. శరీరం అలసి నిద్రపడుతుంది. ◆ కనీసం 30 నిమిషాల ముందు స్క్రీన్ చూడకండి. బదులుగా పుస్తకపఠనానికి ప్రాధాన్యమి వ్వండి. ఒకే యాంగిల్లో ఎక్కువ సేపు కూర్చుని చదవడం వల్ల కండరాలకూ విశ్రాంతి లభిస్తుంది. నిద్రకూ సహాయపడుతుంది. ◆ సాయం త్రం వేళల్లో తాగే టీ, కాఫీలకు నో చెప్పండి. వీటిల్లో ఉండే కెఫీన్ నిద్రను దరిచేరనీవ్వదు. పండ్లూ, పాలూ, నట్స్ తీసుకోండి. వీటిల్లో ఉండే మెగ్నీషియం స్థాయులు మంచినిద్రనిస్తాయి. ఇవే కాకుండా ఆకుకూరలూ, డెయిరీ ఉత్పత్తుల్ని మీ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోండి. వైద్యుల సలహా మేరకు సప్లిమెంట్లనూ వాడొచ్చు. ఇవన్నీ క్రమంతప్పకుండా పాటిస్తే మంచి నిద్రతోపాటూ, అందమైన ముఖవర్చస్సునూ మీ సొంతం చేసుకోవచ్చు. □



# పూజా సామగ్రి శుభ్రం చేద్దామా !

పండుగ వస్తుందంటే చాలు... ఇంటివి శుభ్రం చేసుకోవడంతో పాటు పూజసామగ్రినీ మెరిపిస్తాం. మీకోసమే ఈ చిట్కాలు

✦ టొమాటో కెచప్లో కాస్త బేకింగ్ సోడా చల్లి ఇత్తడి, వెండి, రాగి వస్తువులను పీచుతో మృదువుగా రుద్దండి. ఇందులోని అమలతత్వం నలుపు రంగుని త్వరగా వదిలివేస్తుంది.

✦ వరిపిండిలో కాస్త వెనిగర్ కాస్త వంటసోడ కలిపి ఆ వస్తువులకు పట్టించండి. కాసేపు ఆగి పీచుతో రుద్దేయండి. కొత్తవాటిలా మెరిసిపోతాయి.



టూత్‌పేస్ట్ కాస్త నిమ్మ రసం చేర్చి పూజ వస్తువులను రుద్ది కడిగేయండి. మిలమిల లాడతాయి.



నీళ్లల్లో కాస్త నిమ్మ రసం, డిష్వాష్ లిక్విడ్, బేకింగ్ సోడా కలిపి మరిగించండి. అందులో దీపపు కుందులు, పంచపాత్ర... ఉంచి కాసేపు ఉంచి తీయండి. ఆపై బూడిదతో రుద్ది మంచి నీళ్లతో శుభ్రపరిస్తే చాలు. పై ఉత్పత్తుల్లో దేనిని ఎంచుకోవాలి... వాటిని శుభ్రపరిచాక వెంటనే మెత్తటి కాటన్ వస్త్రంతో తడిలేకుండా తుడవండి. తలతల లాడుతాయి. □

# ఆందోళన తగ్గించే కమలాలు

**ఆరెంజ్ రంగులో చూడముచ్చటగా ఉంటాయి కదూ కమలాపండ్లు. ఇవి ఆరోగ్యపరంగా అద్భుతమనే చెప్పాలి.** వీటిలో ప్రొటీన్లు, విటమిన్లు, పీచు, ఫోలిక్ యాసిడ్, పొటాషియం, సిట్రిక్ యాసిడ్, క్యాల్షియం ఇలా శరీరానికి అవసరమైనవెన్నో ఉన్నాయి. కొవ్వు అనేది లేదు. కమలలో విస్తారంగా ఉన్న సి విటమిన్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. నొప్పి, గాయాలు తగ్గుతాయి. వైరస్లు దరిచేరకుండా రక్షణ కల్పిస్తుంది. కమలాలు తినడం వల్ల చర్మ నిగారింపు పెరుగుతుంది. ఉబ్బసం, ఆర్థరైటిస్ నుంచి ఉపశమనం కలుగుతుంది. జీర్ణ ప్రక్రియ సవ్యంగా పని చేస్తుంది. మలబద్ధకం సమస్య తలెత్తింది. కంటి చూపు మెరుగుపడుతుంది.




వంతులు, వికారం, తలనొప్పి తగ్గుతాయి. రక్తంలో చక్కెర స్థాయి పెరగదు. ఊబకాయం రాదు. ఎనీమియా బారి నుంచి బయట పడొచ్చు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. ఈ పండ్లు స్ట్రెస్ హార్మోనుల విడుదలను కొంతవరకు అరికడతాయి కనుక ఒత్తిడి, ఆందోళనల నుంచి బయట పడొచ్చు. అనేక క్యాన్సర్లను నిరోధిస్తుందని ఇటీవలి పరిశోధనల్లో తేలింది. మధుమేహంతో బాధపడే వారు కూడా కమలాలు తినొచ్చు. కొందరు కమలా జ్యూస్ తాగడానికి ఇష్టపడతారు. కానీ అందులో పీచు అంతా వడకట్టేస్తాం పంచదార జతచేస్తాం అంతకంటే కమలతొనలు అలాగే తినడం మంచిది. □

# కమాండర్‌గా వ్యవహరించడం సంతోషం..



మేజర్ రాధికా సేన్... రక్షణ రంగంలో భారత్ శక్తినీ, స్వావలంబననూ, సాంకేతికతనూ ఎర్రకోట ప్రాంగణంలో ప్రదర్శించే బాధ్యతలను దక్కించు కున్నారు. గణతంత్ర దినోత్సవం రోజున దిల్లీలోని కర్తవ్యపథ్‌లో జరిగిన పరేడ్‌లో పాల్గొన్న మెకనైజడ్ ఫోర్సెస్కు రాధిక నేతృత్వం వహించారు. '**భారత్ ఫోర్ట్ తయారుచేసిన, క్విక్ రియాక్షన్ ఫోర్స్ వెహికల్ (నందిఘోష్)కు కమాండర్‌గా వ్యవహరించడం సంతోషంగా ఉంది.** దీన్ని ఐక్యరాజ్యసమితి ఆపరేషన్లలోనూ వినియోగించనున్నారు. కౌంటర్ టెర్రరిజం, ఇన్సర్జెన్సీల్లో ఇది సమర్థవంతంగా పనిచేస్తుంది. బుల్లెట్‌ప్, యుద్ధక్షేత్రంలో జరిగే భారీ పేలుళ్లనూ తట్టుకుంటుంది. గాయపడిన జవాన్లను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికీ ఇది ఉపయోగపడుతుంది. వాహనంలో కూర్చొనే బయట జరుగుతున్న పరిస్థితుల్ని గమనించవచ్చు. అత్యవసర పరిస్థితుల్లో కాల్పులు జరిపేలానూ దీన్ని తయారుచేశారు. ఇది ఎనిమిది మంది జవాన్లు, డ్రైవర్, కో డ్రైవర్లను తీసుకెళ్లగలదు. దీనికి నాయకత్వం వహించడం ఆర్మీలో పెరుగుతున్న మహిళల ప్రాతినిధ్యానికి నిదర్శనం అంటున్నారు. రిపబ్లిక్ ఆఫ్ కాంగో పేదరికం, అవినీతి, అల్లర్లు, రాజకీయ దారుణాలకు సామాన్యులు బలిపోతున్న దేశాలు. అక్కడ శాంతి నెలకొల్పాలని ఐక్యరాజ్యసమితి సంకల్పించింది. దీనికి మేజర్ రాధిక సేను ఎంపిక చేశారు. కానీ అమ్మాయి, అందులోనూ ఇప్పటిదాకా స్థానిక బృందాల్లోనే పనిచేసినామె అక్కడ ఏవిధంగా రాణిస్తుందో అని సందేహించారట. వాళ్లందరి అనుమానాల పటాపంచలు చేశారు రాధిక 23023 మార్చిలో యూఎన్‌ని బట్టి 'యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ స్టెబిలైజేషన్ మిషన్'లో భాగమ య్యారు. ఓవైపు శాంతి భద్రతల్ని రక్షిస్తూనే.. మరోవైపు మహిళలూ, చిన్నారులూ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించే వారు. కమ్యూనిటీ అలర్ట్ నెట్వర్క్‌న్నూ ఏర్పాటుచేశారు. రక్షకురాలిగానే కాదు, శిక్షకురాలిగా మారి స్థానికులకు జీవిత పాఠాలెన్నో నేర్పారు. చిన్నారు లకు ప్రత్యేక తరగతులు నిర్వహించి అక్కడి ఆంగ్ల విద్యను బోధించేవారు. యువతకు వృత్తినైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వడం, మహిళలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం వంటివి చేశారు. అంతే కాదు, అక్కడి ప్రజలకు తమ హక్కుల కోసం ఎలా పోరాడాలో కూడా నేర్పారు రాధిక ఈ శాంతిదూత సేవలు మెచ్చిన యూఎన్ 2023లో 'మిలిటరీ మెంచర్ అడ్వొకేట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు'ను అందించింది. మేజర్ సుమన్ గవానీ తర్వాత ఈ అవార్డును అందుకొన్న రెండో భారతీయ మహిళా మేజర్ రాధిక ఈమెది హిమాచల్ ప్రదేశ్, ముంబయి ఐఐటీలో మాస్టర్స్ డిగ్రీ చదివారు. బాల్యం నుంచీ దేశానికి సేవ చేయాలన్నది రాధిక కల. అందుకే శాస్త్రవేత్త కావాలనుకున్నారట. చదువు పూర్తి అవకాశాల కోసం సిద్ధంగా ఉన్నప్పుడు, ఎస్టీ నోటిఫికేషన్ విడుదలైంది. మీతో పాటూ సరదాగా రాశా, విజయం సాధిస్తా, కానీ ఈ రంగంలోకి వెళ్లాలా వద్దా అనే ఆలోచన, అప్పుడు జన్మభూమికి సేవ చేసే అవకాశం అందరికీ రాదు. దీన్ని సద్వినియోగం చేసుకుని, మా పేరు నిలబెట్టు అన్నారు అమ్మానాన్న. వాళ్లిచ్చిన స్ఫూర్తితో 2016లో భారత రక్షణ రంగంలో చేరారు. □



# ప్రపంచ ఛాంపియన్..
# భారత్ మహిళలకు నజరానా నై



## ట్రోఫీతోనే సరిపెట్టిన క్రికెట్ కౌన్సిల్

### పురుషుల వర్ల్డ్ కప్‌కు భారత్‌కు రూ.1 కోటి ప్రైజ్

**న్యూఢిల్లీ:** ప్రతిష్ఠాత్మక అండర్ 19 మహిళల టీ20 ప్రపంచ కప్‌ను భారత జట్టు గెల్చుకుంది. అయితే ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన భారత జట్టుకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) నుంచి ఎలాంటి ప్రైజ్ మనీ అందలేదు. కేవలం ట్రోఫీతోనే సరిపెట్టింది. అదే సమయంలో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) మాత్రం భారీ నజరానా 5 కోట్ల రూపాయలను ప్రకటించింది. జూన్ 29, 2024న బార్బడోస్‌లో జరిగిన టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌లో, రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా దక్షిణాఫ్రికాను ఓడించి రెండవసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు అండర్19 మహిళల టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా మహిళల జట్టును ఓడించి నిక్కీ ప్రసాద్ నేతృత్వంలోని భారత మహిళల జట్టు వరుసగా రెండోసారి వరల్డ్ కప్‌ను గెలుచుకుంది. అయితే ప్రపంచకప్ గెలిచిన పురుషుల జట్టుకు రూ.1 కోటి ప్రైజ్ ఇచ్చిన ఐసిసి, ఇప్పుడు అదే వరల్డ్ కప్ గెలిచిన మహిళా జట్టుకు మాత్రం నయా పైసా ఇవ్వకపోవడం విశేషం. ఈ నెల 2న కౌలాలంపూర్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను 9 వికెట్ల తేడాతో ఓడించిన భారత మహిళలు ఏకపక్షంగా ప్రపంచ కప్ టైటిల్‌ను గెలుచుకున్నారు. తద్వారా 2023 తర్వాత వరుసగా రెండోసారి ట్రోఫీని కైవసం చేసుకున్నారు. నిజానికి ఐసిసి ఈవెంట్‌లో గెలిచిన ప్రతి జట్టుకు డబ్బు రూపంలో రివార్డ్ ఇస్తుంది. కానీ అండర్19 మహిళల టీ20 ప్రపంచ కప్ గెలిచిన భారత మహిళల జట్టుకు ఐసిసి నుంచి ఎలాంటి రివార్డు లభించకపోవడం విమర్శల పాలవుతోంది. కానీ ప్రపంచ ఛాంపియన్ భారత మహిళల జట్టుకు ఐసిసి చైర్మన్ జైషా ప్రపంచకప్ ట్రోఫీని అందించి అందరికీ పతకాలు అందజేసి వాటితోనే సరిపెట్టారు. అయితే జట్టుకు మాత్రం ఎలాంటి పారితోషికం అందలేదు. నిజానికి అండర్19 ప్రపంచ ఛాంపియన్ జట్టుకు రివార్డు రాకపోవడం ఇది మొదటి సారి కాదు. రెండేళ్ల క్రితం ఈ టోర్నీలో భారత జట్టు తొలిసారి టైటిల్ గెలిచినప్పుడు కూడా నగదు బహుమతి లభించలేదు.

ఐసిసి నుంచి ఎలాంటి బహుమతి రాకపోయినా, ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన భారత జట్టుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) నుంచి భారీ బహుమతి అందనుంది. గత సారి ప్రపంచ కప్ గెలిచిన అండర్19 జట్టుకు బిసిసిఐ స్వయంగా 5 కోట్ల బహుమతి ప్రకటించింది. అదేవిధంగా 2022లో అండర్19 పురుషుల ప్రపంచ కప్‌ను గెలుచుకున్న భారత జట్టుకు బిసిసిఐ భారీ ప్రైజ్ మనీని కూడా ప్రకటించింది. అందువల్ల ఇప్పుడు చాంపియన్‌గా నిలిచిన మహిళల జట్టుకు బిసిసిఐ నుండి మాత్రం భారీ నగదు బహుమతి లభించనుంది.




## మాస్టర్స్ చెస్ టోర్నీ విజేత ప్రజ్ఞానంద

**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ మాస్టర్స్ చెస్ టోర్నమెంట్-2025కు ఎండ్ కార్డ్ పడింది. ఈ టోర్నీ విజేతగా భారత గ్రాండ్ మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద నిలిచాడు. నెదర్లాండ్స్‌లోని విక్ ఆన్ జీ వేదికగా జరిగిన టై బ్రేకర్‌లో వరల్డ్ ఛాంపియన్ డి గుకేశ్‌పై విజయం సాధించాడు. అంతకు ముందు చివరి రౌండ్లో గుకేశ్, ప్రజ్ఞానంద ఇద్దరూ తమ మ్యాచ్‌లో ఓటమి చవిచూశారు. జర్మన్ గ్రాండ్ మాస్టర్ జీఎమ్ విన్సెంట్ ప్రగ్నం దందాను ఓడించగా, గుకేష్‌ను ఎరిగైసి అర్జున్ ఖంగుతిన్పించాడు. దీంతో 8.5 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్న గుకేశ్, ప్రజ్ఞానంద టైటిల్ కోసం టైబ్రేకర్లో తలపడ్డారు. టైబ్రేకర్‌లో తొలి గేమ్‌లో గుకేష్ విజయం సాధించగా, రెండో గేమ్‌లో ప్రజ్ఞానంద గెలుపొందాడు. ఫలితంగా విజేతను తేల్చేందుకు సడన్ డెత్ నిర్వహించాల్సి వచ్చింది. ఇందులో ప్రజ్ఞానంద విజయం సాధించి టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ టోర్నీ చివరి రౌండ్ (13వ రౌండ్)లో ప్రజ్ఞానంద 2741 పాయింట్లతో అగ్రస్థానంలో నిలవగా, దొమ్మరాజు గుకేశ్ (2777) రెండో స్థానంలో నిలిచాడు.


సోఫీ డివైన్


కేట్ క్రాస్


సోఫీ మోనాలిక్స్

## రాయల్ ఛాలెంజెర్స్‌కు మహిళా స్టార్లు షాక్
### సోఫీ, కేట్, మోలినిక్స్ గుడ్ బై

**న్యూఢిల్లీ:** డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు వరుస షాకులు తగులుతున్నాయి. మహిళల ఇండియన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025 టోర్నీ ఈ నెల 14 నుంచి ప్రారంభం కానుంది. వడోదర, బెంగళూరు, లక్నో, ముంబై నగరాల్లో మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ తరుణంలో ముగ్గురు మహిళా స్టార్ ప్లేయర్లు ఈ టోర్నీకి గుడ్ బై చెప్పారు. కేవలం గంటల వ్యవధిలోనే ఇద్దరు స్టార్ ప్లేయర్లు ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ టోర్నీ నుండి తప్పుకున్నారు. ఇంగ్లండ్ ఆల్ రౌండర్ కేట్ క్రాస్, న్యూజిలాండ్ వెటరన్ ఆల్ రౌండర్ సోఫీ డివైన్ వ్యక్తిగత కారణాల రీత్యా టోర్నీ నుండి వైదొలొగుతున్నట్లు ఫ్రాంచైజీకి తెలియజేశారు. దాంతో, వీరిద్దరి స్థానంలో ఆర్సీబీ యాజమాన్యం ఆస్ట్రేలియా ద్వయం హీథర్ గ్రహమ్, కిమ్ గార్లను భర్తీ చేయనుంది. గ్రహమ్ రెండేళ్ల క్రితం భారత్తో జరిగిన ఓ టీ20 మ్యాచ్‌లో హ్యాట్రిక్‌సాధించింది. మరోవైపు, గార్త్ ఇటీవల కాలంలో భీకర ఫామ్ కనబరుస్తోంది. వీరిద్దరు రూ.30లక్షల కనీసధరకు రాయల్‌ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీలో చేరారు. అంతకు ముందు గాయం కారణంగా సోఫీ మోలినిక్స్ దూరమవ్వడం ఆర్సీబీకి మరో దెబ్బ. ఈ ఆసీస్ ఆల్ రౌండర్ ఒంటి చేత్తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చగలదు. పవర్‌ప్లే సహా ఆఖరి ఓవర్లలోనూ పరుగులు రాకుండా కట్టడి చేయగల సమర్థురాలు. మోలినెక్స్ స్థానంలో ఆర్సీబీ యాజమాన్యం చార్లీడీన్‌ను ఎంపిక చేయనుంది. కాగా మహిళల ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్ జోయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబైఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, యూపీవారియర్జ్ ఫ్రాంచైజీలజట్లు పాల్గొంటున్నాయి.



## డేవిస్ కప్ ..ప్లే ఆఫ్‌లో భారత్ హ్యాట్రిక్

**న్యూఢిల్లీ;** డేవిస్ కప్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్ జట్టు హ్యాట్రిక్ కొట్టింది. టోగో జట్టుతో జరిగిన ప్లే ఆఫ్ మ్యాచ్‌లో భారత్ 4-0తో విజయం సాధించింది. ఇక డేవిస్ కప్ టీమ్ టెన్నిస్ టోర్నీలో సైతం భారత జట్టు వరల్డ్ గ్రూప్-1లోనే కొనసాగనుంది. ఇక టోగో జట్టు తొలి రోజు జరిగిన రెండు సింగిల్స్‌లో భారతఆటగాళ్లు శశికుమార్ ముకుంద్, రామ్కుమార్ రామనాథన్ గెలుపొందగా, రెండోరోజుజరిగిన డబుల్‌లో బొల్లిపల్లి రిత్విక్ చౌదరీ- శ్రీరామ్ బాలాజీ జంట 6-2, 6-1తో ఎంలాపా అకోమోలో-ఇసాక్ పాడియో (టోగో) ద్వయంపై నెగ్గింది. దాంతో భారత్ 3-0తో విజయాన్ని ఖరారు చేసుకుంది. కాగా ఫలితం తేలిపోయినా ప్రాక్టీస్‌కోసం భారత జట్టు నాలుగోమ్యాచ్‌ను ఆడేందుకు సిద్ధమైంది. నాలుగో మ్యాచ్‌లో కరణ్ సింగ్ 6-2, 6-3తో పాడియోను ఓడించాడు.

## రంజీ ట్రోఫీలో.. హైదరాబాద్ ఓటమి



### 58 పరుగుల తేడాతో విదర్భ విజయం

**న్యూఢిల్లీ:** భారత జట్టు పేస్ బౌలర్ మొహమ్మద్ సిరాజ్ బరిలోకి దిగినా, హైదరాబాద్ జట్టుకు నిరాశ తప్పలేదు. రంజీ ట్రోఫీ 2024-2025 దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ జట్టు పరాజయంతో ముగించింది. మాజీ ఛాంపియన్ విదర్భ జట్టుతో నాగపూర్‌లో ముగిసిన గ్రూప్ బి ఆఖరి లీగ్ మ్యాచ్‌లో చామా మిలింద్ నాయకత్వంలోని హైదరాబాద్ జట్టు 58 పరుగుల తేడాతో ఓడిపోయింది. విదర్భ నిర్దేశించిన 220 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఓవర్‌నైట్ స్కోరు 23/1తో రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగించిన హైదరాబాద్ జట్టు 38.5 ఓవర్లలో 161 పరుగులకు ఆలౌటై పరాజయాన్ని చవిచూసింది. రాహుల్‌రాదేశ్ (77 బంతుల్లో 48 పరుగులు, 4 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్‌గా నిలువగా, చివర్లో మిలింద్ (32 బంతుల్లో 20 పరుగులు, 2 ఫోర్లు, 1 సిక్స్), సిరాజ్ (14 బంతుల్లో 26 పరుగులు, 3ఫోర్లు, 2 సిక్సు) కాసేపు అలరించారు. ఎడంచేతివాటం స్పిన్నర్ హర్ష్ దూబె 57 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టి విదర్భ జట్టు విజయంలో ముఖ్యపాత్ర పోషించాడు. చివరి రోజు హైదరాబాద్ బ్యాటర్లు తడబడి మూల్యం చెల్లించు కున్నారు. విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 190 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 355 పరుగులు, హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 326 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగులు చేసింది. ఈ పరాజయంతో ఓవరాల్‌గా గ్రూప్ బి లో హైదరాబాద్ జట్టు 16 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచింది.

## వాణిజ్యం

# వడ్డీరేట్లు తగ్గించనున్న ఆర్‌బిఐ!

**ముంబై, ఫిబ్రవరి 2:** గతవారం అమెరికా సెంట్రల్ బ్యాంక్ ఫెడ్ తన వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పులు లేకుండా యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించగా, ఈయూ సెంట్రల్ బ్యాంక్ మాత్రం రేట్ల తగ్గింపును కొనసాగించింది. అయితే ఒకపక్క గ్లోబల్ సెంట్రల్ బ్యాంకులు వడ్డీ రేట్లలో ఊరటను కలిగిస్తుండగా, భారతీయులు సైతం ఇప్పుడు అదే కోరుకుంటున్నారు. వడ్డీ రేట్ల తగ్గింపు తర్వాత భారతీయ మధ్యతరగతి ప్రజలకు రిజర్వు బ్యాంక్ నుంచి మరో శుభవార్త రానున్నట్లు తెలుస్తోంది. నేటినుంచి ఫిబ్రవరి 7 వరకు జరగనున్న మానిటరీపాలసీ సమావేశంలో దాదాపు 5ఏళ్ల తర్వాత తొలిసారి వడ్డీరేట్ల తగ్గింపు ప్రకటన ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రిజర్వు బ్యాంక్ కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా వడ్డీ రేట్ల కోత ప్రకటిస్తారని చాలా మంది అంచనా వేస్తున్నారు. జీడీపీ వృద్ధి మందగమనం మధ్య శక్తికాంత దాస్ పదవీ కాలం ముగిసింది. నిపుణుల అంచనా ప్రకారం ఈసారి మానిటరీ పాలసీ సమావేశంలో రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర గవర్నర్ తగ్గింపు ప్రకటనచేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదే జరిగితే ప్రస్తుతం ఉన్న రెపో రేటు 6.5 శాతం నుంచి 6.25శాతానికి తగ్గించబడుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం భారతదేశంలో ద్రవ్యోల్బణం రిజర్వు బ్యాంక్ టార్గెట్ రేటు 4 శాతం కంటే ఎక్కువగా కొనసాగటం రిజర్వు బ్యాంకుకు పెద్ద సవాలుగా మారింది. దేశంలో ఆర్థిక వృద్ధి మందగమనం, ప్రభుత్వం ముందస్తు అంచనాల నడుమ కేంద్రప్రభుత్వం తన బడ్జెట్లో ప్రజల వద్ద లిక్విడిటీని పెంచే చర్యలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ చర్యలు వడ్డీరేట్ల తగ్గింపుకు తగిన మద్దతు అందిస్తాయని నిపుణులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో గతవారం రిజర్వు బ్యాంక్ దేశీయ బ్యాంకుల్లోకి అదనంగా రూ.1.5 లక్షల కోట్ల డబ్బును ఇన్ఫ్యూజ్ చేయనున్నట్లు ప్రకటించింది. ఇది డిసెంబరులో రూ.1.16 లక్షల కోట్ల నిధులను అందించిన తర్వాత రావటం గమనార్హం. క్యాష్ రిజర్వు రేషియోలో ఈ మేరకు మార్పులు చేసింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో వడ్డీరేట్ల కోత చాలా ముఖ్యమైన, అనివార్యమైన చర్యగా నిపుణులు చెబుతున్నారు. ఫిబ్రవరిలో భారతదేశంలో రేటు తగ్గింపు ఉంటుందని భావిస్తున్నట్లు ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ గౌరా సేన్‌గుప్తా పేర్కొన్నారు.



## రూపాయి గురించి ఆందోళన లేదు: ఫైనాన్స్ సెక్రటరీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రోజురోజుకూ క్షీణిస్తున్న వేళ ఆర్థిక శాఖ కార్యదర్శి తుహిన్‌కాంత పాండే దీనిపై స్పందించారు. విలువ క్షీణించడంపై ఆందోళన చెందడం లేదని, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా దీని గురించి చూసుకుంటోందని విలేకరులతో అన్నారు. రూపాయి విలువ అనేది ఎవరూ నియంత్రించేది కాదని, దానికంటూ ఒక స్థిరమైన ధర అంటూ ఉండదని పేర్కొన్నారు. విదేశీ ఇన్వెస్టర్ల నిధులు తరలుతుండడం కూడా రూపాయి విలువ క్షీణతకు ఓ కారణమని పాండే అన్నారు. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో రూపాయి విలువ అంతకంతకూ క్షీణిస్తోంది. ముఖ్యంగా కెనడా, మెక్సికో, చైనా దేశాలపై ట్రంప్ సుంకాలు విధిస్తూ తీసుకున్న నిర్ణయం కారణంగా రూపాయి విలువ తాజాగా మరో 67 పైసలు క్షీణించి 87.29 వద్ద జీవనకాల కనిష్టానికి చేరింది. 2024 డిసెంబరు 31న 85.61గా ఉన్న రూపాయి విలువ కొత్త యేడాదిలోనే దాదాపు 1.8 శాతం మేర క్షీణించింది.



ముఖ్యంగా ఈక్విటీ మార్కెట్లలో విదేశీయ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలు, అమెరికా కరెన్సీ అయిన డాలరు బలపడడం వంటివి రూపాయి విలువ పతనానికి కారణంగా నిలుస్తున్నాయి.

## ట్రంప్ ఉత్తర్వుల వల్లే బిట్‌కాయిన్ భారీ క్రాష్

**ముంబై, ఫిబ్రవరి 3:** ఇటీవలి కాలంలో ప్రపంచ వ్యాప్తంగా క్రిప్టో కరెన్సీలకు భారీగా డిమాండ్ కనిపించింది. ప్రధానంగా ట్రంప్ ఎన్నికల్లో విజయంతో బిట్ కాయిన్ సూపర్ వేగంతో దూసుకుపోయిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం క్రిప్టోలు భారీ నష్టాలతో పెట్టుబడిదారులకు నష్టాలను కలిగిస్తున్నాయి. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే క్రిప్టోల క్రాష్‌కి కూడా ట్రంపే కారణం కావటం. వివరాల్లోకి వెళితే అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ ఒకటి తర్వాత మరొకటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలోనే ట్రంప్ ప్రభుత్వం గతంలో హెచ్చరించినట్లుగానే వాణిజ్య యుద్ధానికి తెరలేపింది. ప్రధానంగా కెనడా, మెక్సికో, చైనాలపై సుంకాలను ప్రకటించింది. ఈ క్రమంలో కెనడా, మెక్సికోలపై 25 శాతం చొప్పున పన్నులను ఫిబ్రవరి 1 నుంచి అమలులోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. ఈ చర్యలు ఈక్విటీ మార్కెట్లనే కాకుండా క్రిప్టో మార్కెట్లను కూడా తీవ్రంగా దెబ్బ తీశాయి. సోమవారం ట్రేడింగ్ ఇంట్రాడే సమయంలో ప్రముఖ క్రిప్టో కరెన్సీగా కొనసాగుతున్న బిట్‌కాయిన్ తన 3 వారాల కనిష్టాన్ని తాకింది. ఇదే క్రమంలో మరో క్రిప్టో అయిన ఈథర్ గత ఏడాది సెప్టెంబరు ప్రారంభంలో ఉన్న ధర కంటే తక్కువకు దిగజారింది. మధ్యాహ్నం సమయంలో బిట్ కాయిన్ ధర 94,395.4 డాలర్ల వద్ద ట్రేడింగ్ కొనసాగింది. గడచిన 24 గంటల సమయంలో ఇది దాదాపు 4.46 శాతం పతనాన్ని నమోదు చేసింది. ఇదే క్రమంలో మరో క్రిప్టో కరెన్సీ ఈథర్ ప్రస్తుతం 2570.41 డాలర్ల వద్ద ఉండగా, గడచిన 24 గంటల సమయంలో దాదాపు 17.38 శాతం పతనాన్ని నమోదు చేసింది. క్రిప్టోల గత పనితీరును పరిశీలిస్తే.. అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టిన జనవరి 20న బిట్‌కాయిన్ ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయి 1,07,071 డాలర్ల మార్కును తాకింది. బిట్‌కాయిన్ లక్ష డాలర్ల మార్కును దాటేయటంతో భవిష్యత్తులో ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉందని చాలా మంది భావించారు. దీంతో అనేక మంది తమ కష్టార్జితాన్ని ట్రంప్ గెలుపుతో క్రిప్టోలపై బెట్టింగ్ వేసి ప్రస్తుతం భారీ నష్టాలను చూస్తున్నారు. కేవలం ట్రంప్ బాధ్యతలు చేపట్టిన ఒక్కరోజే బిట్ కాయిన్ దాదాపు 40 శాతం పెరుగుదలను చూసింది. ప్రస్తుతం డాలర్ విలువ పెరుగుదలతో ఒక్కసారిగా క్రిప్టో కరెన్సీలు ఢమాల్ అంటూ కిందపడ్డాయని నిపుణులు చెబుతున్నారు. ఇదే క్రమంలో చాలా మంది చూపు ట్రంప్ తీసుకొచ్చిన క్రిప్టో కరెన్సీ పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందనే దానిపై కొనసాగుతోంది. ఆయన తీసుకొచ్చిన క్రిప్టో ధర 0.18 వద్ద ప్రారంభనప్పటికీ.. జనవరిలో ఏకంగా ఒక్కోటి 75 డాలర్లకి చేరుకుంది. అయితే కేవలం రెండు వారాల్లోనే దీని విలువ 17.56 డాలర్లకు దిగజారిన సంగతి తెలిసిందే. నేడు ఒక్కరోజే దీని ధర దాదాపు 17 శాతానికి పైగా పతనంతో కొనసాగుతోంది. అలాగే మెలినా ట్రంప్ క్రిప్టో విలువ దాని ప్రారంభంలోని ధర కంటే దాదాపు 82.19 శాతం తగ్గుదలతో ట్రేడింగ్ కొనసాగిస్తోంది. అయితే వాణిజ్య భయాలు పరిస్థితులను మరింతగా దిగజార్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.




## చైనా 'డీప్‌సీక్' ఎఫెక్ట్..ఓపెన్‌ఎఐ 'డీప్ రీసెర్చ్'

**చైనా, ఫిబ్రవరి 3:** కృత్రిమ మేధ రంగంలో పెను సంచలనం సృష్టించిన చైనా డీప్‌సీక్, దిగ్గజ ఎఐ సంస్థలకు సవాళ్లు విసురుతోంది. ఈ నేపథ్యంలోనే అమెరికా టెక్ సంస్థ ఓపెన్ ఎఐ కీలక ప్రకటన చేసింది. డీప్ రీసెర్చ్ పేరుతో కొత్త టూల్‌ను ఆవిష్కరించింది. మనిషి చాలా గంటల్లో చేసే పనిని ఈ కొత్త టూల్ 10 నిమిషాల్లోనే చేసిపెడుతుందని కంపెనీ వెల్లడించింది. ఓపెన్ ఎఐ తదుపరి ఏజెంట్ డీప్ రీసెర్చ్ స్వతంత్రంగా పని చేయగలదు. మీరు ప్రాంప్ట్ ఇస్తే, చాట్‌జిపిటినే వందలాది ఆన్‌లైన్ సోర్సులను విశ్లేషించి, రీసెర్చ్ అనలిస్ట్ స్థాయిలో సమగ్ర నివేదిక రూపొందిస్తుంది అని కంపెనీ ఓ ప్రకటనలో వెల్లడించింది. టోక్యోలో ఉన్నతస్థాయి సమావేశానికి ముందు కంపెనీ ఈ టూల్‌ను ఆవిష్కరించింది. ఓపెన్‌ఎఐ చీఫ్ శామ్ ఆల్ట్‌మన్ ప్రస్తుతం టోక్యోలో ఉన్నారు. జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా, టెక్ ఇన్వెస్ట్‌మెంట్ దిగ్గజం సాఫ్ట్‌బ్యాంకు గ్రూప్ అధినేత మసయోషి సన్‌తో ఆయన చర్చలు జరపనున్నారు. ఓపెన్‌ఎఐ, సాఫ్ట్ బ్యాంకు, ఒరాకిల్ కలిసి స్టార్‌గేట్ పేరుతో సంయుక్త ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన విషయం విదితమే. ఈ సంస్థ కృత్రిమ మేధలో 500 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనుందని ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఇదిలా ఉండగా, చైనాకు చెందిన డీప్‌సీక్ ఇటీవల అమెరికా టెక్ స్టాక్స్‌ను కుదిపేసిన సంగతి విదితమే. హాంగ్జౌకు చెందిన ఈ ఎఐ రీసెర్చ్ సంస్థ, కొన్ని రోజుల కిందట ఆర్1 పేరిట ఎఐ మోడల్‌ను ఆవిష్కరించింది. ఇది పూర్తిగా ఉచితం. ఓపెన్‌ఎఐ, క్లాడ్ సోనెట్ వంటి సంస్థలు ఇందుకోసం సబ్‌స్క్రిప్షన్ రూపంలో కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో పూర్తి అడ్వాన్స్ ఎఐ మోడల్‌ను ఇలా పూర్తిగా ఉచితంగా అందిస్తుండడంతో డీప్‌సీక్ పేరు నెట్టింట మార్మోగింది. అంతేకాకుండా బెస్ట్ ఎఐ మోడళ్ల తయారీ కోసం ఓపెన్‌ఎఐ, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు బిలియన్ల కొద్దీ డాలర్లు వెచ్చిస్తున్న వేళ, డీప్‌సీక్ మాత్రం కేవలం 6 మిలియన్ డాలర్లతో లేటెస్ట్ ఎఐ మోడల్‌ను రూపొందించడం విశేషం.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 3:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం నష్టాల్లో ముగిసాయి. దేశీయంగా వినియోగం పెంచేలా బడ్జెట్‌లో కొన్ని నిర్ణయాలు వెలువడినప్పటికీ, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు సూచీలపై ఒత్తిడికి కారణమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రాజేసిన వాణిజ్య యుద్ధ భయాలే దీనికి కారణం. కెనడా, మెక్సికో నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 25శాతం, చైనాపై 10శాతం సుంకం విధిస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకోవడం అంతర్జాతీయ మార్కెట్లపై ప్రభావం చూపింది. దాదాపు ఆసియా మార్కెట్లన్నీ నష్టాల్లో ముగిసాయి. యూరోపియన్ మార్కెట్లు కూడా నష్టాల్లో



కొనసాగాయి. ఉదయం సెన్సెక్స్ 77,063.94 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో దాదాపు 700 పాయింట్లకుపైగా నష్టపోయిన సూచి, 76,756.09 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 319.22 పాయింట్లు నష్టపోయి 77,186.74 పాయింట్ల వద్ద నిలిచింది. అటు నిఫ్టీ కూడా 121.10 పాయింట్లు నష్టపోయి 23,361.05 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 57 పైసలు క్షీణించి 87.19 శాతంగా ఉంది. ఎల్అండ్‌టి, టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ చమురు 76.59 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2829 డాలర్ల వద్ద కొనసాగింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.